సేతుతీర్థ (బ్రిడ్జివాటర్) స్థిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆస్థాన

# శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉత్తర అమెరికా తెలుగు పంచాంగము 2025-26



శ్రీ కల్యాణ గుణావహం రిపుహరం దుస్స్వప్న దోషాపహం, గంగాస్నాన విశేష పుణ్య ఫలదం గోదాన తుల్యం నృణాం
ఆయుర్వృద్ధిదముత్తమం శుభకరం సంతాన సంపత్ర్పదం, నానాకర్మ సుసాధనం సముచితం పంచాంగమాకర్ణ్యతాం.

సేతుతీర్థ స్థితం దేవం శ్రితకల్ప మహీరుహం, శ్రీ భూ నీళాది సంయుక్తం శ్రీనివాసమహంభజే


హిందూ టెంపుల్ అండ్ కల్చరల్ సొసైటీ ఆఫ్ యు.ఎస్.ఏ., ఐ.ఎన్.సి.,
శ్రీ వేంకటేశ్వర టెంపుల్ (బాలాజీ మందిర్) అండ్ కమ్యూనిటీ సెంటర్
1, బాలాజీ టెంపుల్ డ్రైవ్, బ్రిడ్జివాటర్, న్యూజెర్సీ - 08807. ఫోన్:- 908 725 4477

## దేశాంతర కాల సంస్కార పట్టిక

ఈ పంచాంగము న్యూజెర్సీ సమయానికి అనుగుణంగా గణింపబడినది. అమెరికాలోని ఇతర ప్రాంతాల వారు, వారి సమయాలకు అనుగుణంగా సరి చూసుకొనవచ్చును. కొన్ని ముఖ్య ప్రాంతాలకు సరి చూసుకొనవలసిన సమయాలను +/- నిమిషాలతో సూచించడం జరిగింది.

| ఊరిపేరు | రాష్ట్రము | +/- |
|---|---|---|
| Boston | MA | -12 |
| Stamford | CT | -4 |
| Providence | RI | -12 |
| Albany | NY | -4 |
| Buffalo | NY | +12 |
| Harrisburg | PA | +8 |
| Pittsburg | PA | +20 |
| Allentown | PA | +4 |
| Baltimore | MD | +8 |
| Washington DC | --- | +8 |
| Dover | DE | +4 |
| Richmond | VA | +12 |
| Charlotte | NC/SC | +24 |
| Tampa | FL | +32 |
| Atlanta | GA | +40 |
| Columbus | OH | +32 |
| Fortwayne | IN | +52 |
| Birmingham | AL | +48 |
| Dallas | TX | +88 |
| Houston | TX | +84 |
| Chicago | IL | +52 |
| Detroit | MI | +36 |
| Milwaukee | WI | +52 |
| St.Louis | MI | +60 |
| Nashville | TN | +48 |
| Kansas City | KN/MS | +80 |
| Sanfransisco | CA | +3.12hrs |

## అమెరికా దేశంలో చెప్పుకోవలసిన సంకల్ప విధానము

ఆగమార్థంతు దేవానాం గమనార్థంతు రక్షసాం,
కుర్యాత్ ఘంటారవం తత్ర దేవతాహ్వాన లాంఛనమ్
(ఈ శ్లోకం చదువుతూ ఘంటానాదం చెయ్యాలి)
పుష్పంతో నీటిని శిరస్సున చల్లుకుంటూ,
"అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపివా,
యస్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః."

మూడుసార్లు ఆచమనం చేస్తూ, ఓం కేశవాయ నమః, ఓం నారాయణాయ నమః, ఓం మాధవాయ నమః; నమస్కారం చేసుకుంటూ ఓం గోవిందాయ నమః, ఓం విష్ణవే నమః, ఓం మధుసూదనాయ నమః, ఓం త్రివిక్రమాయ నమః, ఓం వామనాయ నమః, ఓం శ్రీధరాయ నమః, ఓం హృషీకేశాయ నమః, ఓం పద్మనాభాయ నమః, ఓం దామోదరాయ నమః, ఓం సంకర్షణాయ నమః, ఓం వాసుదేవాయ నమః, ఓం ప్రద్యుమ్నాయ నమః, ఓం అనిబుద్ధాయ నమః, ఓం పురుషోత్తమాయ నమః, ఓం అధోక్షజాయ నమః, ఓం నారసింహాయ నమః, ఓం అచ్యుతాయ నమః, ఓం జనార్ధనాయ నమః, ఓం ఉపేంద్రాయ నమః, ఓం హరయే నమః, ఓం శ్రీకృష్ణాయ నమః.

అక్షతలు, నీళ్ళు వెనకకు చల్లుకుంటూ, "ఉత్తిష్ఠంతు భూత పిశాచాః యేతే భూమిభారకాః,

యేతేషామవిరోధేనా బ్రహ్మకర్మసమారభే". తరువాత ప్రాణాయామం చేయవలెను.

నమస్కారం చేసుకుంటూ, "మమ ఉపాత్త దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శుభే, శోభనే, ముహూర్తే, శ్రీ మహా విష్ణోరాజ్ఞయా, ప్రవర్తమానస్య, అద్య, బ్రహ్మణః ద్వితీయ పరార్ధే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, క్రౌంచ ద్వీపే, ఉత్తర అమెరికా ఖండే, భారతదేశస్య పశ్చిమోత్తర దిగ్భాగే, మేరోః వాయవ్య ప్రదేశే, మిసిసిపీత్యాది నదీ ప్రవహితే, రాకీత్యాది పర్వత విలసితే, అమెరికా దేశే, దైవ సన్నిధౌ, అస్మిన్ వర్తమాన వ్యవహారిక చాంద్రమానేన, ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే, .. నామ సంవత్సరే, .....అయనే, .....ఋతౌ, ....మాసే, .....పక్షే, .....తిథౌ, ....వాసరే, శుభవాసరే, శుభ నక్షత్రే, శుభ యోగే, శుభ కరణే ఏవంగుణ విశేషణ విశిష్టాయాం అస్యాం శుభతిథౌ, శ్రీమాన్ .....గోత్రః,..... నామధేయః, శ్రీమతః......గోత్రస్య......నామధేయస్య (ఆడవారైతే శ్రీమతీ.. గోత్రవతీ .. నామధేయవతీ, శ్రీమత్యాః.....గోత్రవత్యాః.....నామధేయవత్యాః) మమ క్షేమ, స్థైర్య, ధైర్య, వీర్య, విజయ, అభయ, ఆయురారోగ్య, ఐశ్వర్య ధన, ధాన్య, పుత్ర, పౌత్రాభివృధ్యర్థం, ఆయుష్యాభివృధ్యర్థం, ధర్మ, అర్థ, కామ, మోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, ఆధ్యాత్మిక, ఆధిదైవిక, ఆధిభౌతిక తాపత్రయ నివారణార్థం, మనోవాంఛా ఫల సిద్ధ్యర్థం, సమస్త మంగళావాప్త్యర్థం, సర్వత్ర దిగ్విజయతా ప్రాప్త్యర్థం .....దేవతాపూజాం కరిష్యే" అని నీటిని స్పృశించాలి.కలశపూజ, గణపతి పూజ, ముఖ్య దేవతాపూజ మొదలైనవి ఆయా కల్పములను అనుసరించి చేసుకోవాలి.

సూచన:- సంకల్పం చెప్పుకునేటప్పుడు సూర్యోదయానికి ఉన్న తిథిని చెప్పుకోవాలి. ఒకవేళ పూజ సమయానికి తిథి మారితే, సూర్యోదయపు తిథికి "ప్రయుక్త" అని కలుపుకుని మారిన తిథిని చెప్పుకోవాలి. (ఉదా:- సూర్యోదయానికి దశమి ఉండి, పూజ సమయానికి ఏకాదశి వచ్చినచో "దశమి ప్రయుక్తాయాం ఏకాదశ్యాం" అని చెప్పుకోవాలి. కొన్ని విశేష పూజ సందర్భాలలో, పూజ చేసికొనే సమయానికి ఇంకా ఆ పండుగకి సంబంధించిన తిథి రానిచో "సంయుక్త" అని కలిపి సంకల్పం చెప్పుకోవడం న్యాయం. (ఉదా:- వినాయక చవితి పూజకి సంబంధించిన తిథి చవితి మధ్యాహ్ననికి వస్తోంది, కానీ పూజ ఉదయం చేసుకునేటప్పుడు "చతుర్థీ సంయుక్తాయాం తృతీయాయాం" అని చెప్పుకోవాలి. వార, నక్షత్ర, యోగ, కరణములను సూర్యోదయానికి ఉన్నవే సంకల్పంలో చెప్పుకోవాలి.

ఆయా సంవత్సర, అయన, ఋతు, పక్ష, తిథి, వారములను ఆ సంవత్సరపంచాంగం, క్యాలెండర్లను ఉపయోగించి చెప్పుకోవలెను.)

## పూజలలో సంకల్పం ఎందుకు చెప్పుకోవాలి?

మనం ఏ పనిచేసినా ఆ పని గురించి మనస్సులో పరిపూర్ణంగాఆలోచించి ప్రణాళికను నిర్ణయించు కుని, నిశ్చయం అయ్యాక ఆచరణలో పెట్టి ఫలితాన్ని పొందుతాము. ఆచరణకు ముందు మనస్సులో జరిగే ప్రక్రియ సంకల్పం.

సంకల్ప శుద్ధి ఉంటేనే కార్యసిద్ధి.

అనంత విశ్వమంతా వ్యాపించి ఉన్న భగవత్ శక్తిని పరిమిత సమయానికి (పూజా సమయానికి) పరిమిత ప్రదేశానికి కేంద్రీకరించి అర్చించాలి. దానికై దేశ-కాల సంకీర్తనం చేయాలి.

సాధకుడు తన గోత్ర-నామ ఉచ్చారణ ద్వారా తన అస్తిత్వాన్ని భగవంతునికి తెలియపరుస్తూ, తానున్న స్థలాన్ని, కాలాన్ని, భగవత్ తత్త్వానికి నివేదించి, ఆహ్వానించి అర్చించేందుకే సంకల్పం.

మనం ఎక్కడ ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించుకోవాలన్నా స్థానికులనడిగి, ఆ ప్రదేశానికి చెందిన సంకల్పాన్ని తెలుసుకుని చెప్పుకోవడం శ్రేయస్కరం.

కనుకనే అమెరికాలో ఉన్న భక్తుల అవసరం తీర్చడం కోసం, ఇక్కడ అవసరమైన సంకల్పాన్ని అందించడమే ఈ ప్రయత్నం.

సేతుతీర్థ (బ్రిడ్జివాటర్) స్థిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆస్థాన

# శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉత్తర అమెరికా తెలుగు పంచాంగము



ప్రచురణ – సమర్పణ

## హిందూ టెంపుల్ అండ్ కల్చరల్ సొసైటీ ఆఫ్ యు.ఎస్.ఏ., ఐ.ఎన్.సి.,

శ్రీ వేంకటేశ్వర టెంపుల్ (బాలాజీ మందిర్) అండ్ కమ్యూనిటీ సెంటర్
1, బాలాజీ టెంపుల్ డ్రైవ్, బ్రిడ్జివాటర్, న్యూజెర్సీ - 08807. ఫోన్:- 908 725 4477

రచన – సంకలనం

డా. యేలూరిపాటి ఆంజనేయ శర్మ
టెంపుల్ మేనేజర్
విద్యాప్రవీణ, యం.ఏ.(సంస్కృతం), యం.ఏ.(తెలుగు),
యం.ఏ.(రెలిజియస్ స్టడీస్), యం.ఏ.(ఫిలాసఫీ),
శిక్షాశాస్త్రి - బి.ఇడి., విద్యావారిధి - పి.హెచ్.డి

## ప్రార్థన

శుక్లాంబరధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్
సర్వవిఘ్నోపశాంతయే

జ్ఞానానంద మయందేవం
నిర్మల స్ఫటికాకృతిం
ఆధారం సర్వవిద్యానాం
హయగ్రీవముపాస్మహే

శ్రీ వేంకటాచలాధీశం
శ్రియాధ్యాసిత వక్షసం
శ్రిత చేతన మందారం
శ్రీనివాసమహంభజే

సర్వమంగళ మాంగళ్యే
శివే సర్వార్థసాధికే
శరణ్యే త్ర్యంబికే గౌరి
నారాయణి నమోస్తుతే

ఆదిత్యాయచ సోమాయ
మంగళాయ బుధాయచ
గురు శుక్ర శనిభ్యశ్చ
రాహవే కేతవే నమః

## వినతి

ఆంజనేయాఖ్య భృత్యేన
జ్యోతిర్విద్యాభిలాషయా
ఉదీచ్యమరికీయేభ్యః
పంచాంగం క్రియతేధునా

యేలూరిపాట్యన్వయ ఆంజనేయః
శ్రీవత్స గోత్రీయహి సంస్కృతజ్ఞః
శ్రీవేంకటేశస్య పదానురక్తో
పంచాంగనిర్మాణవిధౌ నిమగ్నః

భక్తైర్మిలిత్వోడు తరంగితాయాః
సుజ్యోతిషాబ్ధేస్తరణాయ సిద్ధః
పంచాంగ రత్నౌఘ గవేషణేస్మిన్
శ్రీ వేంకటేశశ్శుభయోగదోస్తు

# సేతుతీర్థ (బ్రిడ్జివాటర్) స్థిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆస్థాన

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర సంవత్సర ఉత్తర అమెరికా తెలుగు పంచాంగము

## మన పంచాంగం

కాలగణనకు తిథి, వార, నక్షత్ర, యోగ, కరణములు కొలమానాలుగా ఉపయోగపడతాయి. ఈ ఐదు అంగములతో కూడినది పంచాంగము. కాల ప్రమాణమును సూచించే ఈ పంచాంగ గణితం ప్రాచీన కాలంలో ఘడియలు, విఘడియల రూపంలో ఉండేది. కాలక్రమంలో, సామాన్య జనులను కూడా దృష్టిలో ఉంచుకుని, పంచాంగం గంటలు, నిమిషాలతో కొనసాగడంతో అది గంటల పంచాంగంగా మారడం అనివార్యమైనది. ఈ క్రమంలో యోగ, కరణములకు ప్రాధాన్యత తగ్గడం అవాంఛనీయ పరిణామం. ఈ మన పంచాంగంలో వాటిని కూడా చూపడం జరిగింది. ఆ ఐదింటినీ చూపితేనే కదా పంచాంగం అయ్యేది.

భారతీయులు దేశ, విదేశాలలో విస్తరించడమే కాకుండా, అక్కడే స్థిరపడి, భారతీయ ఆచార వ్యవహారములను అనుసరించడం,సంరక్షించడం చాలా ఆనందదాయకం. వారి నిత్య, ఆధ్యాత్మిక, సంప్రదాయిక, ఆచారవ్యవహారముల అవసరాలకు పంచాంగం ఎంతో అవసరం. ఆ పంచాంగం కూడా తామున్న దేశానికి సంబంధించి గణింపబడినదైతే ఇంకా ఆనందం. ఆ ఆనందాన్ని అమెరికా దేశంలోని భారతీయులందరికీ అందించాలన్న సదుద్దేశ్యమే ఈ మన పంచాంగం.

ఈ పంచాంగంలో పైన పేర్కొన్న ఐదు అంగములనే కాక, ప్రతిరోజూ వర్జ్య, దుర్ముహూర్త, రాహుకాల, యమగండ, అమృతఘడియలు, సూర్యోదయ, సూర్యాస్తమయ, గ్రహచార, పండుగలనన్నింటినీ చూపడం జరిగింది. ఇవేకాక ద్వాదశ రాశులకు సంవత్సర ఫలితాలు, ముహూర్తాలు, అనేక నిత్యావసర, అత్యవసర విషయాలను ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా పండుగల నిర్ణయం ధర్మశాస్త్రానుసారం స్థానికంగా సూచించబడ్డాయి. ఇవి ఇక్కడికి మాత్రమే.

ముఖ్యంగా పంచాంగంలో జ్యోతిష్యానికి సంబంధించి మూడుభాగాలను ఇవ్వడం జరుగుతుంది. అవి 1. సిద్ధాంతం, 2.ముహూర్తం, 3. ఫలితం. సిద్ధాంతం గ్రహము, నక్షత్రముల కదలికలను, స్థితిని గణించి చెప్పే భాగం. ఇది దృక్సిద్ధాంతం ప్రకారం సంకలనం చేయబడింది. ఇందలి ముహూర్తములు స్థానికకాలమానమును, పరిస్థితులను, అవసరాలను దృష్టిలో ఉంచుకుని వీలైనన్ని ఇవ్వడం జరిగింది. ఇందులో చూపించిన ఫలితములు సాధారణంగా ఎవరికైనా గోచారరీత్యా 20 శాతం మాత్రమే ఫలిస్తాయి. మిగతా 80శాతం వారి వారి వ్యక్తిగత జాతకచక్రం, గ్రహముల దశ, అంతర్దశల ప్రకారం వారి వ్యక్తిగత జ్యోతిష్యుని సంప్రదించి తెలుసుకోగలరు.

ఈ పంచాంగ నిర్మాణములో అమెరికాలోని భారతదేశవాసుల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చాలనే తపన తప్ప మరొక ప్రయోజనం లేదు. జ్యోతిష విజ్ఞానమనే మహా సముద్రంలో కించిత్తు ప్రవేశం, కాస్తంత జిజ్ఞాస తప్ప మరొక అర్హత లేదు. ఈ ప్రయత్నాన్ని శ్రీ వేంకటేశ్వరుని పాద పద్మముల వద్ద సమర్పించాలన్న భక్తి తప్ప మరొక భావన లేదు. అగ్రేసరులైన పెద్దలు ఆశీర్వదించి, సూచనలివ్వండి. సహచరులైన సములు చేయి కలిపి, సహకరించండి. అనుచరులైన పిన్నలు అనుసరించి, అవసరాలు తెలియజేయండి. గత పంచాంగముపై లభించిన సూచనలు, సలహాలమేరకు తగిన మార్పులు-చేర్పులకై ఈ సంవత్సర పంచాంగంలో ప్రయత్నించడమైనది. లభించిన స్పందనలకు కృతజ్ఞతలు. ఇలాగే అందరం కలసిమెలసి పనిచేస్తూ ఉందాం. ఎందుకంటే ఇది మన పంచాగం.

వినయ పూర్వక నమస్సులతో

కార్యనిర్వహణ వర్గం.

హిందూ టెంపుల్ అండ్ కల్చరల్ సొసైటీ ఆఫ్ యు.ఎస్.ఏ., ఐ.ఎన్.సి.

యేలూరిపాటి. ఆంజనేయశర్మ

# పారాయణమునకు ఉపయోగపడు స్తోత్రములు

## శ్రీ గణపతి ద్వాదశ నామ స్తోత్రం

సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః
ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః
వక్రతుండశ్శూర్పకర్ణో హేరంబస్స్కందపూర్వజః
షోడశైతాని నామాని యః పఠేచ్ఛృణుయాదపి
విద్యారంభే వివాహే చ ప్రవేశే నిర్గమే తథా
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య న జాయతే

## శ్రీ విష్వక్సేన

విష్వక్సేనం చతుర్బాహుం శంఖచక్ర గదాధరం
ఆసీనం తర్జనీ హస్తం విష్వక్సేనం తమాశ్రయే

## శ్రీ శివ పంచాక్షరీ స్తోత్రం

నాగేంద్రహారాయ త్రిలోచనాయ
భస్మాంగరాగాయ మహేశ్వరాయ
నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ
తస్మై “న” కారాయ నమః శివాయ

మందాకినీ సలిల చందన చర్చితాయ
నందీశ్వర ప్రమథనాథ మహేశ్వరాయ
మందార ముఖ్య బహుపుష్పసుపూజితాయ
తస్మై “మ” కారాయ నమః శివాయ

శివాయ గౌరీ వదనాబ్జ బృంద
సూర్యాయ దక్షాధ్వర నాశకాయ
శ్రీ నీలకంఠాయ వృషభధ్వజాయ
తస్మై “శి” కారాయ నమః శివాయ

వశిష్ఠ కుంభోద్భవ గౌతమార్య
మునీంద్ర దేవార్చిత శేఖరాయ
చంద్రార్క వైశ్వానర లోచనాయ
తస్మై “వ” కారాయ నమః శివాయ

యజ్ఞ స్వరూపాయ జటాధరాయ
పినాక హస్తాయ సనాతనాయ
దివ్యాయ దేవాయ దిగంబరాయ
తస్మై “య” కారాయ నమః శివాయ

పంచాక్షరమిదం పుణ్యం యః పఠేచ్ఛివ సన్నిధౌ
శివలోకమవాప్నోతి శివేన సహ మోదతే

## శ్రీ వేంకటేశ ద్వాదశనామ స్తోత్రం

వేంకటేశో వాసుదేవో వారిజాసన వందితః
స్వామి పుష్కరిణీ వాసః శంఖచక్రగదాధరః
పీతాంబరధరో దేవో గరుడారూఢ శోభితః
విశ్వాత్మా విశ్వలోకేశో విజయో వేంకటేశ్వరః

ఏతద్ద్వాదశనామాని త్రిసంధ్యం యఃపఠేన్నరః
సర్వపాపవినిర్ముక్తో విష్ణోః సాయుజ్యమాప్నుయాత్

## శ్రీ హయగ్రీవ స్తుతి

జ్ఞానానంద మయందేవం నిర్మల స్ఫటికాకృతిం
ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవముపాస్మహే

## శ్రీ దుర్గా సప్తశ్లోకీ

జ్ఞానినామపి చేతాంసి దేవీ భగవతీ హి సా
బలాదాకృష్య మోహాయ మహామాయా ప్రయచ్ఛతి

దుర్గే స్మృతా హరసిభీతిమశేషజంతోః
స్వస్థైః స్మృతామతిమతీవ శుభాం దదాసి

దారిద్ర్యదుఃఖ భయహారిణి కా త్వదన్యా
సర్వోపకారకరణాయ సదార్ర్ద చిత్తా

సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే
శరణ్యే త్ర్యంబకే గౌరీ నారాయణీ నమోస్తుతే

శరణాగత దీనార్త పరిత్రాణ పరాయణే
సర్వస్యార్తిహరే దేవి నారాయణి నమోస్తుతే

సర్వస్వరూపే సర్వేశే సర్వశక్తిసమన్వితే
భయేభ్యస్త్రాహి నో దేవి దుర్గే దేవి నమోస్తుతే

రోగానశేషానపహంసి తుష్టా
రుష్టా తు కామాన్ సకలానభీష్టాన్
త్వామాశ్రితానాం న విపన్నరాణాం
త్వామాశ్రితాహ్యాశ్రయతాం ప్రయాంతి

సర్వబాధాప్రశమనం త్రైలోక్యస్యాఖిలేశ్వరి
ఏవమేవ త్వయా కార్యమస్మద్వైరి వినాశనమ్

## శ్రీ మహాలక్ష్మీ అష్టకం

నమస్తేస్తు మహామాయే శ్రీపీఠే సురపూజితే
శంఖచక్రగదాహస్తే మహాలక్ష్మీ నమోస్తుతే

నమస్తే గరుడారూఢే డోలాసురభయంకరి
సర్వపాపహరే దేవి మహాలక్ష్మీ నమోస్తుతే

సర్వజ్ఞే సర్వవరదే సర్వదుష్టభయంకరి
సర్వదుఃఖహరే దేవి మహాలక్ష్మీ నమోస్తుతే

సిద్ధిబుద్ధిప్రదే దేవి భుక్తిముక్తిప్రదాయిని
మంత్రమూర్తే సదా దేవి మహాలక్ష్మీ నమోస్తుతే

ఆద్యంతరహితే దేవి ఆద్యశక్తి మహేశ్వరి
యోగజ్ఞే యోగసంభూతే మహాలక్ష్మీ నమోస్తుతే

స్థూలసూక్ష్మమహారౌద్రే మహాశక్తి మహోదరే
మహాపాపహరే దేవి మహాలక్ష్మీ నమోస్తుతే

పద్మాసనస్థితే దేవి పరబ్రహ్మస్వరూపిణి
పరమేశీ జగన్మాతర్మహాలక్ష్మీ నమోస్తుతే

శ్వేతాంబరధరే దేవి నానాలంకారభూషితే
జగత్స్థితే జగన్మాతర్మహాలక్ష్మీ నమోస్తుతే

మహాలక్ష్మ్యష్టకం స్తోత్రం యః పఠేద్భక్తిమాన్నరః
సర్వసిద్ధిమవాప్నోతి రాజ్యం ప్రాప్నోతి సర్వదా

ఏకకాలం పఠేన్నిత్యం మహాపాపవినాశనం
ద్వికాలం యః పఠేన్నిత్యం ధనధాన్య సమన్వితః

త్రికాలం యః పఠేన్నిత్యం మహాశత్రువినాశనం
మహాలక్ష్మీర్భవేన్నిత్యం ప్రసన్నా వరదా శుభా

## శ్రీ విష్ణు షోడశనామ స్తోత్రం

ఔషధే చింతయేద్విష్ణుం భోజనే చ జనార్దనమ్
శయనే పద్మనాభం చ వివాహే చ ప్రజాపతిమ్

యుద్ధే చక్రధరం దేవం ప్రవాసే చ త్రివిక్రమమ్
నారాయణం తనుత్యాగే శ్రీధరం ప్రియసంగమే

దుస్స్వప్నే స్మర గోవిందం సంకటే మధుసూదనమ్
కాననే నారసింహం చ పావకే జలశాయినమ్

జలమధ్యే వరాహం చ పర్వతే రఘునందనమ్
గమనే వామనం చైవ సర్వకార్యేషు మాధవమ్

షోడశైతాని నామాని ప్రాతరుత్థాయ యః పఠేత్
సర్వపాపవినిర్ముక్తో విష్ణులోకే మహీయతే

## శ్రీ రామ ద్వాదశనామ స్తోత్రం

ప్రథమం శ్రీధరం విద్యా ద్వితీయం రఘునాయకం
తృతీయం రామచంద్రంచ చతుర్థం రావణాంతకం

పంచమం లోకపూజ్యం చ షష్ఠమం జానకీపతిం
సప్తమం వాసుదేవం చ శ్రీరామం చాష్టమం తథా

నవమం జలదశ్యామం దశమం లక్ష్మణాగ్రజం
ఏకాదశం చ గోవిందం ద్వాదశం సేతుబంధనం

ద్వాదశైతాని నామాని యః పఠేచ్ఛ్రద్ధయాన్వితః
అర్ధరాత్రే తు ద్వాదశ్యాం కుష్ఠదారిద్ర్యనాశనం

అరణ్యే చైవ సంగ్రామే అగ్నౌ భయనివారణం
బ్రహ్మహత్యా సురాపానం గోహత్యాది నివారణం

సప్తవారం పఠేన్నిత్యం సర్వారిష్టనివారణం
గ్రహణే చ జలే స్థిత్వా నదీతీరే విశేషతః
అశ్వమేధశతం పుణ్యం బ్రహ్మలోకే గమిష్యతి

## శ్రీ జయ మంత్రం

జయత్యతిబలో రామో లక్ష్మణశ్చ మహాబలః
రాజా జయతి సుగ్రీవో రాఘవేణాభిపాలితః

దాసోహం కోసలేంద్రస్య రామస్యాక్లిష్టకర్మణః
హనుమాన్ శత్రుసైన్యానాం నిహంతా మారుతాత్మజః

న రావణ సహస్రం మే యుద్ధే ప్రతిబలం భవేత్
శిలాభిస్తు ప్రహరతః పాదపైశ్చ సహస్రశః

అర్దయిత్వా పురీం లంకామభివాద్య చ మైథిలీం
సమృద్ధార్థో గమిష్యామి మిషతాం సర్వరక్షసామ్

## శ్రీ నరసింహ అష్టకం

శ్రీమదకలంక పరిపూర్ణ శశికోటి-
శ్రీధర మనోహర సటాపటల కాంత
పాలయ కృపాలయ భవాంబుధి నిమగ్నం
దైత్యవరకాల నరసింహ నరసింహ

పాదకమలావనత పాతకి జనానాం
పాతకదవానల పతత్రివరకేతో
భావన పరాయణ భవార్తిహరయా మాం
పాహి కృపయైవ నరసింహ నరసింహ

తుంగనఖపంక్తిదలితాసువరాసృక్
పంకనవకుంకుమవిపంకిలమహోరః
పండితనిధానకమలాలయ నమస్తే
పంకజనిషణ్ణ నరసింహ నరసింహ

మౌలిషు విభూషణమివామర వరాణాం
యోగిహృదయేషు చ శిరస్సునిగమానామ్
రాజదరవింద-రుచిరం పదయుగం తే
దేహి మమ మూర్ధ్ని నరసింహ నరసింహ

వారిజవిలోచన మదంతిమ-దశాయాం
క్లేశ-వివశీకృత- సమస్త-కరణాయామ్
ఏహి రమయా సహ శరణ్య విహగానాం
నాథమధిరుహ్య నరసింహ నరసింహ

హాటక-కిరీట- వరహార-వనమాలా
ధారరశనా-మకరకుండల- మణీంద్రైః
భూషితమశేష-నిలయం తవ వపుర్మే
చేతసి చకాస్తు నరసింహ నరసింహ

ఇందు రవి పావక విలోచన రమాయాః
మందిర మహాభుజ-లసద్వర- రథాంగ
సుందర చిరాయ రమతాం త్వయి మనో మే
నందిత సురేశ నరసింహ నరసింహ

మాధవ ముకుంద మధుసూదన మురారే
వామన నృసింహ శరణం భవ నతానామ్
కామద ఘృణిన్ నిఖిలకారణ నయేయం
కాలమమరేశ నరసింహ నరసింహ

అష్టకమిదం సకల-పాతక- భయఘ్నం
కామదం అశేష దురితామయ రిపుఘ్నమ్
యః పఠతి సంతతమశేష నిలయం తే
గచ్ఛతి పదం స నరసింహ నరసింహ

## శ్రీ సుబ్రహ్మణ్య కరావలంబ స్తోత్రం

హే స్వామినాథ కరుణాకర దీనబంధో
శ్రీపార్వతీశముఖపంకజ పద్మబంధో
శ్రీశాదిదేవగణపూజితపాదపద్మ
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్

దేవాదిదేవనుత దేవగణాధినాథ
దేవేంద్రవంద్య మృదుపంకజమంజుపాద
దేవర్షినారదమునీంద్రసుగీతకీర్తే
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్

నిత్యాన్నదాన నిరతాఖిల రోగహారిన్
తస్మాత్ప్రదాన పరిపూరితభక్తకామ
శృత్యాగమప్రణవవాచ్యనిజస్వరూప
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్

క్రౌంచాసురేంద్ర పరిఖండన శక్తిశూల
పాశాదిశస్త్రపరిమండితదివ్యపాణే
శ్రీకుండలీశ ధృతతుండ శిఖీంద్రవాహ
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్

దేవాదిదేవ రథమండల మధ్య వేద్య
దేవేంద్ర పీఠనగరం దృఢచాపహస్తమ్
శూరం నిహత్య సురకోటిభిరీడ్యమాన
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్

హారాదిరత్నమణియుక్తకిరీటహార
కేయూరకుండలలసత్కవచాభిరామ
హేవీరతారక జయామరబృందవంద్య
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్

పంచాక్షరాదిమనుమన్త్రిత గాఙ్గతోయైః
పంచామృతైః ప్రముదితేంద్రముఖై ర్మునీంద్రైః
పట్టాభిషిక్త హరియుక్త పరాసనాథ
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్

శ్రీకార్తికేయ కరుణామృతపూర్ణదృష్ట్యా
కామాదిరోగకలుషీకృతదుష్టచిత్తమ్
భక్త్వాతు మామవకళాధర కాంతికాన్త్యా
వల్లీసనాథ మమ దేహికరావలంబమ్

సుబ్రహ్మణ్య కరావలంబం పుణ్యం యే పఠన్తి ద్విజోత్తమాః
తే సర్వే ముక్తి మాయాన్తి సుబ్రహ్మణ్య ప్రసాదతః

సుబ్రహ్మణ్య కరావలంబమిదం ప్రాతరుత్థాయ యః పఠేత్
కోటిజన్మకృతం పాపం తత్క్షణాదేవ నశ్యతి

## శ్రీ ఆదిత్య (సూర్య)స్తోత్రం

ధ్యాయేత్సూర్యమనంతకోటికిరణం తేజోమయం భాస్కరం
భక్తానామభయప్రదం దినకరం జ్యోతిర్మయం శంకరమ్
ఆదిత్యం జగదీశమచ్యుతమజం త్రైలోక్యచూడామణిం
భక్తాభీష్టవరప్రదం దినమణిం మార్తాండమాద్యం శుభమ్

కాలాత్మా సర్వభూతాత్మా వేదాత్మా విశ్వతోముఖః
జన్మమృత్యుజరావ్యాధిసంసారభయనాశనః

బ్రహ్మస్వరూప ఉదయే మధ్యాహ్నే తు మహేశ్వరః
అస్తకాలే స్వయం విష్ణుః త్రయీమూర్తిర్దివాకరః

ఏకచక్రరథో యస్య దివ్యః కనకభూషితః
సోయం భవతు నః ప్రీతః పద్మహస్తో దివాకరః

పద్మహస్తః పరంజ్యోతిః పరేశాయ నమో నమః
అండయోనే మహాసాక్షిన్ ఆదిత్యాయ నమో నమః

కమలాసన దేవేశ భానుమూర్తే నమో నమః
ధర్మమూర్తే దయామూర్తే తత్త్వమూర్తే నమో నమః

సకలేశాయ సూర్యాయ ఛయేశాయ నమో నమః
క్షయాపస్మారగుల్మాదిదుర్దోషవ్యాధినాశనం
సర్వజ్వరహరం చైవ కుక్షిరోగనివారణం

ఏతత్ స్తోత్రం శివ ప్రోక్తం సర్వసిద్ధికరం పరమ్
సర్వసంపత్కరం చైవ సర్వాభీష్టప్రదాయకమ్

## శ్రీ గాయత్రీ

యోదేవస్సవితాస్మాకం ధియోధర్మాధిగోచరః
ప్రేరయేత్తస్యయద్భర్గః తద్వరేణ్యముపాస్మహే

## శ్రీ సరస్వతీ ద్వాదశనామ స్తోత్రం

సరస్వతీ త్వియం దృష్టా వీణాపుస్తక ధారిణీ
హంసవాహన సంయుక్తా విద్యాదానకరీ మమ

ప్రథమం భారతీ నామ ద్వితీయంచ సరస్వతీ
తృతీయం శారదాదేవీ చతుర్థం హంసవాహినీ

పంచమం జగతీఖ్యాత షష్ఠం వాగీశ్వరీ తథా
కౌమారీ సప్తమం ప్రోక్తా అష్టమం బ్రహ్మచారిణీ

నవమం బుద్ధిధాత్రీచ దశమం వరదాయినీ
ఏకాదశం క్షుద్రఘంటా ద్వాదశం భువనేశ్వరీ

బ్రాహ్మీ ద్వాదశనామాని త్రిసంధ్యం యః పఠేన్నరః
సర్వసిద్ధికరీ తస్య ప్రసన్నా పరమేశ్వరీ
సా మే వసతు జిహ్వాగ్రే బ్రహ్మరూపీ సరస్వతీ

## శ్రీ ఆంజనేయ ద్వాదశనామ స్తోత్రం

హనుమానంజనాసూనుః వాయుపుత్రో మహాబలః
రామేష్టః ఫల్గుణసఖః పింగాక్షోమితవిక్రమః

ఉదధి క్రమణశ్చైవ సీతాశోక వినాశకః
లక్ష్మణ ప్రాణదాతాచ దశగ్రీవస్య దర్పహా

ద్వాదశైతాని నామాని కపీంద్రస్య మహాత్మనః
స్వాపకాలే పఠేన్నిత్యం యాత్రాకాలే విశేషతః
తస్య మృత్యు భయం నాస్తి సర్వత్ర విజయీ భవేత్

## శ్రీ కృష్ణాష్టకం

వసుదేవ సుతం దేవం కంస చాణూర మర్దనమ్
దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్

అతసీ పుష్ప సంకాశం హార నూపుర శోభితమ్
రత్న కంకణ కేయూరం కృష్ణం వందే జగద్గురుమ్

కుటిలాలక సంయుక్తం పూర్ణచంద్ర నిభాననమ్
విలసత్ కుండలధరం కృష్ణం వందే జగద్గురమ్

మందార గంధ సంయుక్తం చారుహాసం చతుర్భుజమ్
బర్హి పింఛావ చూడాంగం కృష్ణం వందే జగద్గురుమ్

ఉత్ఫుల్ల పద్మపత్రాక్షం నీల జీమూత సన్నిభమ్
యాదవానాం శిరోరత్నం కృష్ణం వందే జగద్గురుమ్

రుక్మిణీ కేళి సంయుక్తం పీతాంబర సుశోభితమ్
అవాప్త తులసీ గంధం కృష్ణం వందే జగద్గురుమ్

గోపికానాం కుచద్వంద కుంకుమాంకిత వక్షసమ్
శ్రీనికేతం మహేష్వాసం కృష్ణం వందే జగద్గురుమ్

శ్రీవత్సాంకం మహోరస్కం వనమాలా విరాజితమ్
శంఖచక్ర ధరం దేవం కృష్ణం వందే జగద్గురుమ్

కృష్ణాష్టక మిదం పుణ్యం ప్రాతరుత్థాయ యః పఠేత్
కోటిజన్మ కృతం పాపం స్మరణేన వినశ్యతి

## శ్రీ దక్షిణామూర్తి

గురవే సర్వలోకానాం భిషజే భవరోగిణాం
నిధయే సర్వవిద్యానాం దక్షిణామూర్తయే నమః

## శ్రీ తులసీ స్తుతి

యన్మూలే సర్వతీర్థాని యన్మధ్యే సర్వదేవతాః
యదగ్రే సర్వవేదాశ్చ తులసి త్వాం నమామ్యహం

## అశ్వత్థ (రావి) స్తుతి

మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే
అగ్రతః శివరూపాయ వృక్షరాజాయతే నమః

## నవగ్రహ ప్రార్థన

ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః

## నిద్ర లేవగానే

కరాగ్రే వసతే లక్ష్మీ, కరమధ్యే సరస్వతీ
కరమూలేతు గోవిందః ప్రభాతే కరదర్శనం

## స్నాన సమయంలో

గంగేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతి
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు

## ఆహారం తీసుకునే ముందు

అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః
ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విధం

## జీర్ణశక్తికి

అగస్త్యం కుంభకర్ణంచ శమ్యంచ బడబానలం
ఆహార పరిణామార్థే స్మరామిచ వృకోదరం

## నిద్రపోయే ముందు

రామంస్కందం హనూమంతం వైనతేయం వృకోదరం
శయనే యత్ స్మరేన్నిత్యం దుస్స్వప్నః తస్య నశ్యతి

## ఔషధ సేవ

ధన్వంత్రిణం గరుత్మంచ ఫణిరాజంచ కౌస్తుభం
అచ్యుతంచామృతం చంద్రం స్మరేదౌషధ కర్మణి

## ప్రయాణం

అగ్రతః పృష్ఠతశ్చైవ పార్శ్వతశ్చ మహాబలౌ
ఆకర్ణ పూర్ణ ధన్వానౌ రక్షేతాం రామలక్ష్మణౌ

## దుఃఖం తొలగటానికి

త్వమస్మిన్ కార్యనిర్యోగే ప్రమాణం హరిసత్తమ
హనుమన్ యత్నమాస్థాయ దుఃఖ క్షయకరో భవ

## కార్యసిద్ధికోసం

నమోస్తు రామాయ సలక్ష్మణాయ
దేవ్యైచ తస్యై జనకాత్మజాయై
నమోస్తు రుద్రేంద్ర యమానిలేభ్యో
నమోస్తు చంద్రార్క మరుద్గణేభ్యః

## శమీ ప్రార్థన

శమీ శమయతే పాపం శమీ శత్రు వినాశినీ
అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శినీ

## స్తోత్ర పారాయణములు - ఆవశ్యకత

భగవంతుని స్తుతించేది స్తోత్రం, చదివితే పారాయణం. కొన్నిసార్లు స్తోత్ర పారాయణలు ఆముష్మికానికి-మోక్షానికి ఐతే కొన్నిసార్లు ఐహికానికి, సమస్యల పరిష్కారానికి అవసరం అవుతూ ఉంటాయి.

ఏ రాశివారు ఏ స్తోత్ర – పారాయణలు చేసుకుంటే మంచిదో, ఆయా రాశి ఫలితాల వద్ద సాధారణంగా సూచిస్తారు. కొన్ని స్తోత్రాలు ఈ పంచాంగంలో ఇవ్వడం జరిగింది. ఉపయోగించుకోవచ్చు.

మంచి ఫలితాలు రావాలంటే

హోమం శ్రేష్ఠం, అభిషేకం ఫలదాయకం, అర్చన వెంటనే ఆచరించదగ్గది, స్తోత్రం వ్యక్తిగతంగా చేసుకోదగ్గది.

స్తోత్రమైనా-మంత్రమైనా అక్షర లక్షలు, లేదా రోజుకు 1008సార్లు, లేక 108సార్లు, కుదరకపోతే 28సార్లు, అదీ సాధ్యంకాకపోతే 8సార్లు కనీసం చేసుకోవాలి.

సమస్య తీవ్రతను బట్టి, ఆశించిన ఫలితాన్ని బట్టి సంఖ్యను పెంచాలి. నిత్యం కుదరకపోతే 40రోజులు లేదా 21రోజులు ఇలా దీక్షగా కొన్నాళ్ళైనా చేయవచ్చు.

### అధికస్య అధికం ఫలం.

వ్యక్తిగతంగా చేసే స్తోత్ర పారాయణలు వ్యక్తికి, కుటుంబానికి ఉపయోగకరమైతే, సామూహికంగా చేసే స్తోత్రపారాయణలు తనకే కాక లోక కల్యాణానికి, విశ్వశాంతికి కూడా ఉపయోగకరములౌతాయి.

శ్రీరస్తు　　　　శుభమస్తు　　　　అవిఘ్నమస్తు



# శ్రీ విశ్వావసు నామ సంవత్సర సాముదాయిక ఫలితములు

తిథిర్వారంచ నక్షత్రం యోగః కరణమేవచ
పంచాంగమితి విఖ్యాతం లోకోయం కర్మసాధకః

తిథేశ్చ శ్రియమాప్నోతి వారాదాయుష్య వర్ధనం
నక్షత్రాత్ హరతే పాపం యోగాత్ రోగ నివారణం
కరణాత్ కార్యసిద్ధిశ్చ పంచాంగస్య ఫలంత్విదం
కాలవిత్కర్మకృద్ధీమాన్ దేవతానుగ్రహం లభేత్

| | | | |
|---|---|---|---|
| ర, (శు ), చం, రా, (బు ల) | | గు | కు |
| శ | సంవత్సరారంభ | | |
| | గ్రహస్థితిః | | |
| | | | కే |

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం - షష్ఠి సముదాయంలోని అంతర్యుగాలలో విశ్వేదేవతలు అధిదేవతలుగా గల ఎనిమిదవ యుగంలోని అనువత్సరము అనబడు నాలుగవ సంవత్సరము. దీనికి ప్రజాపతి అధిపతి. ఈ సంవత్సరం ధాన్య దానము విశేషంగా చెప్పబడినది.

జ్యేష్ఠ, ఆషాఢములలో వర్షములు అల్పములై, అల్ప సస్యముల నిచ్చును. విప్రులు అనేక క్రతువులు చేస్తారు.  భారత తూర్పు ప్రాంతమైన బెంగాల్, బీహార్, అస్సాం ప్రాంతాల్లో దొంగలు ప్రజలను హతమారుస్తారు. రోగాలు పెరిగే అవకాశం. పాలకులలో లోభత్వం పెరుగుతుంది. అందువల్ల అధిక సంపదలను కూడగడతారు.

గ్రహణంతో సంవత్సరం ఆరంభం కావడం కొంత అరిష్ట సూచనే అయినా, కొద్దిరోజుల్లోనే మామూలవుతుంది. ప్రపంచవ్యాప్తంగా పాలకులు మొండిగా వ్యవహరించేవారవుతారు. ప్రతి దేశాధినేత తమ దేశ ప్రాథమ్యాలకై పాటుపడతారు. దౌత్యనీతిలో నిజాయితీ పెరుగుతుంది. అభివృద్ధిలో పోటీపడే తత్వం అందరిలోనూ పెరుగుతుంది. ధర్మబద్ధంగా నడుచుకునే ప్రయత్నం చేస్తారు. కష్టపడే వారికి గుర్తింపు ఉంటుంది.

మరుగున పడ్డ ప్రపంచ చారిత్రక విశేషాలు వెల్లడి కావచ్చు. నిర్మాణాలు పెరుగుతాయి. ముఖ్యంగా గృహ నిర్మాణ రంగం ఉపాధిని పెంచవచ్చు. ఇంజనీరింగ్ రంగంలోని వారికి శ్రమ అధికం. ఫార్మసీరంగం లాభాలు తగ్గినా నిలకడగా నడుస్తుంది. పాలకుల నిర్ణయాలు యుద్ధానికి సిద్ధం అన్నట్లుగా ఉంటాయి. కానీ యుద్ధాలు ఆగిపోవచ్చు. ఆయుధ నిర్మాణ వ్యాపారాలు సాగుతాయి. ఆధ్యాత్మిక రంగంలో అభివృద్ధి.

ఓడిపోయి,  ప్రతిపక్షంలో ఉన్నవారి తిరుగుబాటు ధోరణి పాలకులకు తలనొప్పిగా మారుతుంది. సైన్యాల్లో తిరుగుబాట్లు ప్రభుత్వాధి నేతలకు ఇబ్బంది కలిగించవచ్చు. ఉన్నత స్థాయి అధినేతలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా ఆరోగ్య విషయంలో. అకాల ప్రమాదావకాశాలు ఉన్నాయి.

విద్యార్థులలో విద్యాసక్తి పెరుగుతుంది. అనేక రకాల విద్యలు అభ్యసిస్తారు కూడా. మంచి ప్రజ్ఞావంతులుగా పెరిగి, అన్ని రంగాల్లో ఉత్తమమైన ముద్ర వేసి క్రొత్తదనానికి దారులు చెబుతారు. తక్కువస్థాయి ఉద్యోగులలో వ్యసనాలు పెరగవచ్చు. ఉపాధ్యాయులకు గౌరవం పెరుగుతుంది. పురోహితులకు ఆర్థిక జీవితం వృద్ధిదాయకం కావచ్చు. జ్యోతిష్యులలో మాటకారులు గొప్పవారిగా గుర్తింపబడతారు. రాజకీయ అవినీతి తగ్గవచ్చు. ప్రపంచవ్యాప్తంగా టెర్రరిస్ట్ కార్యకలాపాలు తగ్గుముఖం పడతాయి.

అమెరికా ఆర్థిక వ్యవస్థ అంకెల్లో దృఢంగానే అనిపిస్తుంది. ఆర్థిక నాయకత్వం కొనసాగుతుంది. ప్రపంచ నాయకత్వ విషయంలో అందర్నీ కలుపుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి.

స్త్రీలు ఇబ్బందులు పడరు గాని, సౌకర్యవంతంగా కూడా ఉండరు. నాయకత్వం వస్తే, నిరూపించుకునే ప్రయత్నం చేస్తారు, దృఢంగా వ్యవహరిస్తారు కూడా.
మే - ఆగస్టు మధ్య ప్రాంతంలో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన నాయకులు కనుమరుగు కావచ్చు. కవులు కళాకారులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనవలసి రావచ్చు. కుటుంబ వ్యవస్థ బాగుపడుతుంది. ఆడిటర్లు నిజాయితీగా ఉంటారు. లాయర్లు కొన్ని సమస్యలను ఎదుర్కుంటారు. మొత్తం మీద సంతోషాన్ని పెంచే సంవత్సరంగానే చెప్పవచ్చు.

## రాజాది నవనాయక – ఉపనాయక నిర్ణయం

| రాజాది నవనాయకులు | ఉపనాయకులు | |
|---|---|---|
| 1. రాజు - శని | 1. పురోహితుడు - బుధుడు | 12. నరాధిపతి - శని |
| 2. మంత్రి – రవి | 2. పరీక్షకుడు - కుజుడు | 13. గ్రామాధిపతి - కుజుడు |
| 3. సైన్యాధ్యక్షుడు – శని | 3. గణకుడు - గురుడు | 14. వస్త్రాధిపతి - శుక్రుడు |
| 4. సస్యాధిపతి – బుధుడు | 4. గ్రామపాలకుడు - శని | 15. రత్నాధిపతి – రవి |
| 5. ధాన్యాధిపతి – చంద్రుడు | 5. దైవజ్ఞుడు - శని | 16. వృక్షాధిపతి - చంద్రుడు |
| 6. అర్ఘాధిపతి - శని | 6. సంవత్సరాధిపతి - శని | 17. జంగమాధిపతి - బుధుడు |
| 7. మేఘాధిపతి – శని | 7. సర్వదేశోద్యోగి - రవి | 18. సర్పాధిపతి – గురుడు |
| 8. రసాధిపతి – శుక్రుడు | 8. అశ్వాధిపతి - రవి | 19. మృగాధిపతి - శని |
| 9. నీరసాధిపతి - బుధుడు | 9. గజాధిపతి - బుధుడు | 20. శుభాధిపతి – శని |
| | 10. పశువులకు అధిపతి - శని | 21. స్త్రీలకు అధిపతి - శని |
| | 11. దేవతలకు అధిపతి - బుధుడు | |

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర రాజాది నవ నాయకుల ఫలితాలు

1. రాజు శని కావడం వల్ల విచిత్ర వృష్టి కురిసి, సస్యములు మధ్యమంగా ఫలమిస్తాయి. పాలకులలో క్రోధం పెరిగి, యుద్ధములు పెరుగుతాయి. దొంగల భయం పెరిగే అవకాశం ఉంది. పర్వతాలపై పంటలు బాగుంటాయి. ధరల్లో నిలకడ ఉండదు. జనుల్లో కపట స్వభావం పెరిగి అధర్మంగా నడుచుకుంటారు. నీచ కర్మలు పెరుగుతాయి. మ్లేచ్ఛజాతులు సుఖించవచ్చు. పాలకుడు బలంగా ఉన్నచోట్ల దేశం శుభప్రదంగా ఉంటుంది. ఓడినవాడు ఉపద్రవకారకుడు అవుతాడు. పాలకులు బలంగా ఉన్నచోట్ల శుభకార్యాలు, ధర్మం పెరిగి దేశం సుభిక్షంగా ఉంటుంది.
2. మంత్రి రవి కావడం వలన పాలకులు పరస్పరం యుద్ధాలు చేస్తారు. జనంలో అధర్మం పెరుగుతుంది.
3. సేనాధిపతి శని అవ్వడం చేత సైన్యాల్లో తిరుగుబాట్లు. పాలకుల పదవీచ్యుతి. ప్రజల్లో ధర్మం తగ్గి పాపకార్యాలు ఎక్కువ చేస్తారు. పాలకులలో కూడా ధర్మం తగ్గుతుంది. చెడ్డ పనులు చేసే వారివల్ల మంచి వారు నష్టపోతారు. పాపాత్ముల మాటలు పాలకులకు నచ్చుతాయి. ధాన్యంలో నల్ల ధాన్యాలు ఫలమిస్తాయి.
4. సస్యాధిపతి బుధుడి వల్ల మధ్యమ వర్షం. తగ్గే పంట. మెట్టధాన్యాలు, చిరుధాన్యాలు అందుబాటులోకి వస్తాయి. తెల్ల భూముల పంటలు బాగుంటాయి.
5. ధాన్యాధిపతి చంద్రుని వల్ల బార్లీ, నల్ల పెసలు మొదలైన ధాన్యాలు, ఎర్రని భూముల్లో పంటలు బాగుంటాయి.
6. అర్ఘాధిపతి శని అవడం చేత రోగభయం, చోర భయం పెరుగుతాయి. ఆహారం లభ్యత తగ్గుతుంది.
7. మేఘాధిపతి శని అవడం వల్ల ధరలు తగ్గుతాయి. మధ్యమ వర్షం ఖండ ఖండాలుగా పడుతుంది. నల్ల ధాన్యాలు పెరుగుతాయి.

8. రసాధిపతి శుక్రుడు అవడంతో సుగంధద్రవ్యాలు, వాసనే లేని వస్తువులు, క్షారములు, కందమూల ఫలములు, పువ్వులు అధికంగా లభిస్తాయి.

9. నీరసాధిపతి బుధుడు అవడంతో కర్పూర గంధములు, చిత్రవస్త్రముల ధరలు పెరుగుతాయి. మరకత, మాణిక్య, వజ్ర, నీలములు పెరుగుతాయి, విప్ప చెట్లు, ఈత, తాటి వంటి కల్లునిచ్చే చెట్లు పెరుగుతాయి. పోకలు, రత్నాలు, బంగారం, ధాన్యం, పూలు, గంధం పెరుగుతాయి. పసుపు వంటి రంగులు వృద్ధిలో ఉంటాయి. మొత్తమ్మీద ఐదుగురు పాపులు నలుగురు శుభులు కావడంతో ధర్మం తగ్గి, అధర్మం పెరిగే అవకాశం ఉంది.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉప నాయకుల ఫలితాలు

మొత్తం 21 మందిలో 13 మంది పాపులు, ఎనిమిదిమంది శుభులు కావడంతో, ఫలితాలు అగమ్యంగా ఉండవచ్చు. ఫలితాలను సాముదాయకంగా చూస్తే, బ్రాహ్మణులు స్వకర్మలు ఆచరిస్తారు. పురోహితులు బుద్ధిమంతులై ఉంటారు. చోర, అగ్ని బాధలు ఉంటాయి. కందులు మొదలైన ఎర్ర పంటల వృద్ధి. అకౌంటెంట్లు, ఆడిటర్లు మొదలగు వారిలో నిజాయితీ పెరిగి, అవినీతిపరులు భయపడతారు. బ్రాహ్మణాదులు యజ్ఞయాగాదులు చేస్తారు. స్థానిక పాలకులలో క్రూరత్వం పెరగవచ్చు. ప్రజలు పీడింపబడే అవకాశం ఉంది. జ్యోతిష్యులలో బుద్ధి మందగిస్తుంది.

నల్ల ధాన్యాలకు వృద్ధి. ఏనుగులు, గుర్రాలు, దున్నలు, మేకలు, పశువులు బలంగా ఎదుగుతాయి. తైలములు అధికంగా ఉంటాయి. దైవభక్తి పెరుగుతుంది. పాలకులు యుద్ధోత్సాహంతో ఉంటారు. పాలకుల్లో రాజ్యకాంక్ష పెరుగుతుంది. ప్రజల్లో శబ్ద చమత్కారాలు పెరుగుతాయి. హాస్యప్రియత్వం, సాహిత్యం వృద్ధి ఉంటాయి. చోర భీతి ఉంటుంది. కామినీ స్త్రీలలో మత్తు పానీయాల వాడకం పెరుగుతుంది.

వైష్ణవాలయాల్లో ఉత్సవాలు పెరుగుతాయి. జ్యోతిష్యుల వృద్ధి. దిగువ స్థాయి ఉద్యోగులకు అభివృద్ధి. మెత్తని వస్తువుల అధిక లభ్యత. దక్షిణ భారతదేశంలో సుభిక్షం, ఆరోగ్యం. కెంపు, కుంకుమ పూల వృద్ధి. ఔషధాలు ఫలమిస్తాయి. ప్రత్తి, వెండి, ఉప్పు మొదలైన వాటి ధరలు పెరుగుతాయి. వ్యాపారస్తులకు అభివృద్ధి. ప్రజల్లో మాటకారితనం పెరుగుతుంది. సర్పాలకు వృద్ధి. చతుర్దశీ వ్రత ఆచరణ పెరగవచ్చు. నల్లని ఆవులు, బఱ్ఱెలు, గేదెలు ఎక్కువ పాలను ఇస్తాయి. మానవుల్లో జ్ఞానం పెరుగుతుంది. ఉద్యోగులు, శ్రామికులు అయిన స్త్రీలు సంతోషంగా ఉంటారు. ప్రజలు తృప్తిగా ఉంటారు. శ్రీ వెంకటేశ్వర భక్తి పెరుగుతుంది. వ్యాపారస్తులకు అభివృద్ధి.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర కర్తరి నిర్ణయము – 2025 - 2026

మే 4, 2025 ఆదివారం, వైశాఖ శుద్ధ అష్టమి పగలు 06.33 ని.లకు అగ్నికర్తరీ ప్రారంభం.

మే 10, 20 25 శనివారం, వైశాఖ శుద్ధ చతుర్దశి (05.11.2025) రాత్రి 03.56 ని.లకు నిజ కర్తరీ ప్రారంభం.

మే 24, 2025 శనివారం, వైశాఖ బహుళ త్రయోదశి (05.25.2025) రాత్రి 12.10ని.లకు కర్తరీ త్యాగం.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర గ్రహణ నిర్ణయము – 2025 - 2026

సూర్యగ్రహణం: ఫాల్గుణ బహుళ అమావాస్య, శనివారం అనగా 03.29.2025 ఉదయం 06.46 ని.ల నుండి 07.17 ని.ల వరకు పాక్షిక సూర్యగ్రహణం. (ఉత్తరాభాద్ర నక్షత్రం, మీన రాశి)

చంద్రగ్రహణం: ఫాల్గుణ శుద్ధ పూర్ణిమా, మంగళవారం అనగా 03.03.2026 ఉదయం 06.04 ని.ల నుంచి 06:34 ని.ల వరకు పాక్షిక చంద్రగ్రహణం. (పుబ్బా నక్షత్రం, సింహరాశి)

(గమనిక:- ఈ గ్రహణములు రెండూ న్యూజెర్సీ ప్రాంతంలో పాటించవలసినదని నిర్ణయించడమైనది.)

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర మకర సంక్రమణ పురుష లక్షణము - ఫలితము

ఈ సంవత్సరం మకరసంక్రాంతిపురుషుడు మహోదర నామధేయుడు. వైశ్యులకు కీడు. బిల్వస్నానం, ఎర్రని వస్త్రం, కస్తూరి లేపనం, జాజిపుష్ప ధారణ, వెండి ఆభరణం, రాగిపాత్రలో భోజనం, పిండివంటలు తినడం, మామిడిపండు భుజించడం, వరాహ వాహనం, పసుపురంగు గొడుగు, కత్తి, తెల్లని పద్మం చేతుల్లో ధరించడం, ఉత్తరదిక్కుగా ప్రయాణం, సిగ్గుతో కూడిన ముఖం – ఈస్థితిలో ఉన్న మకరసంక్రాంతిపురుషుని వల్ల ఫలాలను పరిశీలిస్తే, చోరులకు నాశం, జనులకు శుభం. యుద్ధావకాశం, తద్వారా భయం, కీర్తికి వృద్ధి, వెండికి, రాగికి హాని, దుర్భిక్షావకాశం, సుఖజీవితం, మహిషములకు కీడు పసుపురంగు వస్తువులకు హాని, పాలకులకు శుభం, సాధారణ ప్రజలకు కష్టం, సాముదాయికంగా కనిపిస్తాయి.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర మూఢమి నిర్ణయము – 2025 - 2026

శుక్ర మౌఢ్యము:- డిసెంబర్ 8, 2025 సోమవారం పగలు 06.34 ని.ల నుండి ఫిబ్రవరి 4, 2026 బుధవారం పగలు 05.49 ని.ల వరకు, శుక్ర మూఢమి.

గురు మౌఢ్యము:- జూన్ 9, 2025 సోమవారం రాత్రి 09.12 ని.ల నుండి, జులై 11, 2025, శుక్రవారం రాత్రి 04.37 ని.ల వరకు గురుమూఢమి.

### మూఢమినందు చేయకూడనివి / చేయదగినవి

మూఢమి ఉన్న రోజులలో వివాహోపనయనములు, గృహారంభ గృహప్రవేశాది ముఖ్యమైన శుభకార్యములు చేయరాదు. నక్షత్ర, గ్రహ శాంతులు, అభిషేకాదులు, సమయానుసారం చేయవలసిన నామకరణ, అన్నప్రాశనాదులు, సమస్తమైన వ్రతములు చేయవచ్చును.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర పుష్కర నిర్ణయము – 2025 - 2026

ఈ సంవత్సరం వైశాఖ బహుళ విదియా బుధవారం మధ్యాహ్నం 01.50 ని.లకు అనగా, 05.14.2025 నాడు గురుడు మిథున రాశిలో ప్రవేశించడంతో సరస్వతీ నదీ పుష్కరాలు ప్రారంభం.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆఢక నిర్ణయం 2025 – 26

ఈ సంవత్సరం బ్రాహ్మణ బాలుని హస్తమందు కుంచము ఉండుటచే ఒక కుంచం ప్రమాణ వర్షములో తొమ్మిది భాగములు సముద్రములోను, ఐదు భాగములు పర్వతముల పైన, ఏడు భాగములు భూమిపైన వర్షించును.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర పశుపాలక నిర్ణయం 2025 – 26

పశుపాలకుడు బలరాముడు, కోష్ఠ భహిర్గర్త శ్రీకృష్ణుడు, కోష్ఠ ప్రవేశకర్త యముడు. పశువులకు పాడి వృద్ధిగా ఉన్నా, అనారోగ్యావకాశాలుంటాయి.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర కందాయ ఫలములు (2025 - 2026)

నక్షత్రము యొక్క మూడు సంఖ్యలను కలుపగా, బేసి సంఖ్య ధనలాభాన్ని, సమసంఖ్య సమఫలాన్ని, శూన్యసంఖ్య శూన్యఫలాన్ని ఇస్తాయి. మొదటి సున్న రోగభయం, మధ్యసున్న మనోభీతి, చివరిసున్న హానిని సూచిస్తాయి. ఒక్కొక్క సంఖ్యను నాలుగు మాసముల ఫలముగా గుర్తించవలెను.

| అశ్వని | భరణి | కృత్తిక | రోహిణి | మృగశిర | ఆరుద్ర | పునర్వసు | పుష్యమి | ఆశ్రేష |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | 0 | 3 | 6 | 1 | 4 | 7 | 2 | 5 |
| 2 | 0 | 1 | 2 | 0 | 1 | 2 | 0 | 1 |
| 2 | 4 | 1 | 3 | 0 | 2 | 4 | 1 | 3 |
| మఖ | పుబ్బ | ఉత్తర | హస్త | చిత్త | స్వాతి | విశాఖ | అనూరాధ | జ్యేష్ఠ |
| 0 | 3 | 6 | 1 | 4 | 7 | 2 | 5 | 0 |
| 2 | 0 | 1 | 2 | 0 | 1 | 2 | 0 | 1 |
| 0 | 2 | 4 | 1 | 3 | 0 | 2 | 4 | 1 |
| మూల | పూ.షాఢ | ఉ.షాఢ | శ్రవణం | ధనిష్ఠ | శతభిషం | పూ.భాద్ర | ఉ.భాద్ర | రేవతి |
| 3 | 6 | 1 | 4 | 7 | 2 | 5 | 0 | 3 |
| 2 | 0 | 1 | 2 | 0 | 1 | 2 | 0 | 1 |
| 3 | 0 | 2 | 4 | 1 | 3 | 0 | 2 | 4 |

### శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆదాయ – వ్యయములు; రాజపూజ్య – అవమానములు (2025-2026)

| రాశి | ఆదాయము | వ్యయము | రాజపూజ్యము | అవమానము |
|---|---|---|---|---|
| మేషము | 14 | 14 | 3 | 6 |
| వృషభము | 8 | 8 | 6 | 6 |
| మిథునము | 11 | 5 | 2 | 2 |
| కర్కాటకము | 5 | 5 | 5 | 2 |
| సింహము | 8 | 14 | 1 | 5 |
| కన్య | 11 | 5 | 4 | 5 |
| తుల | 8 | 8 | 7 | 1 |
| వృశ్చికము | 14 | 14 | 3 | 1 |
| ధనుస్సు | 2 | 8 | 6 | 1 |
| మకరము | 5 | 2 | 2 | 4 |
| కుంభము | 5 | 2 | 5 | 4 |
| మీనము | 2 | 8 | 1 | 7 |

సర్వాదాయం = 93 సర్వ వ్యయం = 93

## అమెరికాలో కొన్ని పండుగలు భారతదేశంలో కంటే ముందుగా ఎందుకొస్తాయి?

భూమి, చంద్రుల గమనాలను బట్టి తిథి-వార-నక్షత్రాదులు ఏర్పడుతున్నాయి. భూ భ్రమణాన్ని బట్టి సూర్యోదయం ఒక్కొక్క ప్రదేశంలో ఒక్కొక్కసారి కనిపిస్తూ ఆ ప్రాంతంలో రోజుయొక్క ప్రారంభాన్ని సూచిస్తుంది సూర్యోదయ కాలానికున్న తిథి, వార, నక్షత్రాలను ఆయా ప్రాంతాలలోని వారు ప్రతిరోజూ సంకల్పంలో చెప్పుకుంటూ ఉంటారు. అమెరికాలో ఉన్న మనం కూడా అంతే.

పండుగలలోఉగాది, శ్రీ రామ నవమి, విజయదశమి, నరక చతుర్దశి, మొదలైన పండుగలను సూర్యోదయానికి ఉన్న తిథిని బట్టి నిర్వహించుకోవాలి. కొన్ని మధ్యాహ్ననికి ఉన్న తిథిని బట్టి నిర్వహించుకోవాలి. ఉదాహరణకు వినాయకచవితి పండుగని పంచమితో కలిసియున్న చవితిని కాక, తృతీయతో కలిసిన చవితిని తీసుకోవాలని శాస్త్రవచనం.

అంతేకాక కొంచెం హేతుబద్ధంగా ఆలోచించినా వినాయక వ్రతకధలో చెప్పిన ప్రకారం చవితి చంద్రుడిని చూచిన వారికి నీలాపనిందలు కలుగుతాయని, అయితే వ్రతాన్ని ఆచరించి అక్షతలు శిరస్సున ధరిస్తే కలుగవని కథా సారాంశం. అందుకని వ్రతాన్ని పంచమినాటితో కలిసిన చవితి నాడు చేసికొంటే, ముందురోజు చవితి చంద్రుడిని చూసే అవకాశముంది కదా..! అలాగే సంకటహర చతుర్థి కూడ. ప్రదోష సమయమైన సాయంకాలానికి త్రయోదశి ఉన్న ప్రదోషం శివారాధనకు ప్రశస్తం.

ఏరోజైనా చేసుకోదగిన శ్రీ సత్యనారాయణ వ్రత నిర్వహణకు ప్రశస్త దినములైన ఏకాదశి, పౌర్ణమి మొదలైన తిథులలో వ్రత కల్పంలో చెప్పిన విధంగా సాయంసమయానికే ప్రాధాన్యత.

కొన్ని రాత్రికి ఉన్న తిథిని బట్టి నిర్వహించుకోవాలి. ఉదాహరణకు కృష్ణాష్టమి, కృష్ణుడు ఆవిర్భవించిన అష్టమి నాటి రాత్రి సమయాన్ని పవిత్రంగా స్వీకరించి పండుగను నిర్వహించుకోవాలి. అలాగే దీపావళి కూడ. మాస శివరాత్రి, మహా శివరాత్రి మొదలగు పండుగలను లింగోద్భవ కాలమైన అర్ధరాత్రి సమయానికి వ్యాపించియున్న చతుర్దశిని ప్రమాణంగా తీసుకోవాలి.

పండుగ నిర్ణయానికి మాత్రమే తిథి-నక్షత్రముల, ప్రారంభ-ముగింపులను పరిగణనలోకి తీసుకోవాలి. ఒకసారి పండుగ నిర్ణయమైన తరువాత ఆ రోజంతా పండుగని జరుపుకోవచ్చు. ఆయా పూజలు చేసుకోవచ్చు. మొత్తంమీద స్థానికకాలమును బట్టి, పండుగ ప్రాధాన్యతను బట్టి, పండుగను నిర్ణయించుకుని నిర్వహించుకోవాలి. దీనికి సులభోపాయము స్థానికంగా గణించబడిన పంచాగమును అనుసరించటమే.

ఏ పండుగనాడైనా ఆ పండుగకు సంబంధించిన దేవతలను పూజించడం, ఆయా రోజులకు నిర్దేశించబడిన వ్రత, క్రతు, నియమాదులను శాస్త్రోక్తంగా ఆచరించడం శ్రేయస్కరం. దేశ, కాల, వ్యక్తి పరిస్థితులను బట్టి ఆచరణీయ పద్ధతిని నిర్ణయించుకుని వ్యక్తిగతంగా గానీ, సామూహికంగా గానీ, గృహంలోనైనా, ఆధ్యాత్మిక కేంద్రాలలోనైనా నిర్వహించుకోవచ్చు.

# శ్రీ విశ్వావసు నామ సంవత్సర (2025 – 2026) పండుగలు

## చైత్రమాసం

మార్చి 29–ఉగాది, పంచాంగ శ్రవణం
31 – మత్స్య జయంతి
ఏప్రిల్ 5 – శ్రీ రామనవమి, శ్రీ సీతారామ కల్యాణం
8 – కామద ఏకాదశి
9 – ప్రదోషం
10 - శ్రీ మహాలక్ష్మి జయంతి
12 – చైత్ర పూర్ణిమ, హనుమజ్జయంతి
13 – మేష సంక్రమణం, తమిళ ఉగాది, చిత్తిరైమాసం ప్రారంభం
14 – విషు పుణ్యకాల
16 – సంకటహర చతుర్థి
23 – వరూధినీ ఏకాదశి
25 – ప్రదోషం, మాస శివరాత్రి

## వైశాఖమాసం

ఏప్రిల్ 29 - అక్షయ తృతీయ, శ్రీ పరశురామ జయంతి
మే 01 – శ్రీ శంకర జయంతి, శ్రీ రామానుజ జయంతి
04 - సేతుతీర్థ (బ్రిడ్జివాటర్, న్యూజెర్సీ) దేవాలయ వార్షిక శ్రీవిఘ్నసహస్రనామ యజ్ఞం
07 – శ్రీ సత్యనారాయణ స్వామికల్యాణం, మోహినీ ఏకాదశి
09 – ప్రదోషం
11 – శ్రీ నృసింహ జయంతి
12 – శ్రీకూర్మ జయంతి ప్రారంభం
14 – వృషభ సంక్రమణం, వైకాశి మాసం ప్రారంభం
16 – సంకటహర చతుర్థి
22 – హనుమజ్జయంతి
23 – అపర ఏకాదశి
24 – ప్రదోషం
25 – మాస శివరాత్రి

## జ్యేష్ఠ మాసం

మే 31 – జూన్ 8 - సేతుతీర్థ (బ్రిడ్జివాటర్, న్యూజెర్సీ) వార్షిక నవాహ్నిక శ్రీ వేంకటేశ్వర స్వామిబ్రహ్మోత్సవము
జూన్ 1 – సేతుతీర్థ(బ్రిడ్జివాటర్, న్యూజెర్సీ) దేవాలయ శ్రీ వేంకటేశ్వరస్వామివారి వార్షిక సహస్ర కలశాభిషేకం
06 – నిర్జల ఏకాదశి
08 – వైకాశి విశాకం, ప్రదోషం
14 – మిథున సంక్రమణం, సంకటహర చతుర్థి
15 – ఆణి మాసం ప్రారంభం
21 – యోగిని ఏకాదశి;
22 – ప్రదోషం
23 – మాస శివరాత్రి

## ఆషాఢమాసం

జులై
04-అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం
06 – తొలి ఏకాదశి, శయన ఏకాదశి చాతుర్మాస్య వ్రతారంభం
07 – ప్రదోషం
10 – వ్యాస పూర్ణిమ/గురు పౌర్ణమి
13 – సేతుతీర్థ(బ్రిడ్జివాటర్, (న్యూజెర్సీ) దేవాలయ వార్షిక శ్రీ గాయత్రి యజ్ఞం
13 – సంకటహర చతుర్థి
16 – కర్కాటక సంక్రమణం, ఆడిమాసం ప్రారంభం, దక్షిణాయన ప్రారంభం
19 –ఆడి కృత్తిక
20 - కామ్య ఏకాదశి
22 – ప్రదోషం, మాస శివరాత్రి

## శ్రావణ మాసం

జులై
27 – ఆడిపూర్రం, గోదా జయంతి
28 – నాగ చతుర్థి
29 - గరుడ పంచమి
29 – 31 సేతుతీర్థ (బ్రిడ్జివాటర్, న్యూజెర్సీ) దేవాలయ శ్రీ శివ పరివార త్రయాహ్నిక వార్షిక పవిత్రోత్సవములు
31 - శ్రీ సుదర్శన జయంతి
ఆగస్ట్ 01 – శ్రీ వరలక్ష్మి వ్రతం
2 – 4 సేతుతీర్థ (బ్రిడ్జివాటర్, న్యూజెర్సీ) దేవాలయ శ్రీ విష్ణు పరివార త్రయాహ్నిక వార్షిక పవిత్రోత్సవములు
04 - పుత్రద ఏకాదశి
06 - ప్రదోషం
08 – ఋగ్వేద ఉపాకర్మ, యజుర్వేద ఉపాకర్మ, శ్రావణ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి
09 - గాయత్రి జపం
10 – సేతుతీర్థ (బ్రిడ్జివాటర్, న్యూజెర్సీ) దేవాలయ వార్షిక శ్రీ శివ సహస్ర కలశాభిషేకం
12 – సంకటహర చతుర్థి
15 – శ్రీ కృష్ణాష్టమి, భారత స్వాతంత్ర్య దినోత్సవం
16 – సింహ సంక్రమణం. ఆవనిమాసం ప్రారంభం, శ్రీ కృష్ణ జయంతి
18 – అజ ఏకాదశి
20 – ప్రదోషం
21 - మాస శివరాత్రి

## భాద్రపద మాసం

ఆగస్ట్ 25 - స్వర్ణగౌరి వ్రతం, శ్రీ వరాహ జయంతి
26 – వినాయక చవితి, గణేశ నవరాత్రి ప్రారంభం, సామవేద ఉపాకర్మ
27 – ఋషి పంచమి
సెప్టెంబర్ 03 – పరివర్తన ఏకాదశి
04 – శ్రీ వామన జయంతి, ప్రదోషం, గణేశ నవరాత్రి సమాప్తి, గణేశనిమజ్జనం
06 – శ్రీ అనంత పద్మనాభస్వామి వ్రతం
08 – మహాలయ పక్షం ప్రారంభం
10 – సంకటహర చతుర్థి
16 – కన్య సంక్రమణం, పురట్టాసిమాసం ప్రారంభం
17 – ఇంద్ర ఏకాదశి
18 – ప్రదోషం
19 – మాస శివరాత్రి
21 – మహాలయ అమావాస్య

## ఆశ్వయుజ మాసం

సెప్టెంబర్ 22 – దేవి నవరాత్రులు ప్రారంభం
29 - శ్రీ సరస్వతి పూజ
30 – దుర్గాష్టమి
అక్టోబర్ 01 - మహర్నవమి
02 – విజయ దశమి / శమీ పూజ, శ్రీ వేంకటేశ్వర జయంతి, జయ ఏకాదశి
04 – ప్రదోషం
05 – సేతుతీర్థ (బ్రిడ్జివాటర్, న్యూజెర్సీ) దేవాలయ వార్షిక చండీహోమం
09 – అట్లతద్ధి, సంకటహర చతుర్థి
16 – రమ ఏకాదశి, తుల సంక్రమణం
17 – ఐప్పశిమాసం ప్రారంభం
18 – ప్రదోషం, ధనత్రయోదశి (ధన్ తేరాస్)
19 - మాస శివరాత్రి, నరకచతుర్దశి
20 – దీపావళి, ధనలక్ష్మి పూజ

## కార్తీక మాసం

అక్టోబర్ 22 – గుజరాతి నూతన సంవత్సరం, బలి పాడ్యమి
23 – యమ ద్వితీయ, భగినీహస్త భోజనం
25 – నాగుల చవితి
27 – స్కంద షష్ఠి
నవంబర్ 01 – ఉత్థాన ఏకాదశి,చాతుర్మాస్య వ్రత సమాప్తి,
02 - క్షీరాబ్ధి ద్వాదశి, ప్రదోషం
04 – కార్తీక పౌర్ణమి
08 – సంకటహర చతుర్థి
09 – సేతుతీర్థ (బ్రిడ్జివాటర్, న్యూజెర్సీ) దేవాలయ వార్షిక శ్రీ శివ సహస్ర లింగార్చన
15 – ఉత్పన్న ఏకాదశి
16 – వృశ్చిక సంక్రమణం
కార్తిగై మాసం ప్రారంభం
17 – ప్రదోషం
18 – మాస శివరాత్రి
19 – పోలి స్వర్గం

## మార్గశిర మాసం

నవంబర్ 26 – శ్రీ సుబ్బారాయుడి షష్ఠి
డిసెంబర్ 01 - గీతా జయంతి
02 – ప్రదోషం, హనుమద్వ్రతం
04 – సర్వాలయ దీపం
07 – సంకటహర చతుర్థి
15 – ధనుస్సంక్రమణం, మార్గళి మాసం ప్రారంభం, ధనుర్మాస పూజ ప్రారంభం, సఫల ఏకాదశి
16 – ప్రదోషం
17 – మాస శివరాత్రి
19 - హనుమజ్జయంతి (మార్గళి మూలం)

## పుష్య మాసం

డిసెంబర్ 20 - శాస్త ప్రీతి
30 – వైకుంఠ ఏకాదశి
31 - ప్రదోషం
జనవరి 01 - ఆంగ్ల నూతన సంవత్సరం
02 – ఆర్ద్రోత్సవం
06 – సంకటహర చతుర్థి
13 - భోగి, గోదా కల్యాణం, సతిల ఏకాదశి
14 – సంక్రాంతి, మకర సంక్రమణం, తైమాసం ప్రారంభం, ఉత్తరాయణ పుణ్యకాలం
15 – కనుమ, ప్రదోషం
16 – ముక్కనుమ, మాస శివరాత్రి

## మాఘమాసం

జనవరి 23 – వసంత పంచమి
25 - రథ సప్తమి
26 – భారత గణతంత్ర దినోత్సవం
27 – మధ్వ నవమి
28 – భీష్మ ఏకాదశి, జయ ఏకాదశి
30 – ప్రదోషం
31 - తై పూసం
ఫిబ్రవరి 01 – మాఘ పూర్ణిమ, సింధుస్నానం
05 – సంకటహర చతుర్థి
12 – విజయ ఏకాదశి, సేతుతీర్థ (బ్రిడ్జి వాటర్, న్యూజెర్సీ), ఆలయ వ్యవస్థాపక దినోత్సవం, కుంభ సంక్రమణం, మాసిమాసం ప్రారంభం
14 – ప్రదోషం
15 – మహాశివరాత్రి, మాస శివరాత్రి

## ఫాల్గుణ మాసం

ఫిబ్రవరి 27 - ఆమలక ఏకాదశి
28 - ప్రదోషం
మార్చి 02 – హోళి, కామ దహనం
06 – సంకటహర చతుర్థి
14 – పాపవిమోచన ఏకాదశి, మీన సంక్రమణం, పంగుని మాసం ప్రారంభం
16 – ప్రదోషం
17 – మాస శివరాత్రి

మార్చి 19, 2026
శ్రీ పరాభవ నామ సంవత్సర
ఉగాది

## పండుగలు - ప్రాముఖ్యత

పండుగలు వ్యక్తిత్వ వికాసము, విజ్ఞాన సముపార్జన, సామాజిక విలువలు క్రమశిక్షణ మొదలైనవి పెంచుకోవటానికిఉపయోగపడతాయి. ఆయా పండుగల ప్రత్యేకత, సంప్రదాయాలను విధానాలను తెలుసుకుంటూ పాటిస్తూ ఉంటే ఉపయోగకరంగా ఉంటుంది.



ఆదాయము - 14; వ్యయము - 14

# మేషరాశి

రాజపూజ్యము - 3; అవమానము – 6

(అశ్విని - 4 పా., భరణి - 4పా., కృత్తిక - 1వ పా.లో పుట్టిన వారు, జన్మ నక్షత్రం తెలియకపోతే చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, ఆ, ప్ల, ప్లో, క్లే లౌ, ఐ అనే అక్షరాలతో మొదలయ్యే పేరుకలవారు, లేదా మార్చి 21-ఏప్రిల్ 20 తేదీల మధ్య జన్మించిన వారు)

సాధారణంగా ఈ రాశివారు మధ్యస్థమైన శరీరంతో, వ్యవహారదక్షులై సుఖపడే స్వభావంతో ఉంటారు. ధన సమృద్ధి కలిగి, గంభీరమైన ఆలోచనా విధానంతో, విశేషమైన విషయపరిజ్ఞానంతో, కవితాసక్తులై ఉంటారు. పోరాడి విజయాలను సాధించడానికి ఇష్టపడతారు.

ఈ సంవత్సరం వీరికి గురుడు రెండింట తామ్రమూర్తిగా ఆరంభించి, మే 14, 2025 నుండి మూడింట లోహమూర్తియై, అక్టోబర్ 18, 2025 నుండి నాల్గింట రజితమూర్తియై, డిసెంబర్ 5, 2025 నుండి తిరిగి మూడింట రజితమూర్తిగా ఉంటాడు. శని సంవత్సరమంతా 12 ఇంట లోహమూర్తిగా ఉంటాడు. రాహువు 12 ఇంట, కేతువు ఆరింట రజితమూర్తులుగా ఆరంభించి, మే 18, 2025 నుండి రాహువు 11 ఇంట, కేతువు 5 ఇంట తామ్రమూర్తులుగా ఉంటారు.

సంవత్సర ప్రారంభంలో ప్రోత్సాహకరంగా ఉన్నా, గురుబలం, శనిబలం కూడా సరిగా లేకపోవడంతో, సంవత్సరమంతా నిరుత్సాహంగానే నడుస్తుంది. రాహుబలం కలిసి రావడం ఒక్కటే కొంత మేలు. ఏల్నాటి శని ప్రారంభం కావటంతో ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. ధనాదాయం బాగుంటుంది. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. వైద్యరంగం, మందులవ్యాపారం, సారాయివ్యాపారం మొదలైన రంగాలవారికి ఆదాయం బాగుంటుంది. రక్షణ, ప్రభుత్వ రంగాలవారు తొందరపాటు తగ్గించుకుంటే మేలు. మీ సహకారంతో సోదరులు వృద్ధిలోకి వస్తారు. అనవసర ఖర్చులు పెరుగుతాయి. వాహనాలపై ఖర్చులు పెరుగుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించాలి. సహోద్యోగులకోసం, పార్టీలకోసం ఖర్చులు చేస్తారు. గొప్పలకోసం ఖర్చులు పెరుగుతాయి. స్త్రీలకై ఖర్చులు పెరుగుతాయి.

అప్పులు చేయకుండా మితవ్యయానికి అలవాటు పడాలి. ఉద్యోగరీత్యా మీమాటకు విలువ పెరగవచ్చు. ఎదురుగా అనలేక, చాటున గొణుక్కునేవారు పెరుగుతారు. జీవితభాగస్వామి సహకారం సంతృప్తికరంగా ఉంటుంది. మాటలో హాస్యం పాలు పెరిగి ఇబ్బందులు తెచ్చుకునే అవకాశం ఉంది. కంటి పరీక్షలు అవసరమవుతాయి. దాచుకున్న నిల్వలను నిర్మాణాత్మకంగా కాక అనవసర వస్తువులపై వెచ్చిస్తారు. మంచితనం పేరుతో ఇతరులకు సహాయపడుతుంటారు. శ్రమకు తగిన ఆదాయం అనిపించక అసంతృప్తి చెందే అవకాశం ఉంది. భక్తిభావం పెరుగుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త ఉండాలి. జీర్ణవ్యవస్థ ఇబ్బంది పెట్టవచ్చు. పితార్జితాన్ని ఖర్చు పెట్టవలసి వస్తుంది. ఉద్యోగాన్ని మంచిమాటతో, పనితీరుతో నిలుపుకోవాలి. పిల్లలు బుద్ధిమంతులుగానే ఉంటుంటారు. ఇంట్లో అనుకూలత తగినంత ఉంటుంది. బయటి వ్యక్తుల వ్యవహారాల్లో తలదూర్చి తలనొప్పులు తెచ్చుకునే అవకాశం ఉంది.

స్త్రీలకు: సంసారం మీ చేతి మీదుగా సమర్థవంతంగా నడుస్తుంది. భర్త, పిల్లల ఆరోగ్య విషయాల్లో మీరు పాటించే నియమాలు వారికి ఉపయోగిస్తాయి. పుట్టింటి నుండి ఆదాయం కలిసి రావచ్చు. ఉద్యోగావకాశాలకోసం ప్రయత్నించవచ్చు. శ్రమతో కూడిన ఉద్యోగాలు దొరకవచ్చు.

విద్యార్థులకు: మేధావులుగా గుర్తింపు. మంచి మార్కులొస్తాయి. కష్టపడి చదివి వృద్ధిలోకి వస్తారు. అనేక రకాల విద్యలు ఒకేసారి నేర్చుకునే ప్రయత్నం చేస్తారు. సాధిస్తారు కూడా. మీ తెలివితేటలను ఇతరులకు పంచుతూ వృద్ధిలోకి వస్తారు. తోటివారిని తక్కువ చేసి మాట్లాడడం కూడదు.

చైత్ర మాసం (03-29-2025 నుండి 04-27-2025 వరకు):- ఆదాయానికి మించిన వ్యయం. ఆరోగ్యం బాగుంటుంది. కుటుంబం కోసం పెట్టే ఖర్చులు సంతోషాన్నిస్తాయి. ఉద్యోగంలో ఆర్థిక లాభం ఉన్నా స్థలం మార్పు సూచనలు ఉన్నాయి. జాగ్రత్త వహించాలి. వీరు పనితీరుతో మెప్పిస్తారు. అందరితో మంచిగా మాట్లాడతారు.

వైశాఖ మాసం (04-28-2025 నుండి 05-26-2025 వరకు):- ఆర్థిక లాభం ఉంటుంది. ప్రయాణాలు పెరుగుతాయి. ప్రయాణాల్లో ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆరోగ్యాన్ని గురించిన ఆలోచన పెరుగుతుంది. అసూయాపరులు పెరిగారేమో అనిపిస్తుంది. మీరు మాట్లాడే నిజాలు మీ వ్యక్తిత్వ విలువలను పెంచుతాయి.

జ్యేష్ఠ మాసం (05-27-2025 నుండి 06-25-2025 వరకు):- స్త్రీ పరమైన వృధా ఖర్చులు ఉంటాయి. ఆరోగ్యం పాడైనా, ఖర్చులు పెరిగినా సుఖాలకు ప్రాధాన్యం ఇచ్చి సౌకర్యాలను సమకూర్చుకుంటారు. అనవసర తగాదాలకు దూరంగా ఉండాలి. హఠాత్తుగా వచ్చే లాభాలకు ఆశ్చర్యపోకండి.

ఆషాఢ మాసం (06-26-2025 నుండి 07-24-2025 వరకు):- అన్ని పనులూ దిగ్విజయంగా పూర్తి చేస్తారు. మంచి లాభాలను గడిస్తారు. జీవితభాగస్వామితో సుఖసంతోషాలు ఉంటాయి. ప్రత్యర్థులపై విజయం, నూతన విద్యల పట్ల ఆసక్తి. తినడానికి సమయం దొరకనంత బిజీగా కాలం గడిపి, ఎన్నో సాధించే అవకాశం ఉన్నాయి.

శ్రావణ మాసం (07-25-2025 నుండి 08-22-2025 వరకు):- మీ మృదువైన మాట తీరు అందరినీ ఆకర్షిస్తుంది. నిజాయితీగా పనిచేసే మీ పని విధానం - పై అధికారులకు నచ్చుతుంది. మీరు చేసే కొన్ని చపలత్వపు పనులు ఇంటిలోని వారితో తగాదాలకు కారణమవుతాయి. అతి విశ్వాసంతో బద్ధకించకండి.

భాద్రపద మాసం (08-23-2025 నుండి 09-21-2025 వరకు):- గౌరవప్రదంగా ఉంటుంది. వాహన సౌఖ్యం. నూతన విద్యల పట్ల ఆసక్తి, విజయం. తల్లిదండ్రుల నుండి మంచి సహకారం. మీ తెలివితేటలకు లొంగి ప్రత్యర్థులు నిస్సహాయులు కావచ్చు. రూల్సుకు అనుగుణంగా నడుచుకునే మీరంటే అందరూ గౌరవంతో ఉంటారు.

ఆశ్వయుజ మాసము (09-22-2025 నుండి 10-21-2025 వరకు):- విందువినోదాలు, ప్రీతికరమైన పదార్థాలతో భోజనం, అనుకున్నవి సాధించడం ద్వారా వచ్చే తృప్తితో సంతోషం, ప్రమోషన్ కి అవకాశం, స్థిరాస్తులలో వృద్ధి ఉండవచ్చు. కోపాన్ని నియంత్రించుకోవాలి. జీవితభాగస్వామి దూరంగా ఉంటే సహించాలి.

కార్తీక మాసము (10-22-2025 నుండి 11-19-2025 వరకు):- ఏదో అయిపోతోంది అన్న అనవసరమైన భయం. మంచి విద్యాభివృద్ధి, మేధావిగా గుర్తింపు. బంధువర్గాలతో అక్కర్లేని వ్యతిరేకత. మీ మంచితనాన్ని వాడుకుంటున్న వారిని చూసి చికాకు. కొంచెం డబ్బు నష్టమైనా, లాభాన్ని సాధించే ప్రయత్నం చేస్తారు.

మార్గశిర మాసము (11-20-2025 నుండి 12-19-2025 వరకు):- జీవిత భాగస్వామి సహకారం అందించినా సహించలేరు, సుఖించలేరు. చేయని పొరపాట్లకు మాటలు పడే అవకాశం. అవమానభారంతో అక్కర్లేని అలవాట్లు చేసుకునే అవకాశం. పనులకు ఆటంకాలు ఎదురై, అసహనంగా ఉంటారు.

పుష్య మాసము (12-20-2025 నుండి 01-18-2026 వరకు):- చర్మరోగాలకు అవకాశం. ఆరోగ్యంపై చింత పెరుగుతుంది. ఎప్పుడో చేసిన కొన్ని పనులు ఇప్పుడు ఫలించి, సంతోషాన్ని కలుగజేస్తాయి. నూతన వస్త్ర ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. అనేక పనులు ఒకేసారి చేసే ప్రయత్నం చేసి, చాలా వాటిల్లో సఫలం అవుతారు.

మాఘ మాసము (01-19-2026 నుండి 02-17-2026 వరకు):- వృత్తిలో మంచి ప్రగతి. సమర్థులుగా గుర్తింపు. మంచి పేరుతో పాటు మోయలేనంత పని భారం మీద పడి అలసిపోతారు. విసుగు చెందినా కనబడనీయకుండా పనిచేసి మంచిని సాధిస్తారు. ఆకస్మిక లాభం, అనుకోని ఖర్చులు కూడా ఉంటాయి.

ఫాల్గుణ మాసం (02-18-2026 నుండి 03-18-2026 వరకు):- వివిధ ఆదాయాలు ఆనందాన్నిస్తాయి. మంచి ఆరోగ్యం, జీవితభాగస్వామితో సౌఖ్యం, చేతినిండా డబ్బు, లక్ష్యాలు సాధించేవారిగా గుర్తింపు. విజ్ఞానవంతులై, విద్యలను సాధిస్తారు. ఇంటిలో అనేక వస్తువులను సమకూరుస్తారు. ఖర్చులను లెక్కచేయరు.

అదృష్ట సంఖ్య 9
అదృష్ట వారం మంగళవారం

అనుకూల సంఖ్యలు 2, 3, 8;
అనుకూల వారములు శని, గురు, శుక్ర

ఈ రాశి వారు ముఖ్యంగా శివారాధనలు, అభిషేకాదులకు ప్రాధాన్యం ఇవ్వాలి. శనికి తైలాభిషేకాలు, సుందరకాండ పారాయణ, నవగ్రహశాంతులు, ఆంజనేయ, వేంకటేశ్వర అభిషేకాలు చేయిస్తే మంచిది.

ఆదాయము - 8; వ్యయము - 8

# వృషభ రాశి

రాజపూజ్యము - 6; అవమానము – 6

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి 4 పా., మృగశిర 1, 2 పా.లో పుట్టినవారు, జన్మ నక్షత్రం తెలియకపోతే ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో, స్వ, స్వా, శ్వే, వై అనే అక్షరాలతో మొదలయ్యే పేరు కలవారు, లేదా ఏప్రిల్ 21 - మే 20 తేదీల మధ్య జన్మించిన వారు)

సాధారణంగా ఈ రాశివారు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, శ్రమతో, పట్టుదలతో పని చేస్తూ ఉంటారు. వ్యాపార వ్యవహారాల్లో సమర్థులై ఉంటారు. మాటతీరుతో ఆకట్టుకుంటూ ఉంటారు.

ఈ సంవత్సరం వీరికి గురుడు రాశియందు రజిత మూర్తిగా ఆరంభించి, మే 14, 2025 నుండి రెండింట తామ్రమూర్తియై, అక్టోబర్ 18, 2025 నుండి మూడింట లోహమూర్తియై, తిరిగి డిసెంబర్ 5, 2025 నుండి రెండింట స్వర్ణ మూర్తిగా ఉంటాడు. శని సంవత్సరమంతా 11 ఇంట స్వర్ణమూర్తిగా ఉంటాడు. రాహువు 11 ఇంట, కేతువు ఐదింట స్వర్ణమూర్తులుగా ఆరంభించి, మే 18, 2025 నుండి రాహువు 10 ఇంట కేతువు నాలుగింట రజితమూర్తులుగా ఉంటారు.

గురుడు మూర్తిమత్వంచే కొంత బలహీనుడిగా ఉన్నప్పటికీ, మిగిలిన ముఖ్యగ్రహాల మూర్తిమత్వబలం, స్థానబలం కూడా చూస్తే యోగదాయక సంవత్సరంగానే అనిపిస్తోంది. సంవత్సర ప్రారంభంలో శారీరక సౌకర్యం, మృష్టాన్న భోజనం, వృత్తిలో ఒత్తిడి ఉంటాయి. మిగిలిన సంవత్సరం అంతా అనుకోని లాభాలు, అంచనాకు మించిన ఆదాయం ఉండవచ్చు. ఇతరుల శ్రమ మీకు ఉపయోగకారి కావచ్చు. కొంచెం బద్ధకం తగ్గించుకుంటే తిరుగులేని నాయకత్వం లభిస్తుంది. పనిచేయటం కాక, చేయించటమే ప్రవృత్తిగా పెట్టుకుంటే సహచరులు అయిష్టంగానే సహకరిస్తారు. సంతానంలో చురుకుతనం తగ్గినా, పరిస్థితి చేయి దాటదు. ఆరోగ్యం బాగుపడుతుంది. కుటుంబసౌఖ్యం బాగుంటుంది. మీ మాట సత్యమై అందరికీ ఆచరణీయమవుతుంది. గృహనిర్మాణాదులు కలిసి వస్తాయి. అప్పులు చేయకుండానే ఇల్లు అమరినా ఆశ్చర్యం లేదు.

మీ అతి మంచితనం ఇబ్బందులు కలిగించవచ్చు కూడా. వృత్తిలో రాణింపు, గౌరవం పెరుగుతాయి, వృత్తివ్యాపారాల్లో మొండితనం పెరిగే అవకాశం ఉంది. పట్టువిడుపులు ఉంటే మరింత వృద్ధి. కొన్ని లిటిగేషన్ల అనంతరం భూసంపాదన ఉండవచ్చు. జీవితభాగస్వామి ద్వారా ఆదాయంలో పెంపు. మీకు ఉపయోగపడిన వారికి కృతజ్ఞత చెప్పటం మీ కనీసధర్మం.

వైద్యం, మందులు, విద్య వంటి వృత్తివ్యాపార రంగాల్లో వృద్ధి. శ్రమ కొద్దీ లాభాలు ఉంటాయి. కవులు, కళాకారులు, సంపాదన పెంచుకుంటారు. చెడు అలవాట్లకు అవకాశం వచ్చినా, లోనుకాకుండా తట్టుకుంటారు. వేంకటేశ్వర భక్తి పెరిగే అవకాశం. ఆధ్యాత్మిక సాధన పెంచుకుంటారు. ఆరోగ్య, ఆహార అలవాట్లు బాగుంటాయి. క్రమశిక్షణతో కూడిన జీవితం. మీ పై అధికారులు మీ సలహాలను ఆశిస్తారు. పాటిస్తారు కూడా. సంస్థ వృద్ధిలో మీ పాత్ర గణనీయం కావచ్చు. ఇంటా బయటా అన్ని వ్యవహారాలు తృప్తికరంగా ఉంటాయి.

స్త్రీలకు: భర్త సంరక్షణ మీకు అదనపు శ్రమను కలిగించవచ్చు. ఆర్థికంగా లోటు ఉండదు కానీ భర్త అనుమతితోనే అన్ని సౌకర్యాలు అమర్చుకుంటారు. స్వంత ఆదాయమున్నా, బడ్జెట్ భర్త చేతిలోనే ఉంటుంది. పిల్లల ప్రజ్ఞ సంతోషాన్ని ఇస్తుంది. వారి బద్ధకం చికాకు అనిపిస్తుంది కూడా. ఇరుగుపొరుగులతో సంబంధాలు బాగుంటాయి, కుటుంబాభివృద్ధికి దోహదపడతాయి కూడా.

విద్యార్థులకు: సంవత్సరమంతా బద్ధకించి, పరీక్షల ముందు అధికశ్రమతో గట్టెక్కుతుంటారు. స్నేహితుల సహకారం, ముఖ్యంగా తల్లి సహకారం బాగుంటాయి. వాహనాల వినియోగంలో జాగ్రత్తలు ఉండాలి. గురువుల ఆదరాభిమానాలు ఉంటాయి. స్వశక్తి మీద అతి విశ్వాసంతో దైవభక్తి తగ్గవచ్చు.

చైత్ర మాసం (03-29-2025 నుండి 04-27-2025 వరకు):- జీర్ణవ్యవస్థ పట్ల భయం పెరుగుతుంది. పరుల వల్ల మోసపోయే అవకాశం ఉంది. క్రమేపీ అనేక విధాల లాభాలను ఆర్జించి అందరినీ ఆశ్చర్య పరుస్తారు. స్థిరాస్తులకు ప్రణాళికలు వేసి, విజయం సాధిస్తారు. సూటిగా మాట్లాడడం తగ్గితే ఇంకా మేలు జరుగుతుంది.

వైశాఖ మాసం (04-28-2025 నుండి 05-26-2025 వరకు):- ఖర్చులు పెరిగినా నిబ్బరంగా ఉంటారు. తల్లిదండ్రుల కోసం ఖర్చులు పెరగవచ్చు. హఠాత్తుగా వచ్చే ఆదాయాలు ఉంటాయి. క్రింద వారి శ్రమ మీకు కలిసి వస్తుంది. వృత్తిలో పడిన అధిక శ్రమ వృథా కాదు. సౌకర్యవంతంగానే గడుస్తుంది.

జ్యేష్ఠ మాసం (05-27-2025 నుండి 06-25-2025 వరకు):- అనుకోని ప్రయాణాలుంటాయి. సమయానికి తినక కొంత అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటారు. ఉద్యోగవ్యాపారాల్లో లాభాల వల్ల సంతోషంగా ఉంటారు. పనులు చురుగ్గా ప్రారంభించక పోయినా మొదలుపెట్టాక పరుగులు పెట్టి సాధిస్తారు. మాట మంచిదై గౌరవాన్ని ఇస్తుంది. ఆకస్మిక లాభం.

ఆషాడ మాసం (06-26-2025 నుండి 07-24-2025 వరకు):- బహువిధ లాభం. పిత్రార్జితాన్ని పెంచుతారు. ఇల్లు, వ్యాపారాల వల్ల ఆదాయం ఉండవచ్చు. సౌకర్యాలు, విలాసవంతమైన జీవితం. జీవితభాగస్వామి కోసం కొనుగోళ్లు ఉంటాయి. భూ సంపాదన పట్ల ఆసక్తి పెరుగుతుంది. అసూయపరులు పెరిగి అస్థిమితం అవుతారు.

శ్రావణ మాసం (07-25-2025 నుండి 08-22-2025 వరకు):- శారీరక సౌఖ్యం. నిబద్ధతతో కూడిన మాట. పని ద్వారా గుర్తింపు, ధనలాభం ఉంటాయి. జీవితభాగస్వామి సహకారం ఉంటుంది. సుఖసంతోషాలతో ఆనందంగా గడిపే సమయం. అధికారులతో చర్చలు మంచి ఫలితాలను ఇస్తాయి. భూ సంపాదనకు అనుకూలం.

భాద్రపద మాసం (08-23-2025 నుండి 09-21-2025 వరకు):- పద్ధతైన పనితీరుతో ఆకట్టుకుంటారు. కొత్త విజ్ఞానాన్ని నేర్చుకునే ప్రయత్నం చేస్తారు. సంతానం మొండితనం వల్ల ఇబ్బంది కలిగిస్తుంది. అనేక పనులు ఒకేసారి చేసే ప్రయత్నం చేస్తారు. మంచితనంతో ఎదుటివారి మనసును జయిస్తారు.

ఆశ్వయుజ మాసము (09-22-2025 నుండి 10-21-2025 వరకు):- నూతన వాహనాల పట్ల ఆసక్తి. ప్రత్యర్థులు మీకు ఎదురు నిలవలేరు. పిల్లలు బహుముఖ ప్రజ్ఞావంతులుగా గుర్తింపబడి ఆనందాన్నిస్తారు. ఉద్యోగ వ్యవహారాల్లో అనుకోని లాభాలు కలిసి వస్తాయి. ఋణాల పట్ల ఆసక్తి తగ్గాలి.

కార్తీక మాసము (10-22-2025 నుండి 11-19-2025 వరకు):- మంచి అభివృద్ధి, చక్కటి ఆరోగ్యం, స్థిరచరాస్తుల వృద్ధి, సౌకర్యవంతమైన జీవితం. అనుకోని ఆదాయం. పాత బాకీలు వసూలై అక్కరకి వస్తాయి. మీ పని తీరు మెరుగు పడుతుంది. కాని, పిల్లల ప్రవర్తన, వారి భవిష్యత్తుపై చింత కలుగజేస్తుంది.

మార్గశిర మాసము (11-20-2025 నుండి 12-19-2025 వరకు):- మీ పనిలోని నిబద్ధత ప్రశంసాపాత్రమై, భాగ్యాన్ని కలుగజేస్తుంది. కుటుంబ జీవనం మిశ్రమంగా ఉంటుంది. కుటుంబసభ్యుల ఆనందం కోసం మీ సమయాన్ని, డబ్బును వెచ్చించవలసి ఉంటుంది ఆధ్యాత్మిక దృక్పథం పెరుగుతుంది. వృత్తిలో ఆక్రమాదాయ సూచన.

పుష్య మాసము (12-20-2025 నుండి 01-18-2026 వరకు):- జీవిత భాగస్వామి సహకారం చక్కగా ఉంటుంది. వారి సలహాలు ఉపయోగకరంగా, ఆదాయాన్ని పెంచేవిగా ఉండవచ్చు. అలాగే, కొన్ని అవమానాలను సహించవలసి ఉంటుంది. బంధుమిత్రులతో విందు వినోదాలు ఉంటాయి. ఖర్చులు మీవే కావచ్చు. తద్వారా ఆనందం.

మాఘ మాసము (01-19-2026 నుండి 02-17-2026 వరకు):- స్థిరచరాస్తులను వృద్ధి చేసే ప్రక్రియలో కొన్ని కష్టాలను, నష్టాలను చవిచూస్తారు. ఇతరులకు ఉపకారం చేసే ప్రయత్నం చేస్తారు. నూతన వస్త్రాభరణాలకు ఖర్చు చేయవచ్చు. స్థిరమైన ఆదాయం అన్ని పనులను సులువు అయ్యేలా చేస్తుంది.

ఫాల్గుణ మాసం (02-18-2026 నుండి 03-18-2026 వరకు):- ఉద్యోగరీత్యా మంచి ఒత్తిడి. బహువిధాల ఆదాయం. అనేకరకాల పనులు ఏకకాలంలో చేయవలసి రావటం, తద్వారా లబ్ధి ఉంటాయి. భూ సంపాదనకు అవకాశం. గృహనిర్మాణాలు కలిసి రావచ్చు. శారీరకంగా నలిగినా, ఆర్థిక అభివృద్ధితో సంతోషం.

అదృష్ట సంఖ్య 6
అదృష్ట వారం శుక్ర

అనుకూల సంఖ్యలు 4, 5, 8;
అనుకూల వారములు శని, బుధ

ఈ సంవత్సరం దక్షిణామూర్తి, హయగ్రీవ స్తోత్రాలు, హెూమాలు, శివాభిషేకాలు మరిన్ని మంచి ఫలితాలను ఇస్తాయి. దుర్గాపూజ, చండీపారాయణలు కూడా విశేష ఫలితాలనిస్తాయి.

(మృగశిర - 3, 4 పా., ఆరుద్ర – 4 పా, పునర్వసు - 1, 2, 3 పా..లో పుట్టినవారు, జన్మనక్షత్రం తెలియకపోతే కా, కి, కూ, ఖం, ఙ్ఞ, చ్ఛ, కే, కో, హా, కృ, క్రాం, కీ, ఙ్ఞా, కౌ, కై అనే అక్షరాలతో మొదలయ్యే పేరు కలవారు, లేదా మే 21 – జూన్ 20 తేదీల మధ్య జన్మించిన వారు)

ఈ రాశి వారు సాధారణంగా అందంగా, ఆకర్షణీయంగా ఉంటారు. మంచి ఆలోచనాపరులని అనిపించుకుంటారు. మంచి ధనార్జనతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ఉంటారు. పనిమంతులుగా పేరు తెచ్చుకుంటారు. వినయవిధేయతలతో ఉంటారు.

ఈ సంవత్సరంలో వీరికి గురుడు పన్నెండింట లోహమూర్తిగా ఆరంభించి, మే 14, 2025 నుండి రాశి యందు స్వర్ణమూర్తిగా, అక్టోబర్ 18, 2025 నుండి రెండింట తామ్రమూర్తిగాను, డిసెంబర్ 5, 2025 నుండి తిరిగి రాశి యందు లోహమూర్తిగాను ఉంటాడు. శని సంవత్సరమంతా పదింట తామ్రమూర్తిగా ఉంటాడు. రాహువు పదింట, కేతువు నాలుగింట లోహమూర్తులుగా ఉంటూ, మే 18, 2025 నుండి రాహువు 9 ఇంట, కేతువు 3 ఇంట లోహమూర్తులుగానే ఉంటారు.

సంవత్సర ప్రారంభంలో ఆధ్యాత్మిక చింతన ఉంటుంది. ధార్మికమైన ఖర్చులు ఉంటాయి. ఇంటి నిర్మాణానికి, రిపేర్లకు ఖర్చులు పెడతారు. గాయాలపాలు కాకుండా జాగ్రత్త పడాలి. ఉద్యోగభీతి ఉంటుంది. అనేకమార్గాల్లో ఆదాయం కోసం ప్రయత్నిస్తారు. ప్రగతి తక్కువగానే ఉంటుంది. ఉద్యోగ నిర్వహణలో జాగ్రత్త అవసరం. చిన్న పొరపాట్లు కూడా పెద్ద పరిణామాలకు దారి తీయవచ్చు. చిన్న చిన్న పనులకు కూడా ఎక్కువ శ్రమ అవసరం అవుతుంది. మీ శ్రమకు ఫలితాన్ని వేరెవరో ఎగరేసుకొని పోతుంటే ఏమీ చేయలేక మనసులో బాధపడుతూ ఉంటారు. వస్తున్న ప్రమాదం కంటే ఊహించుకున్న భయాలు ఎక్కువగా ఉంటాయి. శారీరక సౌఖ్యాలకు, సౌకర్యాల అమరికకు ప్రాధాన్యతనిస్తారు. జీవితభాగస్వామి సహకారం ఆశించినంత ఉంటుంది. ఉద్యోగ వ్యాపారాల్లో శ్రమకు తగిన ఫలితం లేదనిపిస్తుంది. ఉద్యోగంలో మార్పులకు అవకాశం ఉంది. అయితే మార్పు మంచికే దారి తీయవచ్చు. పిత్రార్జితాన్ని స్థిరాస్తిగానో, ఇల్లుగానో మార్పు చేసే ప్రయత్నం జరగవచ్చు. రాబోయే ఆదాయాన్ని నమ్ముకొని ధైర్యంగా చేసే కొన్ని అప్పులు ఇబ్బందిగా అనిపిస్తాయి. పై అధికారుల వత్తిడి ఉంటుంది. పిల్లల చదువులు తృప్తిగానే కొనసాగుతాయి. వాహనాలపై ఖర్చులు చికాకుగా అనిపించవచ్చు. జీవిత భాగస్వామి ఆరోగ్యం కోసం కొన్ని ఖర్చులు ఉండవచ్చు. తల్లి ఆరోగ్యం శాంతినివ్వదు. అధిక లాభాలను ఆశిస్తూ సమాజ హితం కాని వ్యాపారాల్లో భాగస్వాములు అయ్యే అవకాశం ఉంది. ప్రతి పనినీ మందకొడిగా ప్రారంభించి, క్రమేపీ వేగాన్ని అందుకొని ముగిస్తారు. మీ మేలుకోరి మంచి సూచనలను ఇచ్చి సహకరించే పెద్దల్ని తిరస్కరించి ఇబ్బంది పడతారు. తర్వాత స్వీకరించి లాభపడతారు కూడా. సంవత్సరం మధ్యలో మంచి ధనాదాయాన్ని పొంది నిల్వలను సాధిస్తారు. పెట్టుబడులు, స్పెక్యులేషన్ కలిసి వస్తాయి. ఇతరుల భాగస్వామ్యంతో వ్యాపారాలు లాభాలను ఇచ్చినా, శ్రమ ఎక్కువవుతుంది.

స్త్రీలకు: కుటుంబ నిర్వహణ సౌకర్యవంతంగా ఉంటుంది. జీవితభాగస్వామి కోసం పడే శ్రమ శ్రమగా అనిపించదు. పిల్లలు వారి తెలివితేటలతో మిమ్మల్ని మెప్పిస్తారు. బంధువర్గంలో ఉపకారిగా పేరు వస్తుంది. వారి కోసం కొన్ని ఖర్చులు పెట్టవలసి రావచ్చు. నగలు, చీరలు కంటే గృహోపకరణాలకు ఖర్చులు పెంచుతారు.

విద్యార్థులకు: చదువులు బాగానే సాగుతాయి. మిత్రబృందంలో నాయకత్వం ఉంటుంది. మేధావులనే గుర్తింపు ఉంటుంది. ఉపాధ్యాయుల మన్ననలను అందుతారు. చదువుల్లో పోటీ తత్వం వల్ల కొందరు మిత్రులను దూరం చేసుకునే అవకాశం ఉంది. అక్కడ మీ ఉపకార బుద్ధితో వారి మనసులను జయించాల్సి ఉంటుంది. మొత్తమ్మీద ఈ రాశి వారు ఎక్కువ శ్రమకు, తక్కువ ఫలితాలకు సిద్ధమైతే సుఖంగా ఉండగలరు.

చైత్ర మాసం (03-29-2025 నుండి 04-27-2025 వరకు):- ఆరోగ్యం బాగుంటుంది. ధర్మకార్యాలకు ఖర్చులు చేసి సమాజంలో గుర్తింపు పొందుతారు. అనేక పనులు ఒకేసారి చేయవలసి వస్తుంది. క్రింది వ్యక్తులు ద్వారా లాభం పొందే అవకాశం. మేధావులుగా, సాహసవంతులుగా గుర్తింపు, ఆధ్యాత్మిక వికాసం పొందుతారు.

వైశాఖ మాసం (04-28-2025 నుండి 05-26-2025 వరకు):- మాటల్లో కాఠిన్యం పెరిగి ఇబ్బందుల్ని తెచ్చిపెడుతుంది. అధికారుల వల్ల ఆర్థిక లాభం. జీవితభాగస్వామితో ఆనందం. ఉద్యోగంలో మార్పుల గురించి భయం ఉండవచ్చు. కొన్ని పనులు సమయానికి చేయలేక ఇబ్బంది పడతారు. విదేశీయుల ద్వారా ఆదాయం వచ్చే అవకాశం.

జ్యేష్ఠ మాసం (05-27-2025 నుండి 06-25-2025 వరకు):- స్వయంగా క్రమశిక్షణతో, మంచి అలవాట్లతో ఆరోగ్యాన్ని ఎంత పరిరక్షించుకుంటున్నా, పని ఒత్తిడి ప్రభావం ఉంటుంది. పెట్టుబడులకు నిధులు వెచ్చిస్తూ, భయపడుతూ ఉంటారు. సమయానికి తినే అలవాటు చేసుకోవాలి. సౌకర్యాలను అమర్చుకొని, సుఖించే ప్రయత్నం చేస్తారు.

ఆషాడ మాసం (06-26-2025 నుండి 07-24-2025 వరకు):- ఉద్యోగరీత్యా ప్రయాణాలు పెరుగుతాయి. ఇంటి ఖర్చులకు వచ్చిన డబ్బు చాలదు. సైనికుడిలా పనిచేసి అనేక రకాల సంపాదనలు చేసినా, ఖర్చులు తగినట్లు ఉంటాయి. పనిలో ఒత్తిడి ఉన్నా, ఆదాయం ఉంటుంది. మంచి మాటలతో మిత్రులు ఏర్పడతారు. స్త్రీ మూలకమైన లాభం ఉంటుంది.

శ్రావణ మాసం (07-25-2025 నుండి 08-22-2025 వరకు):- వస్తువుల పట్ల జాగ్రత్త అవసరం. నెమ్మదితనంతో పని ప్రారంభించి, పైవారి ద్వారా ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఖర్చులు పెరుగుతాయి. ఎదుటివారి సానుభూతిని కోరుతారు. మంచి నాయకత్వ లక్షణంతో అనుచరుల సహకారంతో సుఖపడతారు. స్త్రీలకు నగలు, వస్త్రాలు కొనే అవకాశం.

భాద్రపద మాసం (08-23-2025 నుండి 09-21-2025 వరకు):- పనిలో శ్రమ ఉంటుంది. ధర్మబద్ధమైన ఆదాయంలో వృద్ధి. గతంలో పెట్టిన పెట్టుబడులు పెరిగి, భౌతికంగా చేతికి అందుతాయి. జీవితభాగస్వామితో సంతోషం. అసూయాపరులు పెరిగారని బాధపడతారు. భూ సంపాదనకు ఖర్చు చేసే అవకాశం. కొత్త విషయాల పై శ్రద్ధ లేక ఉద్యోగంలో ఇబ్బంది పడతారు.

ఆశ్వయుజ మాసము (09-22-2025 నుండి 10-21-2025 వరకు):- కొన్ని వృధా ప్రయాణాలు అనివార్యం కావచ్చు. సమయానికి ఆహారం తీసుకోరు. అనవసర తగాదాలకు ముందు ఉండడం మానాలి. ఇంట్లోని వ్యక్తుల వద్ద అలకలకు పోతే ఇబ్బంది మీకే. బద్ధకాన్ని తగ్గించుకొని పనిలో నిమగ్నం అవ్వాలి. ఆహార వ్యవహారాల్లో చపలత్వం తగ్గాలి.

కార్తీక మాసము (10-22-2025 నుండి 11-19-2025 వరకు):- చక్కని ధనదాయం. ఆశించిన దానికన్నా ఎక్కువ ధన సంపాదన. బయట గౌరవం పెరిగినా, ఇంట్లో పట్టించుకోకపోవడం అసంతృప్తిగా ఉంటుంది. ఖర్చులు పెరుగుతాయి. పెరిగిన ఖర్చులు ఇంట్లో తగాదాలకు కారణం అవుతాయి. అక్కర్లేని ఉద్యోగభయం ఉంటుంది.

మార్గశిర మాసము (11-20-2025 నుండి 12-19-2025 వరకు):- పెరిగిన ఆదాయం శారీరక శ్రమను మరింత పెంచుతుంది. కోరినవన్నీ సమకూర్చుకొని సుఖపడతారు. ఇష్టమైన పదార్థాలతో విందు భోజనాలు ఉంటాయి. ఆరోగ్యంగా ఆనందంగా ఉంటారు. ఊహించని లాభం. అందరూ మీకు అనుకూలంగా ఉంటారు.

పుష్య మాసము (12-20-2025 నుండి 01-18-2026 వరకు):- ధన లాభం ఉన్నా, మంచి వారు అనిపించుకోవడం కోసం అధిక శ్రమను ఒర్చుకోవాల్సి ఉంటుంది. కోపాన్ని ప్రయత్నపూర్వకంగా తగ్గించుకోవాలి. ఉద్యోగరీత్యా తొందరపాటు నిర్ణయాలు తగ్గించుకోవాలి. దుర్వార్తలకు కొంచెం అవకాశం లేకపోలేదు. సౌకర్యాలకు లోటు ఉండదు.

మాఘ మాసము (01-19-2026 నుండి 02-17-2026 వరకు):- కొన్ని అవమానాలను సహించవలసి రావచ్చు. అక్కర్లేని వ్యసనాలకు దూరంగా ఉండాలి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. బంధుమిత్రులను కలిసి సుఖించడం జరగవచ్చు. భూ సంపాదనా ప్రయత్నాలకు అవకాశం ఉంది. సంతానం సంతోషంగానే ఉండవచ్చు.

ఫాల్గుణ మాసం (02-18-2026 నుండి 03-18-2026 వరకు):- ఎప్పటినుండో చేసిన ప్రయత్నాలు ఫలించి అనేక ఆదాయాలు ఉంటాయి. పాత బాకీలు వసూలు అయ్యే అవకాశం. నూతన వస్తువులను కొంటారు. కొత్త బట్టలు అమరుతాయి. శక్తికి మించిన వస్తువులను ఆశించి ఇబ్బంది పడుతుంటారు కూడా. కొద్ది రోజులు ఇల్లు వదిలి ఉండవలసి రావచ్చు.

అదృష్ట సంఖ్య 5 — అనుకూల సంఖ్యలు 1, 3, 6, 9;
అదృష్ట వారం బుధ — అనుకూల వారములు ఆది, సోమ.

ఈ సంవత్సరం ఈరాశివారు శనికి తైలాభిషేకం, శివాభిషేకాలు, హనుమాన్ చాలీసా, సుందరకాండ, చండీ పారాయణలు, దుర్గా స్తుతి, సుబ్రహ్మణ్య ఆరాధన చేయడం మంచిది.

ఆదాయము - 5; వ్యయము - 5 | **కర్కాటక రాశి** | రాజపూజ్యము - 5; అవమానము – 2

(పునర్వసు 4వ పా., పుష్యమి 4పా., ఆశ్రేష 4పా. లో పుట్టినవారు, జన్మ నక్షత్రం తెలియకపోతే హి, హు, హె, హొ, డా, డీ, డు, డే, డో అక్షరాలతో మొదలయ్యే పేరు కలవారు, లేదా జూన్ 21 – జులై 21 తేదీల మధ్య జన్మించిన వారు)

ఈ రాశివారు సాధారణంగా శారీరకంగా బలవంతులై, నైపుణ్యంగా వ్యవహరిస్తూ మంచి స్నేహితులై ఉంటారు. ఇతరుల వల్ల ఉపకారాన్ని ప్రేమపూర్వకంగా పొందుతారు. ఆదేశించినట్లు కనపడని మాట తీరుతో ఆకట్టుకుని జనాన్ని చుట్టూ తిప్పుకుంటారు.

ఈ సంవత్సరం వీరికి గురుడు పదకొండింట తామ్రమూర్తిగా ఉంటూ, మే 14, 2025 నుండి 12ఇంట రజితమూర్తిగాను, అక్టోబర్ 18, 2025 నుండి రాశి యందు రజితమూర్తిగానే ఉంటూ డిసెంబర్ 5, 2025 నుండి 12ఇంట స్వర్ణమూర్తిగా ఉంటాడు. శని సంవత్సరమంతా తొమ్మిదింట రజితమూర్తిగా ఉంటాడు. రాహువు 9ఇంట, కేతువు మూడింట స్వర్ణమూర్తులుగా ఆరంభించి, మే 18, 2025 నుండి రాహువు, ఎనిమిదింట, కేతువు మూడింట తామ్రమూర్తులుగా ఉంటారు.

మూర్తిమత్వంతో ముఖ్య గ్రహాలు బాగుండడం, స్థానవశాత్తు కూడా ఎక్కువ భాగం బాగుండడంతో ఈ రాశి వారికి ఈ సంవత్సరం ప్రోత్సాహకరంగానే ఉంటుంది. ధర్మబద్ధమైన మంచిలాభాలతో సంవత్సరాన్ని ప్రారంభించే అవకాశం ఉంది. నూతన గృహయోగం ఉండవచ్చు. స్థలాలను కొనడం లాభదాయకం కాకపోయినా, అనివార్యం కావచ్చు. అయినవారి స్థిరాస్తులు ఖర్చులతో కలిసి రావచ్చు. నూతన విద్యలను అభ్యసించే ప్రయత్నం చేసి సాధిస్తారు. కొత్త కోర్సులను చేసి అలసిపోతారు. ఆరోగ్యం బాగానే ఉంటుంది. అనేకరకాల ఆదాయం ఉండవచ్చు. ఖర్చులు పెరగటం వల్ల మిగులు పెద్దగా ఉండకపోవచ్చు. మీ మెతకదనాన్ని ఉపయోగించుకునేవారు పెరుగుతారు. మంచితనం మంచిదే కానీ, జాగ్రత్త కూడా అవసరం. అనవసర హామీలు ఉండకపోవడం మంచిది. ప్రతి పనినీ మందకొడిగా ప్రారంభిస్తారు. జీవితభాగస్వామి సహకారం క్రమేపీ బాగుంటుంది. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటే మోసపోకుండా ఉంటారు. ధార్మిక సంస్థల్లో నాయకత్వం లభించవచ్చు. ధర్మబద్ధంగా మీ పదవికి న్యాయం చేస్తారు కూడా. దానధర్మాలకై ఖర్చులు పెరగవచ్చు. పిత్రార్జితాన్ని ఖర్చు చేయాల్సి రావచ్చు కనీసం రూపాంతరం చెందించడానికైనా ప్రయత్నిస్తారు. తండ్రి ఆరోగ్యం అంతంత మాత్రంగానే ఉంటుంది. కొంత సొమ్ము అన్యాయంగా దక్కవచ్చు. సోదర మూలకంగా ఖర్చులు ఉంటాయి. కొంత నష్టం ఉండవచ్చు, ఉద్యోగరీత్యా అనుచరుల కోసం పెట్టే ఖర్చులు లాభదాయకంగానే ఉంటాయి. చెవులకు వైద్య పరీక్షలు అవసరం కావచ్చు. జీవితభాగస్వామి కొన్ని వృధా ఖర్చులు చేసి చికాకు పరుస్తారు.

స్త్రీలకు: సంసారం మీ గుప్పెట్లో ఉంటుంది. మంచితనంతో ఆధిపత్యాన్ని సాధిస్తారు. అందరూ మీ మాట వినేటట్లు చేసుకుంటారు. మీ ఆరోగ్యాన్ని మీరే పట్టించుకోరు. తీర్థయాత్రల పట్ల అభిలాష పెరుగుతుంది. పుట్టింటి ఆస్తి పిల్లలకు ఉపయోగకరం కావచ్చు. శుభకార్యాలు కలిసి వస్తాయి. కుటుంబసభ్యుల సౌకర్యాల కోసం తాపత్రయపడతారు.

విద్యార్థులకు: దీక్షగా విద్యను కొనసాగిస్తారు. మిత్ర బృందానికి సహకరిస్తారు కూడా. ప్రారంభంలో బద్ధకాన్ని తగ్గించుకుంటే ఇంకా మంచి ఫలితాలు వస్తాయి. తినే పదార్థాల విషయంలో నియంత్రణ అవసరం. జీర్ణశక్తి తగ్గే అవకాశం ఉంది. మీరు చూపే గురుభక్తికి మీ గురువులు ఆనందిస్తారు.

చైత్ర మాసం (03-29-2025 నుండి 04-27-2025 వరకు):- పుణ్యకార్యాలకు ధనాన్ని వెచ్చిస్తారు ఇంటి అభివృద్ధికి లేదా అలంకరణలకు ఖర్చు చేసే అవకాశం ఉంది. నిద్రలేమి. వస్తువులు వాడేటప్పుడు గాయాలు కాకుండా జాగ్రత్తపడాలి. ఉద్యోగరీత్యా సమర్థత పెరిగి పని పెరుగుతుంది. ప్రమోషనుకు అవకాశం ఉంది.

వైశాఖ మాసం (04-28-2025 నుండి 05-26-2025 వరకు):- మాట్లాడే విధానంతో ఇబ్బందులు. కంటి ఆపరేషన్‌కు అవకాశం ఉంది. పూర్వీకుల ఆస్తితో వృత్తిలో విజయాలు నమోదు చేసే అవకాశం. ఆదాయం పెరిగినా చేతిలో మిగలదు. కుటుంబ ఖర్చులు పెరిగే అవకాశం. కొత్త విద్యలకు అవకాశం, ఆధ్యాత్మిక వికాసం ఉంటాయి.

జ్యేష్ఠ మాసం (05-27-2025 నుండి 06-25-2025 వరకు):- అక్కర్లేని భయం వెంటాడుతుంది. అనేక రకాల ఖర్చులు పెరిగిపోతాయి. వృత్తిపరమైన ప్రయాణాలు, తద్వారా లాభాలు ఉండవచ్చు. పాత బాకీలు వసూలు కావచ్చు . చుట్టూ సౌకర్యాలు ఉన్నా అనుభవించే సమయం ఉండదు. సమయానికి తినరు.

ఆషాడ మాసం (06-26-2025 నుండి 07-24-2025 వరకు):- ఉద్యోగరీత్యా పశ్చిమానికి ప్రయాణం, తద్వారా లాభం. ఎదుటివారిని ఒప్పించే మీ మాట తీరు మంచి విజయాలను ఇస్తుంది. పనితీరులోవేగం పెరుగుతుంది. స్త్రీ మూలకమైన ధనలాభం ఉండవచ్చు. ఎవరూ మీకు ఎదురు చెప్పరు. పిల్లల్లో వికాసం బాగుంటుంది.

శ్రావణ మాసం (07-25-2025 నుండి 08-22-2025 వరకు):- ఆరోగ్య పరీక్షలకే ఖర్చులు ఉద్యోగంలో మార్పుల గురించి ఆలోచన మిమ్మల్ని అప్రమత్తం చేస్తుంది. కుటుంబంలోని స్త్రీల కోసం ఖర్చులు పెరుగుతాయి. అనుకోని ఆదాయాలకు అవకాశం. మీ మంచితనం మీకు ఇబ్బందిని కలుగజేస్తుంది. చివరకు మేలు చేస్తుంది కూడా.

భాద్రపద మాసం (08-23-2025 నుండి 09-21-2025 వరకు):- చక్కని ఆదాయం, న్యాయబద్ధమైన ధనాదాయం. చక్కటి పనితీరు, వేగవంతమైన నిర్ణయాలు. భూలబ్ధికి అవకాశం. జీవితభాగస్వామి ఆరోగ్యం కొంచెం ఇబ్బంది అనిపిస్తుంది. వృత్తిలో విపరీతమైన ఒత్తిడి. మాట తీరుతో అద్భుతాలు జరుగుతాయి.

ఆశ్వయుజ మాసం (09-22-2025 నుండి 10-21-2025 వరకు):- బహువిధమైన విద్యలకు అవకాశం. నూతన వ్యాపారాల్లో పెట్టుబడులకు అవకాశం. వృత్తిపరమైన ప్రోత్సాహం. అవార్డులు రివార్డులకు అర్హులు అవుతారు. ఆదాయం పెరిగినా నచ్చని ప్రమోషనుకు అవకాశం ఉంది. పిల్లల పెంకితనం చికాకుగా ఉంటుంది.

కార్తీక మాసము (10-22-2025 నుండి 11-19-2025 వరకు):- అద్భుతమైన ధనాదాయం. సత్యమైన వాక్కు. ఉద్యోగంలో మంచి గుర్తింపు, గౌరవం. మంచితనం మీకు శ్రీరామరక్ష. జీవితభాగస్వామి అనారోగ్యం బాధ పెట్టవచ్చు. పిల్లలు ఇబ్బందులు పడినా చివరికి వృద్ధి మార్గంలో ఉంటారు. గృహ సంబంధాల్లో వృత్తివ్యాపారాల్లో మెలకువ అవసరం.

మార్గశిర మాసము (11-20-2025 నుండి 12-19-2025 వరకు):- కుటుంబ సభ్యులతో ఆనందం, వారితో మీ ఆనందం వృద్ధి చెందుతాయి. మీ ప్రవర్తన ఎదుటివారిని ఆకట్టుకునేలా ఉంటుంది. కుటుంబంలోని స్త్రీల పనితీరుతో మీ ఎదుగుదల, వారి ఆదాయంలో అభివృద్ధి ఉంటాయి. విందు భోజనాలు కోరినవి కొనడం జరుగుతాయి.

పుష్య మాసము (12-20-2025 నుండి 01-18-2026 వరకు):- కోపం పెరిగి, తగాదాలను, నష్టాలను తెచ్చుకునే అవకాశం. పోరాడి సాధిస్తారు. ఎదుటివారు ఏమీ అనలేక సహకరిస్తారు. డబ్బుతో, అధికారంతో నెగ్గుకొని వస్తారు. సౌకర్యవంతమైన జీవితాన్ని అనుభవిస్తారు అనేకంటే, సాధిస్తారు అనటమే న్యాయం.

మాఘ మాసము (01-19-2026 నుండి 02-17-2026 వరకు):- నిందలు పడడం అది భరించలేక దురలవాట్లకు లోను కావడం జరగవచ్చు. అప్రమత్తంగా ఉండాలి, ఆరోగ్యమూ అంతంత మాత్రమే. కొన్ని రోజులు వేరే ఇంటిలో ఉండవలసి రావచ్చు. కొన్ని కష్టాలను అనుభవించినా బంధుమిత్రుల ఓదార్పు, సహకారం ఉంటాయి.

ఫాల్గుణ మాసం (02-18-2026 నుండి 03-18-2026 వరకు):- పరోపకారంతో నష్టపోయే అవకాశం. దీర్ఘకాలిక ప్రణాళికలు వేస్తారు. వృత్తిలో ఒత్తిడి, ఆరోగ్యం పట్ల భయం పెరుగుతాయి. పై అధికారుల సహకారం ఉంటుంది. అయితే అది సాధించడానికి మీరు పడిన శ్రమ చాలా ఎక్కువ. ఆధ్యాత్మికం సాధన పెంచి శాంతిని పొందుతారు.

అదృష్ట సంఖ్య 2 | అనుకూల సంఖ్యలు 1, 3, 6, 8, 9;
అదృష్ట వారం సోమ | అనుకూల వారములు ఆది, గురు, శుక్ర, మంగళ

ఈ రాశివారు ఈ సంవత్సరం చండీ పారాయణ, విష్ణు సహస్రనామాలు, అర్చన, సూర్యారాధన, లక్ష్మీ స్తోత్రం చేయడం మంచిది.

ఆదాయము - 8; వ్యయము - 14 | రాజపూజ్యము - 1; అవమానము – 5

# సింహ రాశి

(మఘ – 4 పా., పుబ్బ – 4పా., ఉత్తర - 1వ పా.,లో పుట్టినవారు, జన్మ నక్షత్రం తెలియకపోతే మా, మీ, మూ, మే, మో, టా, టీ, టు, టే, మౌ అనే అక్షరాలతో మొదలయ్యే పేరు కలవారు లేదా జులై 22 – ఆగస్ట్ 21 తేదీల మధ్య జన్మించిన వారు)

ఈ రాశివారు సాధారణంగా చక్కని రూపంతో, గంభీరంగా కనబడుతూ, ఉదారభావంతో ఉంటూ, అందరినీ ఆదరిస్తూ, వ్యవహారాల్లో విజయాలను సాధిస్తూ ఉంటారు. సహజ నాయకత్వ లక్షణంతో ఆదర్శంగా ఉంటూ జట్టును నడిపిస్తారు.

ఈ సంవత్సరంలో వీరికి గురుడు 10 ఇంట స్వర్ణమూర్తిగా రంభించి, మే 14, 2025 నుండి 11 ఇంట లోహమూర్తిగా, అక్టోబర్ 18, 2025 నుండి 12వ ఇంట స్వర్ణమూర్తిగాను, డిసెంబర్ 5, 2025 నుండి 11 ఇంట తామ్రమూర్తిగాను ఉంటాడు. శని సంవత్సరమంతా 8 ఇంట లోహమూర్తిగా ఉంటాడు. రాహువు ఎనిమిదింట, కేతువు రెండింట తామ్రమూర్తులుగా ఉంటూ, మే 18, 2025 నుండి రాహువు 7 ఇంట, కేతువు రాశియందు స్వర్ణమూర్తులుగా ఉంటారు.

మూర్తిమత్వంచే గ్రహాలు బాగున్నా, స్థానబలం సాధారణంగా ఉండడంతో, ఫలితాలు మిశ్రమంగా అనిపిస్తున్నాయి. ఎక్కువ మేర ఆశాజనకం కావచ్చు. ఉద్యోగరీత్యా గౌరవం దక్కినా ఖర్చులు పెరుగుతాయి. సంవత్సరం గడిచేకొద్ది లాభదాయకంగా ఉంటుంది. దక్కిన ప్రమోషన్‌కి ఆర్థికలాభం కొంతకాలం అనంతరం ఉంటుంది. రాజాస్థానాల్లో మంత్రిలా అధికారం మీది కాకపోయినా, అందరూ మీ మాట వింటారు. శ్రమకు తగిన ఫలితం ఉంటుంది. ఉద్యోగరీత్యా అవసరమై, అదనపు విజ్ఞానాన్ని సంపాదిస్తారు. కొన్ని పరీక్షల్లో ఉత్తీర్ణత కూడా సాధ్యం. సోదర సోదరీమణులకు మీవల్ల ఉపకారం జరుగుతుంది. సంతానం విద్యావకాశాల్లో వృద్ధిని సాధిస్తారు. జీవితభాగస్వామి సహకారం బాగుంటుంది. నూతన గృహ ప్రయత్నాలు ఫలించే అవకాశం ఉంది. జీర్ణ సంబంధ సమస్యలు కొన్ని ఉండవచ్చు. వృత్తిలో ఒత్తిడి పెరిగినా మంచికే దారితీస్తుంది. మీ మాటతీరులో హాస్యం పాలు పెరుగుతుంది. కొన్నిసార్లు అది కార్యసాధనకు ఉపయోగపడ్డా కొన్ని సార్లు అపార్థాలకు దారి తీయవచ్చు. సంతానం బద్ధకిస్తున్నారేమో అనిపిస్తుంది. మంచి పనికి అయినా ఋణాలు చేయవలసిన అవసరం రావచ్చు. మీ ఉపకారబుద్ధి, స్నేహశీలత, మంచి మిత్రుల్ని సంపాదించి పెడుతుంది. రావాల్సిన ఆదాయం వస్తుంది. ఎక్కువగా ఊహించుకుని అసంతృప్తికి లోనయ్యే అవకాశం ఉంది. కంటి పరీక్షలు అవసరం కావచ్చు. కుటుంబాన్ని పట్టించుకునే తీరిక లేక కొంత అస్తవ్యస్థతను ఎదుర్కొంటారు. మేథోపరమైన గుర్తింపు, ఆదాయం. గొప్పవారి ద్వారా గౌరవం దక్కుతుంది. శరీర ఆరోగ్యం పట్ల చింత, శ్రద్ధ పెరుగుతాయి. పెద్దల ద్వారా లబ్ధి చేకూరుతుంది. శత్రువులు మిత్రులుగా మారే అవకాశం. మొత్తమ్మీద మీ సామర్థ్యం మీకు గౌరవాన్ని, గుర్తింపును తెచ్చి పెడుతుంది. నాయకత్వాన్ని అందిస్తుంది.

స్త్రీలకు: గృహ నిర్వహణ సమర్థంగా ఉంటుంది. డబ్బుకి కటకట ఉన్నా సమయానికి అంది, సమయస్ఫూర్తితో సమస్య లేకుండా చేసుకుంటారు. భర్తను గౌరవిస్తూ, సేవిస్తూ, ప్రేమతో అనుకొన్నవి సాధించే ప్రయత్నం చేస్తారు. కొన్నిసార్లు సరిపెట్టుకుంటారు కూడా. ఇరుగుపొరుగులతో సామాజిక సంబంధాలు బాగుంటాయి. పిల్లలను వృద్ధిలోకి తేవడంలో మీ పాత్ర గణనీయం.

విద్యార్థులకు: విద్యాభివృద్ధి బాగుంటుంది. ఏ మేరకు అవసరమో ఆ మేరకు శ్రమపడి విజయాలను అందుతారు. సమయం వృధా చేయకపోవచ్చు. మిత్రులకు మేథోపరంగా సహకరిస్తూ, సహజ నాయకులుగా గుర్తింపును పొందుతారు. గురువుల ఆదరణ, మెప్పు కూడా ఉంటాయి.

చైత్ర మాసం (03-29-2025 నుండి 04-27-2025 వరకు):- ఉద్యోగరీత్యా గౌరవం గుర్తింపు ఉన్నప్పటికీ ఇంకా బాగుండాలంటూ హితబోధలు ఎక్కువవుతాయి. పెరుగుతాయి. అనుకోని ఆదాయం ఉంటుంది. జీవితభాగస్వామి సహకారం తగ్గుతుంది. ఆరోగ్యసమస్యలు ఉంటాయి. దురలవాట్లకు దూరంగా ఉండాలి.

వైశాఖ మాసం (04-28-2025 నుండి 05-26-2025 వరకు):- ఆరోగ్య సమస్యలు పెరగవచ్చు. వ్యక్తులపై అకారణ ద్వేషం పెంచుకోవద్దు. అధికారులకు అధికారుల సహకారం ఉంటుంది. ఆర్థికంగా ఫరవాలేదు మీ దైవభక్తి మీకున్న బలం. జీర్ణ సంబంధ, మధుమేహ సంబంధ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

జ్యేష్ఠ మాసం (05-27-2025 నుండి 06-25-2025 వరకు):- బద్ధకం పెరిగే అవకాశం ఉంది. పెరిగిన ఖర్చులు ఇంట్లో మాటకు మాట పెరగడానికి కారణం కావచ్చు. ఆదాయం ఉన్నా, అప్పులు అవసరం అవుతాయి. వృత్తిలో బహువిధ బాధ్యతలు. ప్రమోషన్‌కు అవకాశం. ఇంట్లోని వస్తువులు కొన్ని కొత్తవి అమర్చే అవకాశం. పిల్లల వృద్ధి బాగుంటుంది.

ఆషాఢ మాసం (06-26-2025 నుండి 07-24-2025 వరకు):- శారీరక సమస్యలు పెరిగినా లెక్క చేయకుండా ఎక్కువగా పనిచేస్తారు. ఎక్కువగా ఆలోచిస్తారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పెట్టుబడులు పెట్టే అవకాశం. జీవితభాగస్వామి ఆదాయంలో వృద్ధి ఉండవచ్చు. నూతన వస్త్రాలపై ఖర్చు చేసి, ఎక్కువ ఖర్చు అనుకొనే అవకాశం. చురుగ్గా ఉండే ప్రయత్నం చేస్తారు.

శ్రావణ మాసం (07-25-2025 నుండి 08-22-2025 వరకు):- అనవసరమైన ఖర్చులు చాలా పెరిగి సతమతమవుతారు. డబ్బు సమయానికి అందదు. అధికారులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. మీ మంచితనాన్ని వాడుకునే వారు పెరుగుతారు. పేరుప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆభరణాలు కొనే అవకాశం ఉంది. ఖర్చులు అదుపులో ఉండాలి.

భాద్రపద మాసం (08-23-2025 నుండి 09-21-2025 వరకు):- ప్రయాణాలు పెరుగుతాయి. ఉద్యోగ రీత్యా ప్రయాణాలు లాభదాయకం కావచ్చు. మోసపోతామేమో అన్న భయం పెరుగుతుంది. మాటల్లో కాఠిన్యాన్ని తగ్గించుకోవాలి. వస్తువులు పోగొట్టుకోకుండా జాగ్రత్తపడాలి. కుడి కంటికి పరీక్షలు లేదా ఆపరేషన్ అవసరం కావచ్చు. ఇంట్లో గందరగోళంగా ఉంటుంది.

ఆశ్వయుజ మాసము (09-22-2025 నుండి 10-21-2025 వరకు):- విజయవంతంగా వ్యవహారాలు నిర్వహిస్తారు. ఆదాయంలో పెరుగుదల. పెట్టుబడిలో లాభం. ఆరోగ్యపట్ల జాగ్రత్తలు పెరుగుతాయి. సందర్భోచితంగా మాట్లాడుతూ అందరినీ ఆకట్టుకుంటారు. శారీరక సౌఖ్యాన్నిచ్చే సౌకర్యాలకు ప్రాధాన్యతను ఇస్తారు. చురుగ్గా పనిచేసే వారిగా పేరొస్తుంది.

కార్తీక మాసము (10-22-2025 నుండి 11-19-2025 వరకు):- బహువిధాలుగా శ్రమపడి సంపాదిస్తారు. ఇంటిని కొనుగోలు చేయవచ్చు. మంచి ఆదాయంతో సంతోషంగా, కుటుంబమంతా ఆనందంగా గడిపే సమయం. పొరపాటు చేసినా అది మంచికి దారి తీయవచ్చు. నిల్వలు పెంచుకునే అవకాశం స్త్రీలతో వ్యవహరించేటప్పుడు కొంచెం జాగ్రత్తలు అవసరం.

మార్గశిర మాసము (11-20-2025 నుండి 12-19-2025 వరకు):- ఇంట్లోని వ్యక్తులతో వ్యవహారం కొంత అసౌకర్యంగా ఉంటుంది. చపలత్వంతో సమస్యలు. ప్రత్యర్థులపై పైచేయి. అభివృద్ధి సూచనలు. అధిక శ్రమ వలన కలిగిన అలసట. ఇంట్లోని వస్తువుల కొనుగోలు, పిల్లల చదువులకు ఖర్చులు పెరగవచ్చు. వారి వృద్ధి సంతోషకరం.

పుష్య మాసము (12-20-2025 నుండి 01-18-2026 వరకు):- కుటుంబ కలహాలు అసౌకర్యంగా ఉంటాయి. సమయానికి వినక ఇబ్బంది పడతారు. ఆర్థిక లాభం బాగుంటుంది. ఆరోగ్యం బాగుపడుతుంది. ఉద్యోగాల్లో మంచి పేరుకు అవకాశం. పిల్లలు అనేక రంగాల్లో రాణించే అవకాశం. అనేక మార్గాల ఆదాయం. కష్టపడి పనిచేసి గుర్తింపు తెచ్చుకుంటారు.

మాఘ మాసము (01-19-2026 నుండి 02-17-2026 వరకు):- మంచి సమయం. ఉద్యోగం, వ్యవహారం, ఐశ్వర్యం అన్ని రంగాల్లోనూ వృద్ధి. మంచి ధనసంపాదన. అసూయపరులు పెరిగే అవకాశం. విందులు, వినోదాలు, నూతన పరిచయాలు లాభదాయకంగా మారటం, శత్రువులు, మిత్రులు కావటం, మీ నాయకత్వాన్ని అందరూ ఆమోదించడం జరుగుతాయి.

ఫాల్గుణ మాసం (02-18-2026 నుండి 03-18-2026 వరకు):- ధనలాభమున్నా ఖర్చులు పెరగడం, అధికారంలో ఉన్నా ప్రభుత్వం నుండి ఒత్తిడి, సుఖం సౌకర్యం అందుబాటులో ఉన్నా అనుభవించే సమయం లేకపోవడం, జీవితభాగస్వామి అనుకూలత ఉన్నా సఫలం కాకపోవడం, దానితో డబ్బు సమృద్ధిగా ఉన్నా అప్పులు అవసరం అనిపించడం, పిల్లలు వృద్ధి మార్గంలో ఉన్నా ఖర్చులు పెంచారనిపించడం, ఇలా శుభాశుభ మిశ్రితంగా సాగుతుంది ఈమాసం.

అదృష్ట సంఖ్య 1 | అనుకూల సంఖ్యలు 2, 4, 5, 6, 9;
అదృష్ట వారం ఆది | అనుకూల వారములు శుక్ర, బుధ, మంగళ.

ఈ సంవత్సరం మీరు శనికి తైలాభిషేకం, హయగ్రీవ, దక్షిణామూర్తి స్తోత్రాలు, హనుమాన్ చాలీసా, సుందరకాండ, చండీ పారాయణలు, చేయడం మంచిది.

ఆదాయము - 11; వ్యయము - 5 **కన్య రాశి** రాజపూజ్యము - 4; అవమానము – 5

(ఉత్తర - 2, 3, 4 పా., హస్త - 4 పా., చిత్త - 1, 2 పా., పుట్టినవారు, నక్షత్రం తెలియకపోతే టో, పా, పి, పూ, షం, ణా, ఢ, పే, పో, మ్రు, ఫ, పౌ, స్పం, పౌ, క్షే అనే అక్షరాలతో మొదలయ్యే పేరు కలవారు, లేదా ఆగస్ట్ 22 – సెప్టెంబర్ 21 తేదీల మధ్య జన్మించిన వారు)

ఈ రాశివారు సహజమైన ఆలోచన శక్తితో శాస్త్ర పరిజ్ఞానం కలిగి ఉండి, పద్ధతిగా ధనలాభం పొందుతూ ఉంటారు. స్వగృహంలో సుఖించే అవకాశం ఎక్కువ. కొన్ని సార్లు అనుకోని లాభాలను పొందుతారు. ఆకర్షణీయమైన మాటతీరు ఉంటుంది.

ఈ సంవత్సరంలో వీరికి గురుడు 9ఇంట రజితమూర్తిగా ఉంటూనే, మే 14, 2025 నుండి 10 ఇంట తామ్రమూర్తిగా, అక్టోబర్ 18, 2025 నుండి 11 ఇంట లోహమూర్తియై, డిసెంబర్ 5, 2025 నుండి 10 ఇంట రజితమూర్తిగా ఉంటాడు. శని సంవత్సరమంతా 7 ఇంట తామ్రమూర్తిగా ఉంటాడు. రాహువు 7ఇంట, కేతువు రాశియందు రజితమూర్తులుగా ఆరంభించి, మే 18, 2025 నుండి రాహువు 6ఇంట, కేతువు 12ఇంట రజితమూర్తులుగా ఉంటారు.

ఈ సంవత్సరం వీరికి అత్యంత సౌకర్యవంతంగా ప్రారంభం అవుతుంది. కుటుంబపరంగా, సామాజికంగా, వృత్తిపరంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లోనూ మంచి ఆరంభం. సంవత్సరమంతా కొద్ది తగ్గుదలతో బాగానే సాగుతుంది కూడా. సంవత్సరారంభంలో అమితలాభంతో పాటు బహుముఖమైన ఒత్తిడి కూడా ఉంటుంది. విజయాలను ఆస్వాదించ లేనంత ఒత్తిడి. తీరికలేని పని విధానం. అది క్రమేపీ సంసారాన్ని పట్టించుకోడానికి కూడా తీరిక ఉండదన్నట్లు మారుతుంది. జీవితభాగస్వామితో ఒకే కప్పు కింద ఉన్నా ఎడబాటుగా అనిపిస్తుంది. మేధోపరమైన విద్యాపరమైన అభివృద్ధి వెలుగు-నీడ కలగలిసినట్లు హెచ్చుతగ్గులతో మిశ్రమంగా సాగుతుంది. చివరకు మంచి ఫలితాలతో ముగింపు ఉండవచ్చు. ఉద్యోగరీత్యా గౌరవ ప్రదంగా ఉంటుంది. ప్రమోషన్ ఆశించవచ్చు. హోదాపరంగానే కాక ఆర్థికంగానూ వృద్ధి ఉండవచ్చు. మీ మాటకు విలువ పెరుగుతుంది. ఉద్యోగరంగంలో మీ సలహాలను ఆశించవచ్చు. శారీరకంగా నలుగుతారు. తలకు మించిన పనులు నెత్తిన పెట్టుకొని శ్రమ పడతారు. జీర్ణశక్తిపై ప్రభావం కొంత ఉన్నా ఆరోగ్యం బాగానే ఉంటుంది. కొన్ని పనులు ఆటంకాల వల్ల పూర్తికాక, చికాకు అనిపిస్తుంది. అదే స్థానచలనానికి దారితీయకుండా మెల్కోనాలి. ధర్మబద్ధంగా పనిచేస్తూ ఫలితాలను పొందాలి. సంతానం యొక్క మేధోవృద్ధి సంతృప్తికరంగానే ఉంటుంది. పిత్రార్జితాన్ని పెంచే ప్రయత్నంలో జాగ్రత్త అవసరం. వాహనాల వాడకంలో జాగ్రత్తలు అవసరం. తల్లి ఆరోగ్యం కొంత ఆలోచింప చేయవచ్చు. బాగానే ఉండవచ్చు. పేరుప్రతిష్ఠలు పెరుగుతాయి. నూతన గృహ ప్రయత్నాలు ఫలించవచ్చు. ఖర్చుల వల్ల చికాకులను నిగ్రహించవలసి ఉంటుంది. పోటీలలో విజయాలు నమోదు చేయవచ్చు. మంచితనం పేరిట ఉపకారం చేస్తూ ఒత్తిడిని పెంచుకుంటారు. ఉద్యోగంలో ఉపకారం చేసిన వారిపట్ల నిగ్రహంతో వ్యవహరించాలి. భవిష్యత్తును గురించి జాగ్రత్తపడే సమయం.

స్త్రీలకు: బద్ధకంపాలు పెరిగే అవకాశం. జీవిత భాగస్వామిని దూరం ఉంచకుండా ప్రయత్నించాలి. పిత్రార్జితాన్ని కాపాడాలి. సంసారం మీ చెప్పుచేతల్లో ఉండటం ఆనందాన్నిస్తుంది. కొన్ని అనవసర చికాకులతో ఇబ్బంది పడే అవకాశం. సత్యం పేరిట సామాజిక సంబంధాలకు దూరం కాకూడదు. డబ్బు పెరుగుతుంది.

విద్యార్థులకు: ఒకేసారి 2,3 రకాల విద్యలకు ప్రయత్నించి విజయాలను అందుతారు. శ్రమ పడతారు. తగిన విజయం లభిస్తుంది. ప్రారంభం నెమ్మదిగా ఉన్నా అంతిమంగా విజయం వైపు సాగుతుంది. మిత్రబృందంలోని బద్ధకస్తులను, మేధావులను నైపుణ్యంగా వ్యవహారంతో మార్చుకోవాలి. అందరూ మీ మాట వింటారు. మీ సమయం వృధా కాకుండా చూసుకోవాలి.

చైత్ర మాసం (03-29-2025 నుండి 04-27-2025 వరకు):- భౌతికంగా, అసౌకర్యంగా ప్రారంభమవుతుంది. ఇంటా బయటా కోపం, చికాకు, తగాదాలు అనారోగ్యం ఇలా నడుస్తుంది. అందులో మేలు కలిగించే అంశం ధనం సమృద్ధిగా చేతిలో ఉండడం. సుఖప్రదమైన పనులు అప్రయత్నంగా చేసి లబ్ధి పొందడం జరుగుతుంది.

వైశాఖ మాసం (04-28-2025 నుండి 05-26-2025 వరకు):- కొన్ని చికాకులు తగ్గుతాయి. జీవితభాగస్వామిని చులకనగా, తీసేయకుండా సహకారం పొందగలిగేతే మంచి జరగవచ్చు. వృత్తిలో అపనిందలు, అవమానాలు ఎదురైతే తట్టుకొనవలసి వస్తుంది. ఇంటిపై ఆదాయం, స్థిరాస్తుల వృద్ధి ఉంటాయి. లాభాలను కష్టపడి ఆర్జిస్తారు. మాట పొదుపుగా ఉండాలి.

జ్యేష్ఠ మాసం (05-27-2025 నుండి 06-25-2025 వరకు):- వృత్తిలో ఒత్తిడి ఉంటుంది. నిజాయితీగా పనిచేసి గుర్తింపు పొందటంతో పాటు పనిని పెంచుకుంటారు. పరోపకారం పేరుతో పనిలో వెనకబడి ఒత్తిడికి లోనవుతారు. ఆరోగ్యసమస్యలతో, జీవిభాగస్వామి సహకారం తగినంత పొందలేరు. ఖర్చులు తగాదాలకు కారణమవుతాయి. అలసట ఉంటుంది.

ఆషాడ మాసం (06-26-2025 నుండి 07-24-2025 వరకు):- భూ సంపాదనకు ప్రయత్నించి నష్టపోవచ్చు. పనిముట్ల వాడకంలో జాగ్రత్తపడాలి. అనుకున్న పనులు సమయానికి కాక, కారణం మీ ఆలస్యమేనని గుర్తించి, నిస్సహాయంగా భరిస్తారు. మొత్తమ్మీద అన్నీ సాధించి పేరు పొందుతారు. డబ్బు, వ్యక్తిగత సౌకర్యం అందుబాటులోకి వస్తాయి. ఆరోగ్యం కూడా ఫర్వాలేదు.

శ్రావణ మాసం (07-25-2025 నుండి 08-22-2025 వరకు):- అధికారుల నుంచి ప్రశంసలు. అనవసరపు ఖర్చులు. చరాస్తుల్లో పెంపుదల. ఉద్యోగంలో మెతకదనం, ఆలస్యంగా ప్రారంభించడం, జీవిత భాగస్వామి సహకారం తీసుకోలేకపోవడం ఉంటుంది. మాటతీరు మంచిదై మిమ్మల్ని కాపాడుతూ వృద్ధిలోకి తీసుకొస్తోంది. ముగింపు బాగానే ఉంటుంది.

భాద్రపద మాసం (08-23-2025 నుండి 09-21-2025 వరకు):- తరచూ ప్రయాణాలు ఉంటాయి. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలి. పనులు పూర్తికాక చికాకులు పెంచుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది. సౌకర్యవంతమైన జీవితం, గౌరవప్రదంగా వ్యవహారాలు ఉంటాయి. మంచి పేరు, డబ్బు లభించే అవకాశం, నిద్ర తగ్గే అవకాశం. మొత్తం మీద బాగానే ఉంటుంది.

ఆశ్వయుజ మాసము (09-22-2025 నుండి 10-21-2025 వరకు):- ప్రయాణాల వల్ల అలసట. అనారోగ్యం, భర్తకంతో తగాదాలు. ఆర్థికంగా బాగానే ఉండడంతో అన్నీ సర్దుకుంటాయి. వస్తువులు పోగొట్టుకోకుండా ఉండాలి. పనిముట్ల వల్ల గాయాలు ఉండవచ్చు. మోసపోతాం అన్న భయం ఉంటుంది మాటల్లో కాఠిన్యం తగ్గాలి. నిజమైనా నిష్ఠూరం కనక, మౌనం మంచిది.

కార్తీక మాసము (10-22-2025 నుండి 11-19-2025 వరకు):- విజయవంతంగానే ఉండవచ్చు. బహువిధ ఆదాయం. ఊహించని బోనస్ లేదా అధికాదాయం. గృహపరమైన వృద్ధి. ఆరోగ్యంలో జాగ్రత్త అవసరం. ఖర్చు పెరిగినా ఆదాయం బాగుండడంతో సర్దుకుపోతారు. ఆధ్యాత్మిక పరమైన ఖర్చులు పెరిగే అవకాశం. నిజాయతీగా చేసిన పనికి గుర్తింపు ఉంటాయి.

మార్గశిర మాసము (11-20-2025 నుండి 12-19-2025 వరకు):- మీ మాటలో పెరిగిన లాలిత్యం లాభాలను తెచ్చిపెడుతుంది. మీలో పెరిగిన బహు విధాల కృషి గుర్తింపును, గౌరవాన్ని తెచ్చిపెడుతుంది. ఆదాయంలో వృద్ధి, ధార్మికమైన ఖర్చులు, పోటీదారులలో పైచేయి అన్నీ బాగానే ఉండవచ్చు. ఇంట్లో గడిపే సమయం తగ్గవచ్చు.

పుష్య మాసము (12-20-2025 నుండి 01-18-2026 వరకు):- శ్రమకు లోటు ఉండదు. చిన్న విషయాలకు ఇంట్లోని వ్యక్తులతో తగాదాలు. మీ చపలత్వంతో తెచ్చుకున్న సమస్యలు. బద్ధకం తగ్గించుకుంటే గౌరవం దక్కుతుంది. ప్రత్యర్థుల పట్ల భయం పెరుగుతుంది. ఆరోగ్యంపట్ల జాగ్రత్త పెరుగుతుంది. పనిలో ఒత్తిడి పెరుగుతుంది.

మాఘ మాసము (01-19-2026 నుండి 02-17-2026 వరకు):- ఖర్చులు పెరిగి కుటుంబ కలహాలకు కారణం కావచ్చు. సమయానికి తినక ఆరోగ్యం పాడు చేసుకునే అవకాశం. చేతికి డబ్బు అందక ఇబ్బంది. కొంత మేలు అనుకునేవి సమకూర్చుకొని, విందు వినోదాల్లో పాల్గొని, తృప్తికరంగా భోజనభాజనాదులు నిర్వహిస్తారు. దానాలు చేస్తారు.

ఫాల్గుణ మాసం (02-18-2026 నుండి 03-18-2026 వరకు):- చక్కని అభివృద్ధి, స్థిరచరాస్తుల పెంపు. ఆదాయంలో వృద్ధి. అందరూ మీకు అనుకూలంగా వ్యవహరించడం వల్ల ఆనందకరమైన జీవితం, సౌకర్యవంతమైన జీవితం. ధర్మబద్ధమైన ఆదాయం. జీవిత భాగస్వామితో సామరస్యంగా ఉంటూ మంచి జీవితాన్ని ఆస్వాదిస్తారు. ప్రశాంతంగా జీవితం సాగుతుంది.

అదృష్ట సంఖ్య 5 అనుకూల సంఖ్యలు 1, 3, 6, 8;

అదృష్టవారం బుధ అనుకూల వారములు సోమ, గురు, శుక్ర.

ఈ సంవత్సరం ఈరాశివారు శివాభిషేకాలు, నమకపారాయణలు, శనికి తైలాభిషేకం, హనుమాన్ సుబ్రహ్మణ్య స్తోత్రపారాయణం, విష్ణుసహస్రం, లక్ష్మీ స్తోత్రపారాయణం చేయడం మంచిది.

ఆదాయము -8; వ్యయము - 8 | **తుల రాశి** | రాజపూజ్యము - 7; అవమానము – 1

(చిత్త 3, 4 పా., స్వాతి 4పా., విశాఖ 1, 2, 3 పా.లో పుట్టినవారు, జన్మ నక్షత్రం తెలియకపోతే  రా, రి, రూ, రే, రో, తా, తీ, తూ, తే, ప్ర, బ్ర, భ్ర, ప్రే, స్ర, శ్రీ శ్ర, ద్రో, ద్రౌ, స్ర, హ్రౄ అనే అక్షరాలతో మొదలయ్యే పేరు కలవారు, లేదా సెప్టెంబర్ 22 – అక్టోబర్ 21 తేదీల మధ్య  జన్మించిన వారు)

ఈ రాశివారు సమమైన శరీరాకృతితో ఉంటారు. నిష్పక్షపాతంగా మాట్లాడుతుంటారు. సూటిగా హేతుబద్ధంగా విషయాన్ని ప్రతిపాదిస్తూ. సహేతుకమైన విమర్శ చేస్తుంటారు. చురుకుగా ఉంటూ, బద్ధకం లేకుండా పని చేసి, మంచి పేరు తెచ్చుకొనే స్వభావం కలవారు.

ఈ సంవత్సరంలో వీరికి గురుడు 8ఇంట  లోహమూర్తిగా ఉంటూ, మే 14, 2025 నుండి 9ఇంట రజితమూర్తిగా, అక్టోబర్ 18, 2025 నుండి 10ఇంట స్వర్ణమూర్తియై, డిసెంబర్ 5, 2025 నుండి 9 ఇంట లోహమూర్తి అవుతాడు. శని సంవత్సరమంతా 6 ఇంట స్వర్ణమూర్తిగా ఉంటాడు.  రాహువు 6ఇంట, కేతువు 12 ఇంట లోహమూర్తులుగా ఆరంభించి,  మే 18, 2025 నుండి రాహువు 5ఇంట, కేతువు 11ఇంట లోహమూర్తులుగానే ఉంటారు.

గ్రహబలాలు బాగానే ఉన్నాయి. సంవత్సర ప్రారంభంలో జీర్ణ సమస్యలు. మే నుండి గురుబలంచేత నూతన గృహ ప్రయత్నాలు ఫలిస్తాయి. పిత్రార్జితం వృద్ధిలోకి వస్తుంది. ఉద్యోగరీత్యా ఆదాయం పెరుగుతుంది. ఆరోగ్యమూ బాగుంటుంది. చివరి నాలుగు నెలలు అధిక శ్రమ, అనవసర తగాదాలు రావచ్చు. శని బలం అద్భుతంగా ఉంది. సర్వత్రా విజయం. ప్రత్యర్థులపై పైచేయి. పోటీలలో విజయాలు. అనుకున్నవి అనుకున్నట్లు అన్నీ సాధిస్తారు. ఎదురులేదు అన్నట్లుగా సాగుతుంది. పనులు ఆలస్యంగా ప్రారంభించడం తగ్గిస్తే ఇంకా అద్భుతాలు జరుగుతాయి. కొన్ని అనవసర ఖర్చులు ఉండవచ్చు. ముఖ్యంగా యంత్రాలు, పనిముట్లు, వాహనం, రిపేర్లు వంటివి రావొచ్చు. ఆదాయం సమృద్ధిగా ఉండడంతో ఖర్చులు లెక్క చెయ్యరు. అనుచరులకు, క్రింది స్థాయి వారికి ఎక్కువ ఖర్చు పెడతారు. నూతన విద్యలు ఉత్సాహంగా మొదలుపెట్టి, మధ్యలో బద్ధకించి, మొత్తానికి పూర్తి చేస్తారు. అనుకోని ఆదాయం ఆనందాన్నిస్తుంది. దానధర్మాలకు ఖర్చులు చేస్తారు. ఆధ్యాత్మిక సంస్థలలో గౌరవం, పదవీయోగం, కుటుంబపరమైన వృద్ధి, స్థిరాస్తుల వృద్ధి. బంగారాన్ని కొనే అవకాశం. మీ మాటల నైపుణ్యంతో, నిజాయితీతో కూడిన ప్రవర్తనతో అందరినీ ఆకట్టుకుంటారు. ఉద్యోగ వ్యవహారాల్లో రాజుకు ప్రధానమంత్రిలా వ్యవహరిస్తూ అధికారిగా లేకున్నా, అధికారాన్ని చెలాయించే అవకాశం ఉంటుంది. ఆధ్యాత్మిక విహార యాత్రలకు అవకాశం. పిత్రార్జితం పెరుగుతుంది. సంవత్సర ప్రారంభం మినహా సంతానం మేధోపరంగా వృద్ధి చెంది ఆనందాన్నిస్తారు. చెవులకు పరీక్షలో, వైద్యమో అవసరం కావచ్చు. పిల్లల్లో తెలివితేటలతో పాటు పెంకితనమూ పెరుగుతుంది. అలవాట్లకు ఆకర్షితులయ్యే అవకాశం ఉంది.

స్త్రీలకు: కుటుంబ నిర్వహణ బాగుంటుంది. న్యాయమైన, అవసరమైన ఖర్చులు పెరుగుతాయి. మీ మాట ఇంట్లోని వారంతా పాటిస్తారు. ప్రేమతో చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుంటారు. ఇంట్లోకి వస్తువులు సమకూర్చడం ద్వారా మీకే కాక అందరికీ సదుపాయాలు అమర్చుతారు. మీ సంపాదన ఇంటి అభివృద్ధికి దోహదం అయ్యే అవకాశం ఉంది.

విద్యార్థులకు: కారణాలు వెతుక్కుని బద్ధకించకుండా ఉంటే, మంచి ప్రగతి. స్నేహితుల పట్ల ఆకర్షితులై చదువును నిర్లక్ష్యం చేయవద్దు. సంవత్సరం మధ్యలో మంచి అభివృద్ధిని కనబరిచినా చివరిలో మళ్లీ అతివిశ్వాసం బద్ధకించే అవకాశం ఉంది. కాపాడే గురువులు, పెద్దలు ఉండటం అదృష్టం.

చైత్ర మాసం (03-29-2025 నుండి 04-27-2025 వరకు):- మంచిగా ప్రారంభమవుతుంది. జీతంలో పెరుగుదల. మీ నాయకత్వం బలపడి అందరూ మీ మాటలను వినటం, స్థిరాస్తిలో పెంపు, ఆర్థికంగా అభివృద్ధి, ఆరోగ్యం మొదలైనవి ఉంటాయి. నూతన అవకాశాలు వెతుక్కుంటారు. పోటీలలో ఆత్మవిశ్వాసం లోపించవచ్చు.

వైశాఖ మాసం (04-28-2025 నుండి 05-26-2025 వరకు):- మీ మంచితనం వృధాగా మారుతుంది. ఆటంకాలు ఎదురైనా చురుగ్గా ఉండాలని ప్రయత్నిస్తారు. సాంసారిక జీవితంలో కొన్ని కష్టనష్టాలు కలిగినా భార్యాభర్తల అనుకూలత వల్ల అధిగమిస్తారు. సౌఖ్యంగా ఉండేందుకు ప్రయత్నించి సఫలమవుతారు. ధన లోపం ఉంటుంది. జీవితభాగస్వామి సహకారం అవసరమైనంత మేరకు లభిస్తుంది.

జ్యేష్ఠ మాసం (05-27-2025 నుండి 06-25-2025 వరకు):- ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పెరుగుతాయి. వృత్తిలో ప్రోత్సాహం లభిస్తుంది. స్థిరాస్తిని అమర్చుకునే ప్రయత్నం చేస్తారు. కొన్ని ఆటంకాల అనంతరం సాధించవచ్చు. ఆదాయంలో వృద్ధి ఉంటుంది. అనుకోని ధననష్టానికి కొంత ఆస్కారం ఉంది. అయినవాళ్లు అసూయపడవచ్చు. గంభీరంగా ఉండాలి.

ఆషాఢ మాసం (06-26-2025 నుండి 07-24-2025 వరకు):- ఆదాయం పెరుగుతుంది.  భూ సంపాదనకు అవకాశం. చేయని పొరపాటుకు మాట్లాడే అవకాశం. జీవితభాగస్వామితో సౌఖ్యం ఎక్కువగా ఊహించుకుని భంగపడతారు. దానికి కారణం మీరే కావడం కొసమెరుపు. శారీరకంగా ఇబ్బందులు పడ్డప్పటికీ, అనేక లాభాలతో అన్నీ మర్చిపోతారు.

శ్రావణ మాసం (07-25-2025 నుండి 08-22-2025 వరకు):- అన్నిరంగాల్లోనూ విజయం. ఆదాయాభివృద్ధి. బంధుమిత్రులను కలిసి విందువినోదాల్లో పాల్గొనే అవకాశం. వృత్తిలో మీ తొందరపాటుతనం వల్ల కొన్ని అవమానాలను భరించవలసి రావచ్చు. తొందరపాటు కూడా మీకు పరోపకారబుద్ధి ఎక్కువై కావచ్చు. బాధనిపించింది పెంచినా, చివరకు సుఖం దక్కవచ్చు.

భాద్రపద మాసం (08-23-2025 నుండి 09-21-2025 వరకు):- చెడు అలవాట్లకు కొంచెం వృధా ఖర్చు కావచ్చు. స్థిరాస్తి అమ్మకం అనివార్యమై, నష్టాన్ని మూటగట్టువచ్చు. అయినా ఆదాయం బాగుండడంతో లెక్క చేయరు. మీ ప్రత్యర్థుల ముందు తగ్గి ఉండాల్సి వస్తోంది. చివరకు తన లాభంతో కూడిన ముగింపు సంతోషంగా ఉంటుంది. కోపం కొంచెం తగ్గాలి.

ఆశ్వయుజ మాసము (09-22-2025 నుండి 10-21-2025 వరకు):- ఒంట్లో వేడి చేసి నిద్ర తగ్గడం, కళ్ల మంటలు వంటివి ఉండవచ్చు. ఖర్చులు పెరిగి కలత చెందుతారు. ఉద్యోగమూ, స్థలమో మారాల్సి వస్తుందేమో అన్న భయం వెంటాడుతుంది. గాయాలు కాకుండా జాగ్రత్త పడాలి. అనుకున్న వస్తువులు సమకూరి సుఖించే ప్రయత్నం చేస్తారు. మంచి పేరు వస్తుంది. మీ సమర్థతకు గుర్తింపు వస్తుంది. అనేక రకాల ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడతారు.

కార్తీక మాసము (10-22-2025 నుండి 11-19-2025 వరకు):- అత్యవసర ప్రయాణాలవల్ల నిద్రాహారాలు సమయానికి ఉండక ఆరోగ్యం పాడయ్యే అవకాశం. బద్ధకించే స్వభావం వల్ల తగవులు తెచ్చుకుంటారు. అయితే దబాయించి నెగ్గుకు వస్తారు. స్త్రీలకై పెట్టిన ఖర్చులు కొన్ని వృధా అనిపిస్తాయి. ఆర్థిక లాభం ఉండడంతో ఖర్చులు కష్టం అనిపించవు.

మార్గశిర మాసము (11-20-2025 నుండి 12-19-2025 వరకు):- సౌకర్యాలకు ప్రాధాన్యతనిచ్చి సుఖిస్తారు. జీవితభాగస్వామి సహకారం, బహువిధ ఆదాయాలు సంతోషాన్నిస్తాయి. దురలవాట్లకు దూరంగా ఉంటే అన్నీ శుభాలే సుఖాలే. అవసరం మేరకు కఠినంగా, మృదువుగా మారే మీ మాటతీరు మీకే ఆశ్చర్యం అనిపిస్తుంది.

పుష్య మాసము (12-20-2025 నుండి 01-18-2026 వరకు):- చక్కని మాటతీరుతో నెగ్గుకొస్తారు. ఆర్థిక ఆదాయంలో వృద్ధి, సుఖసంతోషాలతో కూడిన జీవితం. జీవిత భాగస్వామితో విందులు, వినోదాలు, ఆనందం. ఆరోగ్యం బాగున్నా అలసట ఎక్కువగా అనిపిస్తుంది. సుఖము లాభము పెరిగి అజాగ్రత్తతో కొన్ని పాడు చేసుకుంటారు.

మాఘ మాసము (01-19-2026 నుండి 02-17-2026 వరకు):- మిశ్రమంగా ఉంటూ, రచ్చ గెలిచి ఇంట ఓడుతారు. ఇంట్లో వ్యక్తుల మాటలు, తీరు బాధపెడతాయి. మీ చపలబుద్ధి, అక్కర్లేని సరదాలపై ఆసక్తి ఇంట్లో వాళ్లకు చికాకు కలిగిస్తాయి. వృత్తిలో పోటీదారులు తగ్గి ఉంటారు. గౌరవం, సన్మానం దక్కి గుర్తింపపడతారు.

ఫాల్గుణ మాసం (02-18-2026 నుండి 03-18-2026 వరకు):- మీ అతి వల్ల ఇంట్లో వారంతా వ్యతిరేకమనిపిస్తారు. సమయానికి తినక ఇబ్బంది పడతారు. ఖర్చులు పెరిగినా, జ్ఞాన సంపాదనకు కనుక ఉపయోగకరమై, మంచినే చేకూరుస్తాయి. మీ విజయాలు అయిన వారికి దగ్గర చేర్చి ఆనందించేలా ఉంటాయి. విందు వినోదాలతో ఉంటారు. ప్రత్యర్థుల పట్ల అప్రమత్తంగా ఉంటారు.

అదృష్ట సంఖ్య 6 | అనుకూల సంఖ్యలు 1, 4, 5, 8;
అదృష్ట వారం శుక్ర | అనుకూల వారములు ఆది, సోమ, శని.

ఈ సంవత్సరం ఈ రాశివారు శ్రీరామునికి అభిషేక, అర్చనలు, నమక పారాయణం లలితా సహస్రం, అరుణపారాయణ, ఆదిత్యహృదయం చండీ హోమం వంటివి చేస్తే మంచిది.

ఆదాయము - 14; వ్యయము - 14

# వృశ్చిక రాశి

రాజపూజ్యము - 3; అవమానము – 1

(విశాఖ 4వ పా., అనూరాధ 4 పా., జ్యేష్ట 4పా., లో పుట్టినవారు, జన్మ నక్షత్రం తెలియకపోతే తో, నా, నీ, నూ, నే, నో, యా, యూ, యి, న్ను, స్నే, త్ర్యం అనే అక్షరాలతో మొదలయ్యే పేరు కలవారు, లేదా అక్టోబర్ 22 – నవంబర్ 21 తేదీల మధ్య జన్మించిన వారు)

ఈ రాశి వారు చూడడానికి కఠినంగా అనిపిస్తారు. నిజం మాట్లాడే స్వభావం. ఆరోగ్యం సామాన్యంగానే ఉంటుంది. తమ సుఖం మానుకొని పరోపకారం చేసే స్వభావం. అలుపు లేకుండా పనిచేయాలని తపన. శరీరం సహకరించకపోయినా పనిని వదలరు.

ఈ సంవత్సరంలో వీరికి గురుడు 7ఇంట తామ్రమూర్తిగా ఆరంభించి, మే 14, 2025 నుండి 8ఇంట స్వర్ణమూర్తిగా, అక్టోబర్ 18, 2025 నుండి 9 ఇంట తామ్రమూర్తియై, డిసెంబర్ 5, 2025 నుండి 8ఇంట తామ్రమూర్తిగానే ఉంటాడు. శని సంవత్సరమంతా 5 ఇంట రజితమూర్తిగా ఉంటాడు. రాహువు 5ఇంట, కేతువు 11ఇంట తామ్రమూర్తులుగా ఆరంభించి, మే 18, 2025 నుండి రాహువు 4ఇంట, కేతువు 10ఇంట రజితమూర్తులుగా ఉంటారు.

సంవత్సరం ప్రారంభం నుండి జీవితభాగస్వామి సహకారం, ఆరోగ్యం బాగుంటాయి. మధ్యలో కొంత జీర్ణ సమస్యలు ఉన్నా,ఆర్థిక అభివృద్ధి ఉంటుంది. ఉన్న స్థిరచరాస్తులు చెరపకుండా నూతన భూ, గృహ క్రయవిక్రయాలకు ప్రయత్నిస్తారు. ధన నిల్వలు పెరగటం, బంగారం కొనడంతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. వైద్యరంగం, మందులు, మత్తు పదార్థాల వ్యాపారాలు వారికి లాభాలు ఉండవచ్చు. లాభాల కంటే, టర్నోవర్ పెరుగుతుంది. అసూయాగ్రస్తులు పెరిగినట్లు అనిపించి మానసికంగా స్థిమితాన్ని కోల్పోతారు. దైవం పట్ల నిర్లక్ష్యానికి అవకాశం. విద్యా విజ్ఞానాదుల పట్ల ఆసక్తి తగ్గుతుంది. పిల్లల ప్రవర్తన ఆనందాన్ని ఇవ్వదు. జీవితభాగస్వామి చేసే ఖర్చులు న్యాయమే అయినా అనవసరం అనిపించి చికాకు పడతారు. ఆదాయం బాగుండి, సామాజిక కార్యక్రమాలకు, గృహ నిర్మాణ అభివృద్ధులకు ఖర్చులు పెంచే అవకాశం ఉంది. తల్లి ఆరోగ్యం కొంచెం కంగారు పెట్టినా, స్థిరంగానే ఉంటుంది. ఒత్తిడితో పనులు చేసుకుంటున్నా, జీవితభాగస్వామి మీకు సహకరించటం లేదు అనిపిస్తుంది. క్రిందివారి శ్రమతో మీకు కలిగే ఆర్థిక లాభాలు సంతోషంగానే అనిపిస్తాయి. కొంత అన్యాయార్జితం మీకే అనిపించినా కిమ్మనకుండా అనుభవిస్తారు. మీ మాటల్లో సత్యం, హాస్యం పెరుగుతాయి. ఆ మాట తీరు నిజమైనా, మంచిదే అయినా కొన్నిసార్లు వికటించి, మీకు, ఎదుటివారికి కూడా అసౌకర్యంగా మారవచ్చు. వైద్యం అక్కర్లేని కంటి పరీక్షలు అవసరం కావచ్చు. వయోవృద్ధుల ద్వారా వృత్తిలో వృద్ధి ఉండవచ్చు. స్నేహితులు వారి గొడవలో వారు పడి మీకు వచ్చే ఇబ్బందుల్ని పట్టించుకోరు. వారిని కృతఘ్నులుగా భావించే అవకాశం ఉంది. వృత్తిని న్యాయంగా చేస్తూ గౌరవాన్ని, ఆర్థిక లాభాన్ని పొందుతారు.

స్త్రీలకు: మీ మాటలోని నిజాయితీ, సత్యం ఎదుటి వారికి కటువుగా అనిపించవచ్చు. అయితే మీ ఆర్థిక ప్రణాళికలు మంచివై, కుటుంబానికి సహకరిస్తాయి. ఉద్యోగస్తులైతే మీరు ఇంటా బయట ఎక్కువ శ్రమ పడవలసి వచ్చి, ఒత్తిడికి లోనవుతారు. మీ పిల్లలు చేయి దాటినట్లు అనిపిస్తుంది. ఓ కంట గమనించుకోవడం మంచిది.

విద్యార్థులకు: ఎక్కువ కష్టపడితేనే ఫలితాలు ఉంటాయి. మీ బద్ధకానికి, నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించుకోకుండా జాగ్రత్త పడండి. అంతో ఇంతో అదృష్టం మీ మంచిని కోరే పెద్దలు మీకు ఉండడం. మంచి సలహాలను విని అమలు పరచాల్సింది మీరే. మేధస్సు మంచిదే. అతి విశ్వాసం వద్దు.

చైత్ర మాసం (03-29-2025 నుండి 04-27-2025 వరకు):- గౌరవప్రదమైన జీవితం, అనుకున్న పనులు పద్ధతిగా సాధించే నైపుణ్యం, కొంత అనారోగ్య భయం, వేరేచోట నివసించవలసి రావడం, ఖర్చులు పెరగడం, తొందరపాటు మాటల వల్ల తగాదాలు రావడం, సమయానికి వినలేక పోవడం, చేతిలో డబ్బుకు కటకట ఉండవచ్చు.

వైశాఖ మాసం (04-28-2025 నుండి 05-26-2025 వరకు):- పని సామర్థ్యంలో లోటుండదు. చేసిన పని తాలూకు ఫలితాలు మంచిగా వచ్చి ఉపయోగకరమవుతాయి. నిల్వలు పెరుగుతాయి. తృప్తికరమైన ఇంటి భోజనం, కోరిన వస్తువులు కొనుక్కుని ఆనందించడం జరుగుతుంది.

జ్యేష్ఠ మాసం (05-27-2025 నుండి 06-25-2025 వరకు):- ఆయురారోగ్యాల పట్ల ఆలోచనలు పెరుగుతాయి. వైద్య పరీక్షలు అవసరం కావచ్చు. ధన లాభం ఉన్నా, పెరిగిన ఖర్చులు ఆందోళనకు కారణం అవుతాయి. కష్టాలను తట్టుకొని పనిచేయవలసి ఉంటుంది. ప్రత్యర్థులు పెరుగుతారు. మనసులో స్థిమితం కోల్పోవడం జరగవచ్చు.

ఆషాడ మాసం (06-26-2025 నుండి 07-24-2025 వరకు):- వ్యాధి బాధలు, అయిన వాళ్ళతో నిష్ఠురాలు పడటం అవమానాన్ని భరించవలసి రావటం చేస్తున్న ఉద్యోగం పట్ల ప్రేమను పెంచుకోకపోతే పనిలో నాణ్యత తగ్గి మాటలు పడతారు.

శ్రావణ మాసం (07-25-2025 నుండి 08-22-2025 వరకు):- ఉద్యోగం పట్ల శ్రద్ధ అవసరం. పొంచి ఉన్న శత్రువులు ఇబ్బంది పెడతారు. మానసికంగా బలహీనపడి, శారీరకంగానూ కష్టపడి ఆశించిన స్థాయి ఫలితాలు రాక, ఇబ్బంది పడతారు. జీవితభాగస్వామి సహకారాన్ని అందుకోలేక కూడా ఇబ్బంది పడతారు.

భాద్రపద మాసం (08-23-2025 నుండి 09-21-2025 వరకు):- ఆరోగ్యాన్ని సాధిస్తారు. కష్టాలకు తట్టుకునే నిలబడి లాభాలను ఆర్జిస్తారు. అసూయపరులు పెరుగుతారు కూడా. కోరిన వస్తువులను సమకూర్చుకుంటారు. నూతన వస్తువులు, వస్త్రాలు కొంటారు. పిల్లల నెమ్మదితనం కొంచెం ఇబ్బందికరమవుతుంది మొత్తం మీద నెట్టుకొస్తారు.

ఆశ్వయుజ మాసము (09-22-2025 నుండి 10-21-2025 వరకు):- వృధా ఖర్చులు, వాటివల్ల ఇంట్లోని వ్యక్తుల మధ్య అభిప్రాయ భేదాలు ఉంటాయి. కానీ అమితమైన ఆదాయం జీవితభాగస్వామితో సౌఖ్యం, సౌకర్యం, సహకారం, ధనాదాయం, మంచి పేరు తెచ్చుకోవడం, ఆరోగ్యంగా, ఆనందంగా జీవించగలడం సాధ్యం. పెట్టుబడుల వల్ల లాభాలు ఉంటాయి.

కార్తీక మాసము (10-22-2025 నుండి 11-19-2025 వరకు):- అనేకరకాల ఖర్చులు ఒక్కసారిగా వచ్చి పడతాయి. కార్యాలయం మార్పు లేదా ఉద్యోగంలో భాగంగా ప్రయాణాలు ఉండవచ్చు. చిన్న విషయాలకు ప్రతిస్పందించడం, కోపం తెచ్చుకోవడం వంటి వాటి వల్ల నష్టపోతారు. స్థిరాస్తిని అమ్మే ఆలోచనలు చేస్తారు. ఎక్కువ సొమ్మును వెచ్చించి నగలు, వస్త్రాలు కొంటారు.

మార్గశిర మాసము (11-20-2025 నుండి 12-19-2025 వరకు):- ప్రయాణాల వల్ల నష్టాలు, ఆరోగ్య సమస్యలు రావచ్చు. నష్టాల అనంతరం, లాభాలను అర్జించి సంతోషిస్తారు. అగ్నికి, ఆయుధాలకు దూరంగా ఉండాలి. పని ప్రారంభించడానికి బద్ధకించి, మాటలు పడి, మానసికంగా తట్టుకోవడానికి పూజలు పెంచుతారు.

పుష్య మాసము (12-20-2025 నుండి 01-18-2026 వరకు):- మందత్వం ఉన్నా, అనివార్యంగా, అవసరం కొద్దీ పనిచేసి, ఫలితాలు సాధిస్తారు. బహువిధ ఆదాయాలను పొందుతారు. విజయాలను సాధించి, పై అధికారుల ప్రశంసలను పొందుతారు. అనారోగ్యాన్ని కనబడనీయక ఉత్సాహం పెంచుకొని పనిచేస్తారు. ఖర్చులు ఉంటాయి.

మాఘ మాసము (01-19-2026 నుండి 02-17-2026 వరకు):- అద్భుతమైన ప్రగతి, మంచి పనితీరు, బహుముఖ ప్రతిభతో విజృంభించి పని చేస్తారు. జీవితభాగస్వామితో సౌఖ్యం, ఇంటా బయట విజయం, మంచి ధన లాభం, సుఖప్రదమైన జీవితం. కొత్త భూ గృహ సంబంధ సంపాదనకై ప్రయత్నించి సాధించవచ్చు. శ్రమతో సాధిస్తారు.

ఫాల్గుణ మాసం (02-18-2026 నుండి 03-18-2026 వరకు):- శారీరక సౌఖ్యాలకు, ఆహారానికి ప్రాధాన్యమిచ్చి, వాటిని అనుభవిస్తూ ముఖ్యమైన పనులను వాయిదా వేసి, సాధించలేక పోతారు. బద్ధకాన్ని గుర్తు చేసిన కుటుంబసభ్యులను ఆదరించకపోగా, కోపం తెచ్చుకొని తగాదాకు సిద్ధమవుతారు. చివరకు గ్రహించి పరుగులు పెడతారు.

అదృష్ట సంఖ్య 9

అదృష్ట వారం మంగళ

అనుకూల సంఖ్యలు 1, 2, 3, 7, 8;

అనుకూల వారములు ఆది, సోమ, గురు.

ఈ రాశి వారు ఈ సంవత్సరం విష్ణు సహస్రనామం, సుబ్రహ్మణ్య అభిషేక అర్చనలు, శివాభిషేక, లలితాసహస్ర, చండీ హోమాదులు చేసి సత్ఫలితాలను పొందగలరు.

ఆదాయము - 2; వ్యయము - 8 | రాజపూజ్యము - 6; అవమానము – 1

# ధనూరాశి

(మూల 4పా., పూ.షాఢ 4 పా., ఉ.షాఢ 1వ పా.లో పుట్టినవారు, జన్మ నక్షత్రం తెలియకపోతే యే, యో, బా, బి, బు, ధా, భా, ఢ, భే, శ్యా, చ్య, జ్యో, భీ, భా, బ్రై, భా, ధూ, ధ్వ, ధ్యా, ధృ అనే అక్షరాలతో మొదలయ్యే పేరు కలవారు, లేదా నవంబర్ 22 – డిసెంబర్ 21 తేదీల మధ్య జన్మించిన వారు)

ఈ రాశివారు దృఢమైన శరీరాన్ని కలిగి ఉండి, విలాసవంతమైన జీవితాన్ని గడుపుతారు. వ్యవహార దక్షతతో ఆదాయంలో వృద్ధిని సాధిస్తూ ఉంటారు. హాస్యంగా మాట్లాడే స్వభావంతో ఆకట్టుకుంటూ, పదిమందిచే పని చేయిస్తూ ఉంటారు.

ఈ సంవత్సరం ఈ రాశివారికి గురుడు 6ఇంట రజితమూర్తిగా ఆరంభించి, మే 14, 2025 నుండి 7ఇంట లోహమూర్తియై, అక్టోబర్ 18, 2025 నుండి 8ఇంట రజితమూర్తిగా ఉంటూ, డిసెంబర్ 5, 2025 నుండి 7ఇంట స్వర్ణమూర్తి అవుతాడు. శని సంవత్సరమంతా 4ఇంట లోహమూర్తిగా ఉంటాడు. రాహువు 4ఇంట, కేతువు 10ఇంట స్వర్ణమూర్తులుగా ఆరంభించి, మే 18, 2025 నుండి రాహువు 3ఇంట, కేతువు 9ఇంట రజితమూర్తులుగా ఉంటారు.

సంవత్సర ప్రారంభం ఆశాజనకంగా ఉండకపోయినా, మధ్యలో చాలా బాగుంటుంది. సంవత్సరం చివర్లో మళ్ళీ ఓ మాదిరిగా నడుస్తుంది. వస్తువులు జాగ్రత్తగా కాపాడుకోవాలి. క్రమేపీ ఇంటా బయటా గౌరవం పెరుగుతుంది. మీ మంచితనాన్ని మెతకదనంగా భావించి ఉపయోగించుకునేవారు పెరగవచ్చు. అయినా గౌరవిస్తూ మిమ్మల్ని ఆదరించి మీ పనులకు సహకరిస్తారు. ముఖ్యంగా జీవితభాగస్వామి సహకారంతో మంచి విజయాలను అందుతారు. మీరు బద్ధకించినా, అదుపుతప్పినా న్యాయమార్గంలో ఉంచుతూ కంటికి రెప్పలా మిమ్మల్ని కాచుకునే భార్య దొరకడం మీ అదృష్టం. మంచి లాభాలను ఆర్జిస్తారు. ఒక్కొక్కసారి ఆహారం తీసుకునే సమయం కూడా లేకుండా శ్రమ పడతారు, సుఖ పడతారు కూడా. కొన్ని దుర్వార్తలు చెవిన పడవచ్చు. అలసట ఉన్నప్పుడు ప్రయాణాలు తగ్గించుకోవాలి. ప్రయాణాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఆరోగ్యం కొంచెం మందగించవచ్చు. వృత్తిపరమైన మార్పులు ఇబ్బందిగా అనిపించినా మంచికే దారి తీస్తాయి.

ప్రత్యర్థులపై పరోక్ష విజయాలతో ముందుకు వెళ్తారు. ముఖ్యంగా కాళ్లకు గాయాలు కాకుండా జాగ్రత్తపడాలి. సులువుగా అరిగే పదార్థాలను తినాలి. జీర్ణశక్తి మందగించినా ఆకలి అనిపిస్తుంది. తల్లి ఆరోగ్యం కొంత ఆందోళన కలిగించవచ్చు. జీవితభాగస్వామి పేరుతో చేసే నిర్మాణాలు కలిసి వస్తాయి. సంతానం స్వశక్తితో వృద్ధిలోకి రావడం సంతోషాన్ని ఇస్తుంది. వారి స్నేహితులు మంచివారు కావడం, అందరూ కష్టపడే తత్వంతో ఉండడం మీరు గమనిస్తారు. స్వగృహాన్ని ఆస్వాదిస్తారు. బంగారు వస్తువులు సమకూర్చుకొనే అవకాశం ఉంది. తెలివైన వారుగా పేరు గడిస్తారు. కొంచెం ఒళ్ళు చేసే అవకాశం లేకపోలేదు. వ్యాయామాదులతో జాగ్రత్త పడతారు కూడా.

స్త్రీలకు: జీవిత భాగస్వామి చక్కగా సహకరిస్తారు. ఎప్పటినుంచో మీరు పడిన జాగ్రత్త మీ కుటుంబాభివృద్ధికి పునాదిగామారుతుంది. పిల్లలు అదుపాజ్ఞలలో ఉంటూ, స్వయంకృషితో వృద్ధిలోకి వస్తారు. సామాజిక సంబంధాలు బాగుంటాయి. మీ పని తీరుతో అసూయపడే వారు ఉంటారు ఉద్యోగ ప్రాప్తి ద్వారా కుటుంబానికి దూరంగా ఉన్నా పరిస్థితి మీ చేతుల్లోనే.

విద్యార్థులకు: ఎంతో శ్రమపడి చదివినా, సమయానికి గుర్తు రాక ఇబ్బందులు పడతారు. ఉత్తీర్ణత ఉంటుంది. వాహనాల వల్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాలి. తిండి మీద యావ తగ్గితే మంచిది. గురువులపై తిరస్కార భావం మంచిది కాదు. వారు మీ పట్ల ప్రేమగానే ఉండడం మీ అదృష్టం. వృధా కాలయాపన తగ్గాలి.

చైత్ర మాసం (03-29-2025 నుండి 04-27-2025 వరకు):- కొంచెం బద్ధకంగా ప్రారంభమైనా పనులు అవుతాయి. శారీరకంగా నలుగుతారు. కోపం, తెలియని దుఃఖం మనసును ఆవరిస్తాయి. ఇంటా బయట కూడా చికాకులు పెరుగుతాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. సుఖప్రదమైన అంటే సౌకర్యములతో కూడిన జీవితం ఉంటుంది.

వైశాఖ మాసం (04-28-2025 నుండి 05-26-2025 వరకు):- ఇంట్లోని వారితో చిన్నపాటి తగాదాలు ఉంటాయి. వస్తువులను జాగ్రత్తగా కాపాడుకోవాలి. శారీరకమైన ఇబ్బందులు ముఖ్యంగా పాదాలు, కాళ్లు అరుగుదలకు సంబంధించిన సమస్యలు తగు మాత్రంగా కొన్నాళ్లు ఉంటాయి. గౌరవం పెరుగుతుంది. పోటీదారులు వెనకడుగేస్తారు. ఇంటికి దూరంగా ఉండవలసి రావచ్చు.

జ్యేష్ఠ మాసం (05-27-2025 నుండి 06-25-2025 వరకు):- మీ వృద్ధిలో జీవితభాగస్వామి పాత్ర స్పష్టంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల అక్కర్లేని భయం పెంచుకుంటారు. కొంచెం శ్రమ ఎక్కువ. కష్టపడి పనిచేసి మంచి పేరు తెచ్చుకుంటారు. వృత్తిలో ప్రమోషన్ కు అవకాశం ఉంది. ఆర్థికంగానూ, హోదా పరంగాను కూడా అభివృద్ధి ఉండవచ్చు.

ఆషాడ మాసం (06-26-2025 నుండి 07-24-2025 వరకు):- ఇంట్లో సమస్యలు ఉన్నా, వృత్తిలో చక్కగా రాణిస్తారు. పై వారి మన్నలను, అభినందనలను అందుకుంటారు. అవార్డులు, ఇంక్రిమెంట్లు రావచ్చు. శారీరక ఇబ్బందులను దాచిపెట్టి మరీ ఆరోగ్యవంతులుగా ఉండే ప్రయత్నం చేస్తారు. చెడు వార్త చెవిన పడవచ్చు. అయినా స్థిరంగానే ఉంటారు.

శ్రావణ మాసం (07-25-2025 నుండి 08-22-2025 వరకు):- ఎవరో చేసిన పొరపాటు మీ బాధ్యతగా మారి ఇబ్బంది పడతారు. దురలవాట్లు ఉన్న వారిని దూరంగా ఉంచండి. కంటి పంటి పరీక్షలు అవసరం కావచ్చు. మీతో విభేదించేవారు బలవంతులుగా మారటాన్ని గమనిస్తారు. అయితే మీ పనితీరు మీ గుర్తింపుకు దోహదపడుతుంది.

భాద్రపద మాసం (08-23-2025 నుండి 09-21-2025 వరకు):- గౌరవప్రదంగా నడుస్తుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త పెరుగుతుంది. బంధుమిత్రులతో, విందువినోదాలతో కాలక్షేపం చేయగలరు. ధన లాభం అవసరం మేరకు ఉన్నప్పటికీ, డబ్బుకి ఇబ్బంది అనిపిస్తుంది. శారీరక సమస్యలు ఉన్నా, సౌకర్యవంతమైన జీవితానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగం పట్ల ఆసక్తి తగ్గుతుంది.

ఆశ్వయుజ మాసము (09-22-2025 నుండి 10-21-2025 వరకు):- ఉద్యోగరీత్యా ప్రమోషన్ కు, జీతం పెరుగుదలకు అవకాశం. ఆరోగ్యం బాగానే ఉంటుంది. చిన్న చిన్న పొరపాట్లకు మాటలు పడవలసిన అవసరం ఏర్పడవచ్చు. నూతన వాహన ప్రాప్తికి అవకాశం. ఆదాయాన్ని ఆభరణాల కొనుగోలుకు వెచ్చించవచ్చు. వృత్తిలో మీ ప్రత్యేకత కనబడి గౌరవం పెరుగుతుంది.

కార్తీక మాసము (10-22-2025 నుండి 11-19-2025 వరకు):- ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పెరుగుతాయి. ప్రత్యర్థుల వల్ల హాని జరగకుండా జాగ్రత్త పడాలి. ఆర్థికంగా కొంత నష్టం ఉండవచ్చు. పెరిగిన లాభం ముందు నష్టం అనిపించదు. జీవితభాగస్వామితో సౌకర్యవంతమైన జీవితం, సమాజంలో మీ పట్ల గౌరవం పెరుగుతాయి. గొప్ప వారిగా గుర్తింపు. సత్కారాల ప్రాప్తి.

మార్గశిర మాసము (11-20-2025 నుండి 12-19-2025 వరకు):- వృధా ఖర్చులు చాలా పెరుగుతాయి. మానసికంగా కుంగుతారు. ఉద్యోగంలో ఒత్తిడి పెరుగుతుంది. అయితే తొందరగా ప్రతిస్పందించే మీ స్వభావం మిమ్మల్ని చురుకైన వారుగా అందరూ గుర్తించేలా చేస్తుంది. మీరు చేసిన కొన్ని దానధర్మాలు మీకు మంచి పేరుకు కారణమవుతాయి. ఖర్చులు పెరిగినా, సుఖకరమైన మాసంగానే చెప్పవచ్చు.

పుష్య మాసము (12-20-2025 నుండి 01-18-2026 వరకు):- గాయాలు కాకుండా జాగ్రత్తపడాలి. ప్రయాణాలు, తద్వారా లాభాలు ఉంటాయి. ఊహించిన దాని కంటే లాభదాయకంగా ఉంటుంది.అయితే ఖర్చుల వల్ల ఇబ్బందులు పెరుగుతాయి. పెట్టుబడుల్లో నష్టాల వల్ల ఇంట్లోని వ్యక్తులతో అభిప్రాయ భేదాలు ఉంటాయి. విజయాల పాలే ఎక్కువ.

మాఘ మాసము (01-19-2026 నుండి 02-17-2026 వరకు):- ఆదాయ మార్గాలు పెరిగినట్లు కనపడతాయి. ఖర్చులు పెరుగుతాయి. ఇంట్లోని వ్యక్తుల ఆరోగ్యం కోసం ఖర్చులు ఉంటాయి. తల్లి ఆరోగ్యం ఆందోళనకరంగా అనిపించవచ్చు. పిల్లల మొండితనం అసహజంగా ఉంటుంది. మంచి అనిపించుకోవడం కోసం త్యాగాలకు సిద్ధపడతారు.

ఫాల్గుణ మాసం (02-18-2026 నుండి 03-18-2026 వరకు):- మితిమీరిన ఉత్సాహంతో మాట్లాడి తగాదాలు తెచ్చుకుంటారు. చక్కని ఆర్థిక లాభం. నూతన యంత్ర వాహన సమీకరణ జరగవచ్చు. అనేక రకాల పనులు ఒకేసారి చేసి మంచి పేరు తెచ్చుకుంటారు. స్థిరచరాస్తులను వృద్ధి చేసే ప్రయత్నం చేస్తారు. ప్రభుత్వం ద్వారా ఆదాయం పెరగవచ్చు. సమయానికి తగినంత బిజీగా గడుపుతారు. మంచిగానే సాగుతుంది.

అదృష్ట సంఖ్య 3 | అనుకూల సంఖ్యలు 2, 5, 7, 9;
అదృష్ట వారం గురు | అనుకూల వారములు ఆది, బుధ.

ఈ సంవత్సరం ఈరాశివారు దక్షిణామూర్తి, హయగ్రీవ స్తోత్రాలు శ్రీ వెంకటేశ్వర, శివ, సుబ్రహ్మణ్య అభిషేకాదులు చేయిస్తే ఇంకా మంచిది. తైలాభిషేకం కూడా అవసరం.

ఆదాయము - 5; వ్యయము - 2

## మకర రాశి

రాజపూజ్యము - 2; అవమానము - 4

(ఉత్తరాషాఢ 2, 3, 4పా., శ్రవణం 4పా., ధనిష్ఠ 1, 2 పా..లో పుట్టినవారు, జన్మ నక్షత్రం తెలియకపోతే భో, జా, ఇ, జూ, జె, జో, ఖ, గా, గి, ఖు, ఖై అనే అక్షరాలతో మొదలయ్యే పేరు కలవారు, లేదా డిసెంబర్ 22 – జనవరి 20 తేదీల మధ్య జన్మించిన వారు)

ఈ రాశివారు పరోపకారం కోసం ఖర్చు చేస్తూ సామాన్యమైన కుటుంబ జీవనాన్ని కొనసాగిస్తుంటారు. సేవా ప్రవృత్తి కలిగి సేవల ద్వారా మన్ననలు అందే ప్రయత్నం చేస్తుంటారు. వయసు పెరిగే కొద్దీ ఆరోగ్యం బాగు పడేవారుగా ఉంటారు.

ఈ సంవత్సరంలో వీరికి గురుడు 5ఇంట స్వర్ణమూర్తిగా ఉంటూ, మే 14, 2025 నుండి 6ఇంట స్వర్ణమూర్తిగా, అక్టోబర్ 18, 2025 నుండి 7ఇంట లోహమూర్తియై, డిసెంబర్ 5, 2025 నుండి 6ఇంట రజితమూర్తిగా అవుతాడు. శని సంవత్సరమంతా 3 ఇంట తామ్రమూర్తిగా ఉంటాడు. రాహువు 3ఇంట, కేతువు 9ఇంట రజితమూర్తులుగా ఆరంభించి, మే 18, 2025 నుండి రాహువు 2ఇంట, కేతువు 8ఇంట స్వర్ణమూర్తులుగా ఉంటారు.

ఈ సంవత్సరం ఈ రాశివారికి సంవత్సరం మధ్యలో కొద్ది కాలం మినహా మిగిలినదంతా పట్టిందల్లా బంగారమే అన్నట్లుంటుంది. ఏలినాటి శని అయిపోవడం. గురుబలం బాగుండడం. రాహు కేతువుల మూర్తిమత్వాలు అన్నీ కలిసి వచ్చేవే. స్థిరచరాస్తులు సమకూర్చుకునే సమయం. ఉద్యోగరీత్యా అభివృద్ధి, ఆర్థిక లాభంతో కూడిన ప్రమోషన్‌కి అవకాశం. మీ మాట వినేవారు పెరుగుతారు. అయితే మాట తీరులో కరుకుదనం తగ్గాలి. ఎదుటివారిని బాధపెట్టేలా మాట్లాడకూడదు. ఆశించని లాభం ఉండొచ్చు. కుడి కంటికి వైద్యం అవసరం కావచ్చు. పిత్రార్జితాన్ని వృద్ధి చేసే ప్రయత్నం ఫలిస్తుంది. ఉన్నదాన్ని మార్పులూ చేర్పులూ చేయడం కంటే అదనపు వృద్ధి మంచిదని గమనించి ప్రయత్నిస్తారు. మీ మంచి తనమే మిత్రుల్ని ఉపకారస్తులను పెంచుతుంది. జీవితభాగస్వామి సహకారం బాగుంటుంది. ధార్మికమైన వ్యయం పెరుగుతుంది. దానధర్మాలు చేస్తారు. మిత్రుల కోసం, క్రింది ఉద్యోగుల కోసం జరిగే అదనపు ఖర్చులను అదుపు చేయలేరు. ఇంటిలోనికి వస్తువులను అమర్చుకొని సౌకర్యంగా ఉండే ప్రయత్నం చేస్తారు. పెరిగిన ఖర్చులు తగాదాలకు కారణం కాకుండా జాగ్రత్తపడాలి. సమయానికి తినక ఇబ్బంది పడతారు. నిద్రాహారాలు మాని శ్రమపడుతూ పనిచేసి మంచి పేరు తెచ్చుకుంటారు. వృత్తిలో గౌరవం పెరుగుతుంది. పిల్లల్లో బద్ధకం కనబడుతుంది. తండ్రి ఆరోగ్యం ఆలోచనాత్మకం అవుతుంది. అవార్డులు, రివార్డులు ఆశించవచ్చు. కుటుంబంలోని వ్యక్తుల ఆరోగ్యానికై ఖర్చులు చేస్తారు. వారి అలవాట్లు ఆందోళన కలిగిస్తాయి. ఎన్నో ఏళ్లుగా పూర్తికాని పనులు ఒకటొకటీ పూర్తయ్యి సంతోషాన్నిస్తాయి. ముఖ్యంగా ఆర్థిక, ఆరోగ్య, ఉద్యోగ సమస్యలన్నీ తొలగిపోతాయి. సౌకర్యాలకు, సౌఖ్యానికి ప్రాధాన్యం ఇస్తారు. మొత్తం మీద ఏలినాటి శని పోతూ పోతూ చేసిన మేలు ఆనందదాయకం అవుతుంది.

స్త్రీలకు: వృథా ఖర్చులతో ఆరంభించి ఉపయోగపడే వస్తువులను కొనడం ద్వారా మంచి అనిపిస్తారు. కుటుంబాన్ని లాభదాయకంగా నడిపిస్తారు. బయటి వ్యక్తులతో సౌమ్యంగా ఉంటూ, ఇంట్లోని వ్యక్తులు వ్యక్తులతో మాటకు మాట పెంచుకుంటారు. మాట అదుపు అవసరం. మత్తు మందుల అవసరం రావచ్చు. క్రమీపీ అన్నీ చక్కబడి ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఇస్తాయి.

విద్యార్థులకు: విద్యాభివృద్ధి బాగుంటుంది. మంచి ప్రగతిని సాధిస్తారు. కొత్త విద్యలు నేర్చుకుంటారు. తోటి విద్యార్థులను హేళన చేయడంకూడదు. మంచి వారి స్నేహాన్ని వదులుకోకూడదు. అనుకున్నది సాధిస్తారు. ఉపాధ్యాయుల మన్ననలు పొందుతారు. భక్తి పెరుగుతుంది.

చైత్ర మాసం (03-29-2025 నుండి 04-27-2025 వరకు):- సరసమైన జీవితం, చక్కటి ఆరోగ్యం, పిల్లల అభివృద్ధి, మేధో వృద్ధి. ప్రత్యర్థులపై పైచేయి, బహుముఖ విస్తరణ అనేక పనులు ఏక కాలంలో చేయగలగడం, జీవితభాగస్వామి సహకారంతో అభివృద్ధి, మంచి ధన లాభం. భూ గృహ అభివృద్ధి. వృత్తిలోనూ శ్రమతో కూడిన అభివృద్ధి ఉంటాయి.

వైశాఖ మాసం (04-28-2025 నుండి 05-26-2025 వరకు):- ఆర్థికంగా మరింత అభివృద్ధి. కొంచెం కోపాన్ని అదుపులో ఉంచుకుంటే ఎదురొచ్చి సేవించే మనుషులు, సమకూరే సౌకర్యాలు, ఖర్చులు అక్కర్లేకుండానే భోగాలు ఉంటాయి. అతికిపోయి ఇంట్లోవారితో తగాదాలు, బద్ధకానికి పోయి ఫలితాలను తక్కువ చేసుకోవడం, చపలత్వం వల్ల కొన్ని చేజారడం జరుగుతాయి.

జ్యేష్ఠ మాసం (05-27-2025 నుండి 06-25-2025 వరకు):- పని చేసే విధానంలో కొంచెం నెమ్మదిగా ఆరంభించినా, జీవితభాగస్వామి సహకారం, హెచ్చరికలతో వేగంగా పని పూర్తి చేస్తారు. ఖర్చులు పెరుగుతాయి. కుటుంబంలోని వ్యక్తులతో మాటకు మాట పెరుగుతుంది. ఆధిపత్యం కోసం ప్రయత్నించి, చివరకు తగ్గి మంచి చేసుకుంటారు.

ఆషాఢ మాసం (06-26-2025 నుండి 07-24-2025 వరకు):- గౌరవం పెరుగుతుంది. ఉపయోగపడే విషయాలు అయినా ఖర్చులు పెరుగుతాయి. ప్రభుత్వాధికారుల వల్ల భయం ఉండొచ్చు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలి. వేరే చోట కొద్ది రోజులు ఉండవలసి రావచ్చు. మొత్తం మీద సుఖంగానే గడుస్తుంది.

శ్రావణ మాసం (07-25-2025 నుండి 08-22-2025 వరకు):- సంసార పరమైన కష్టాలు, నష్టాలు ఉంటాయి. ఇంట్లోని వ్యక్తులు తప్పిదాలకు మూల్యం చెల్లించాల్సి రావచ్చు. ధనాదాయానికి లోటు ఉండదు. అనవసర తగాదాలకు దూరంగా ఉండాలి. అనుకున్నది సాధిస్తారు. ఇష్టమైన పదార్థాలను ఏరికోరి భుజిస్తారు. సంతోషంగా ఉంటారు.

భాద్రపద మాసం (08-23-2025 నుండి 09-21-2025 వరకు):- చేయని తప్పులకు బాధ్యత వహించి మాటలు పడడం, అవమానమనిపించి నిస్సహాయులుగా బాధపడడం, ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడం జరగవచ్చు. దొంగల వల్ల భయం, ఆరోగ్యం పట్ల బెంగ, అనేసిన మాటలను తిరిగి తీసుకోలేక మథన పడడం ఉంటాయి.

ఆశ్వయుజ మాసము (09-22-2025 నుండి 10-21-2025 వరకు):- అనుకున్న పనులు సాధిస్తారు. కొంచెం కటువుగా మాట్లాడుతూ కార్యసాధనకై ప్రయత్నిస్తారు. నూతన వస్త్రాభరణాలుకొని. జీవిత భాగస్వామి అభిమానానికి ప్రయత్నిస్తారు. పనిలో కొంచెం ఒత్తిడి ఉన్నా అనేక పనులు ఏకకాలంలో చేస్తూ అందరి మన్ననలు పొందుతారు.

కార్తీక మాసము (10-22-2025 నుండి 11-19-2025 వరకు):- వృత్తిలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. ఎదుటివారి సహకారంతో మీరు గొప్పవారిగా గుర్తింపబడవచ్చు. ఉద్యోగం పట్ల ప్రేమను పెంచుకోకపోతే నష్టం. గొప్పలకు పోయి మాటలు పడే అవకాశం. ఆరోగ్యం బాగానే ఉంటుంది. ఖర్చులు పెరిగి చికాకులు కలుగవచ్చు. వృథా ఖర్చులు ఉంటాయి.

మార్గశిర మాసము (11-20-2025 నుండి 12-19-2025 వరకు):- అనుకోని లాభాలుంటాయి. జీవితభాగస్వామి సహకారంతో సంతోషం, ఆర్థిక స్థిరత్వం కలుగుతాయి. భూ సంపాదనపై దృష్టి ఏర్పడుతుంది. కొంత డబ్బు నష్టపోవచ్చు. లాభాల పాలే ఎక్కువ. మాటల్లో తొందర తగ్గాలి. ముఖ్యంగా ఇంట గెలిచి రచ్చ గెలవాలి. ఆచరణకంటే ఆలోచన ఎక్కువ ఉండాలి.

పుష్య మాసము (12-20-2025 నుండి 01-18-2026 వరకు):- మీ మంచితనం నెమ్మదితనం ఆలస్యంగానైనా మంచి ఫలితాలనిస్తాయి. ఖర్చులు విపరీతంగా పెరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు ఉంటాయి. ప్రమాదాలకు దూరంగా ఉండాలి. ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకుని అత్యుత్సాహం వల్ల నష్టపోయే ప్రమాదం. పెట్టుబడి వల్ల లాభాలు వచ్చినా, ఖర్చులు ముందు ఆగవు.

మాఘ మాసము (01-19-2026 నుండి 02-17-2026 వరకు):- ప్రయాణాలు తొందర తొందరగా చేయవలసి రావడం, చిన్నపాటి గాయాలు, బద్ధకంతో ఇబ్బందులు తెచ్చుకోవడం జరగవచ్చు. మంచితనం వల్ల లాభాలు కలిగినా, మాట తీరుతో తగ్గించుకుంటారు. నిద్దర తగ్గే అవకాశం. కష్టపడి విజయాలు సాధిస్తారు. మీ పని మాని ఇతరుల పని చేసి ఇబ్బంది పడతారు.

ఫాల్గుణ మాసం (02-18-2026 నుండి 03-18-2026 వరకు):- ఆరోగ్య పరీక్షలకు, మందులకు ఖర్చులు పెరుగుతాయి. ఇతరుల చేతిలో మోసపోయే అవకాశం ఉంది. మంచివారనే పేరు మిగులుతుంది. సౌకర్యవంతమైన జీవితాన్ని అమర్చుకొని అనుభవిస్తారు. అనేక విధాల ఆదాయం. పాత బాకీలు వసూలుకావచ్చు.

అదృష్ట సంఖ్య 8
అనుకూల సంఖ్యలు 3, 4, 6, 9;
అదృష్ట వారం శని
అనుకూల వారములు సోమ, మంగళ, శుక్ర.

ఈ సంవత్సరం ఈరాశివారు లలితాసహస్ర పారాయణం, చండీ హోమం, సుబ్రహ్మణ్యారాధన, సూర్యారాధన, అరుణ పారాయణం, ఆదిత్య హృదయం మొదలైనవి చేస్తే మంచి మంచి ఫలితాలు పెరుగుతాయి.

ఆదాయము - 5; వ్యయము - 2 | రాజపూజ్యము - 5; అవమానము - 4

## కుంభ రాశి

(ధనిష్ఠ 3, 4పా., శతభిషం 4పా., పూర్వాభాద్ర 1, 2, 3పా.లో పుట్టినవారు, జన్మ నక్షత్రం తెలియకపోతే గూ, గే, గో, సా, సీ, సూ, సే, సో, దా, గౌ, సౌం, ద్రై, ద్రా, ధ్వ, ద్యు అనే అక్షరాలతో మొదలయ్యే పేరు కలవారు, లేదా జనవరి 21 – ఫిబ్రవరి 19 మధ్య జన్మించిన వారు)

ఈ రాశివారు సహజంగా జ్ఞానాసక్తితో, ఆధ్యాత్మిక విషయాలపై అవగాహనతో ఉంటారు. చక్కటి కార్యాచరణతో సుఖాన్ని అనుభవిస్తుంటారు. మంచి చెప్తూ, తాము చేసే స్వభావం కలిగి ఉంటారు. నిజాయితిలో సేవాభావంతో ఉంటారు.

ఈ సంవత్సరంలో వీరికి గురుడు 4ఇంట లోహమూర్తిగా ఉంటూ, మే 14, 2025 నుండి 5ఇంట తామ్రమూర్తియై, అక్టోబర్ 18, 2025 నుండి 6 ఇంట తామ్రమూర్తిగా ఉంటూ, డిసెంబర్ 5, 2025 నుండి 5 ఇంట లోహమూర్తి అవుతాడు. శని సంవత్సరమంతా 2ఇంట రజితమూర్తిగా ఉంటాడు. రాహువు 2ఇంట, కేతువు 8ఇంట లోహమూర్తులుగా ఆరంభించి, మే 18, 2025 నుండి రాహువు రాశియందు, కేతువు 7ఇంట లోహమూర్తులుగానే ఉంటారు.

ఏలినాటి శని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. మూర్తిమత్వమూ బాగాలేదు. సంవత్సరం మధ్యలో కొంత గురుబలం కాపు కాసినా, మొత్తం మీద జాగ్రత్తగా ఉండే సమయం. శనికి సొంత రాశి కావడం, తన మిత్ర క్షేత్రంలోనే ఉండటం కొంత ఊరట. అయినా ఖర్చులు పెరుగుతాయి. ఆదాయానికి కటకట. మాటతీరుతో కొన్ని సమస్యలు తప్పవు. కంటి సంబంధ అనారోగ్యాలు ఉండవచ్చు. పిల్లలు పెంకితనం విసుగు అనిపిస్తుంది. మీ నిస్సహాయతకు మీరే జాలిపడతారు. మంచి మాట అన్నా చెడు ఎదురుకావచ్చు. సమయానికి డబ్బు అందక ఇబ్బంది. జీర్ణ సంబంధ సమస్యలు, కాళ్లకు గాయాలు. అయితే కొంత ఆకస్మిక లాభాలు, ఇతరుల శ్రమ మీకు కలిసి రావడం జరగవచ్చు. పిల్లలు స్వతంత్ర ప్రవృత్తి చికాకు అనిపించినా చివరికి మేలుగానే మారుతుంది. వాళ్ళు మేధావులుగానే గుర్తింపబడటం సంతోషాన్నిస్తుంది. సంవత్సరం మధ్యలో ఆదాయం పెరిగి అప్పులు తప్పుతాయి. ఇంటి అభివృద్ధి కోసం ఇంట్లోని వ్యక్తుల అభివృద్ధి కోసం ఎక్కువ శ్రమ పడతారు. ప్రయత్నపూర్వకంగా చురుకుదనం పెంచుకోవాలి. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. మంచి మిత్రులు ఉండడం మీ అదృష్టం. ఋణాలు చేయాల్సి రావచ్చు. పోటీదారుల వల్ల భయం ఉంటుంది. ఆచితూచి మాట్లాడడం అలవాటు చేసుకోండి. శారీరకంగా అలసిపోతారు. అయినా పని తప్పదు. నిరుత్సాహంగా అనిపించినా పని చేయక తప్పని పరిస్థితి. తల్లి ఆరోగ్యం కలవర పెడుతోంది. ఇంటి రిపేర్లకై అప్పులు చేయాల్సి వస్తుంది. ఇచ్చిన డబ్బు తిరిగి రాక సతమతమవుతారు. ఉద్యోగరీత్యా సంబంధాలు బాగానే ఉంటాయి. ఉపాధికి భయం లేదు. కానీ స్థానచలన భయం వెంటాడుతుంది. మార్పు ప్రస్తుతానికి కష్టమనిపించినా, చివరకు మేలుకే దారి తీస్తుంది. పిత్రార్జితం వృద్ధిలోకి వస్తుంది. అక్కరకు వస్తుంది. పెద్దల ఆశీస్సులు ఉంటాయి. ఆదాయ అవకాశాలు అనేకం అనిపిస్తాయి, కనిపిస్తాయి. కానీ క్రియకు వచ్చేసరికి ఫలితాలు ఉండకపోవచ్చు.

స్త్రీలకు: కుటుంబ నిర్వహణ సవాలుగా మారుతుంది. ఖర్చులను అదుపు చేయడం కష్టం అనిపిస్తుంది. అయితే శాశ్వత నిర్మాణాలకు అయ్యే ఖర్చులు భవిష్యత్తుకు ఉపయోగిస్తాయని గుర్తించి సంతోషిస్తారు. సతమతమవుతున్న భర్తకు మీ సహకారం అవసరమని గుర్తించి బాధ్యతగా ఉంటారు. పుట్టింటి సహకారం ఉంటుంది. మాట తొందర తగ్గాల్సి ఉంది. ప్రయాణాల్లో జాగ్రత్తలు అవసరం.

విద్యార్థులకు: శారీరకంగా బద్ధకంగా కదిలినా, మనసు, బుద్ధి చురుకుగా పనిచేయడంతో ఫలితాలను సాధించడంలో ఢోకా ఉండదు. మంచి మిత్రబృందం లభించడం అదృష్టం. అయితే అన్నిసార్లూ స్నేహితులను సరిగా ఉపయోగించుకోక నష్టపోతారు. తక్కువ మాట్లాడితే ఎక్కువ ప్రయోజనం పొందే అవకాశం ఉంది. గురువులు మీకు మేలుచేసే ప్రయత్నం చేస్తారు. అది గుర్తించకపోవడం మీకే నష్టం.

**చైత్ర మాసం** (03-29-2025 నుండి 04-27-2025 వరకు):- బద్ధకంగా మొదలవుతుంది. అనారోగ్యంగా అనిపించినా సౌకర్యాలు ముందు ఏదీ తూగదు. మంచి పేరు తెచ్చుకునే అవకాశం, ఖర్చులు పెరిగినా తగినంత సొమ్ము చేతిలో ఉంటుంది. ఆకలి తీరనట్లు ఉంటుంది. అవసరం లేని తగాదాలలో తరచూ తలదూరుస్తారు. హాస్యం వల్ల ఇబ్బంది.

**వైశాఖ మాసం** (04-28-2025 నుండి 05-26-2025 వరకు):- జీవిత భాగస్వామితో సంతోషకరమైన జీవితం. బహువిధాల ఆదాయం. ఎదుటివారిని తక్కువ చేసి మాట్లాడకూడదు. అందరూ మీకు అనుకూలంగా వ్యవహరిస్తారు. మంచి లాభాలను ఆర్జిస్తారు. గృహ సంబంధ ప్రయత్నాలు ఫలిస్తాయి. సౌకర్యాలు పెరిగి బద్ధకం పెరుగుతుంది.

**జ్యేష్ఠ మాసం** (05-27-2025 నుండి 06-25-2025 వరకు):- ఉద్యోగరీత్యా ఆదాయంలో వృద్ధి. ఇంట్లోని వ్యక్తుల సహకారం తగ్గి చికాకుగా అనిపిస్తుంది. చూసిందల్లా కావాలనిపిస్తుంది. బద్ధకించి చేజార్చుకుంటారు. కష్టనష్టాలు భరిస్తే, విషయం సాధిస్తారు. శారీరకంగా ఇబ్బంది అయినా. లెక్కచేయక అనుకున్న లాభాలు ఆర్జిస్తారు. ప్రత్యర్థులు తగ్గి ఉంటారు.

**ఆషాడ మాసం** (06-26-2025 నుండి 07-24-2025 వరకు):- అనవసర ప్రయాణాలు పెరిగి అలసట అనిపిస్తుంది. ఖర్చులు పెరిగి అభిప్రాయ భేదాలకు కారణమవుతాయి. అప్పులిచ్చిన వారు ఇబ్బంది పెట్టే అవకాశం. కోపాన్ని తగ్గించుకోవాలి. తగాదాలకు దూరంగా ఉండాలి. ఆర్థిక లాభం ఉంటుంది. అన్నీ పోగొట్టుకుంటున్నాని, నిస్పృహ చెందకుండా ఉండాలి.

**శ్రావణ మాసం** (07-25-2025 నుండి 08-22-2025 వరకు):- వృద్ధిదాయకమైన ఆదాయం. ఆరోగ్యం బాగుపడుతుంది. వ్యాపారాలలో పెట్టిన పెట్టుబడులు వృద్ధి అయ్యే సమయం. స్థిరాస్తిని పెంచే ప్రయత్నం చేస్తారు. నిష్కారణ కోపం వల్ల కొంత నష్టం. ఎప్పుడో చేసి మర్చిపోయిన అప్పు గుర్తొచ్చి కంగారు పడతారు.

**భాద్రపద మాసం** (08-23-2025 నుండి 09-21-2025 వరకు):- పెట్టుబడులు కలిసివస్తాయి. ఆభరణాలు కొనే అవకాశం ఉంది. స్వయంగా ఆర్థిక లోటుపాట్లను అనుభవించినా కుటుంబ సభ్యుల ఆనందం ముందు తేలిపోతుంది. ఆదాయంలో వృద్ధి. మత్తుమందుల పదార్థాల వాడకానికి దూరంగా ఉండాలి. తప్పనిసరి ప్రయాణాలు. వేరే చోట మకాం.

**ఆశ్వయుజ మాసము** (09-22-2025 నుండి 10-21-2025 వరకు):- అందుబాటులో సౌకర్యం ఉన్నా అనుభవించలేక బాధపడుతారు. మాటల్లోని హాస్యంతో చేటు. ప్రతి పనీ అవసరానికి మించి కష్టపడితే తప్ప పూర్తి కాదు. పనిచేసినా మాటలు పడే అవకాశం. అవమానాలు సహించి మిమ్మల్ని మీరు నిరూపించుకుంటారు.

**కార్తీక మాసము** (10-22-2025 నుండి 11-19-2025 వరకు):- ధనలాభం ఉన్నా పార్టీలకు ఖర్చు చేసేస్తారు. మత్తు మందులు వాడొద్దు. మీ మంచితనం, ఉపకారబుద్ధి మంచి గౌరవాన్ని లాభాన్ని చేకూర్చుతాయి. దొంగతనాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలి. వింత చర్మవ్యాధులు ఇబ్బంది పెట్టే అవకాశం. తండ్రి ఆరోగ్యం ఆందోళనగా ఉంటుంది.

**మార్గశిర మాసము** (11-20-2025 నుండి 12-19-2025 వరకు):- మంచితనం ఎక్కువై, మిమ్మల్ని ఉపయోగించుకునే వారు పెరుగుతారు. ఏకకాలంలో అనేక పనులు సాధించి లాభాలు పొందుతారు మీ నాయకత్వం రాణిస్తుంది. ఉన్న ఉద్యోగం నా స్థాయికి చాలదన్నట్లు భావించడం మానాలి. మంచి కారణం కోసం పెట్టే ఖర్చులో ఆనందంగానే ఉంటాయి.

**పుష్య మాసము** (12-20-2025 నుండి 01-18-2026 వరకు):- ఆకస్మిక ఆదాయం భూ, వ్యాపార, ప్రభుత్వ సంబంధిత పాత బకాయిలున్నా, వసూలు అవుతాయి. వ్యాపారంలో రాణిస్తారు. అందరితో సరసంగా మాట్లాడుతూ అందరి అభిమానాన్ని పొందుతారు. సరసం పేరుతో మాట్లాడే కొన్ని మాటలు వికటిస్తాయి.

**మాఘ మాసము** (01-19-2026 నుండి 02-17-2026 వరకు):- అనేక రకాల ఖర్చులు పెరుగుతాయి. వ్యాపారాల్లో నష్టాలు. భయం కనిపిస్తుంది. ఆదాయంలో క్షీణత కూడా ఉండవచ్చు. భూమిపై పెట్టుబడులు ప్రస్తుతం వృధా అనిపించినా, భవిష్యత్తులో లాభదాయకం కావచ్చు. ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. అజీర్ణ పదార్థాలకు దూరంగా ఉండాలి. గృహ సంబంధ ఆదాయం ఉండవచ్చు.

**ఫాల్గుణ మాసం** (02-18-2026 నుండి 03-18-2026 వరకు):- బద్ధకంతో ఏ పనీ చేయబుద్ధి కాదు. మొదలు పెడితే పూర్తయ్యే వరకు 100 శాతం పూర్తి చేసి మంచి పేరు తెచ్చుకుంటారు. ప్రయాణాల్లో శారీరకంగా నలిగిపోయినా, ఆర్థికంగా తృప్తి చెందుతారు. ఖర్చులు వల్ల వచ్చే చిన్న చిన్న తగాదాలు పెద్దవి చేసుకోవద్దు.

అదృష్ట సంఖ్య 8 | అనుకూల సంఖ్యలు 1, 3, 4, 6, 9.
అదృష్ట వారం శనివారం | అనుకూల వారములు మంగళ, శుక్ర

ఈ సంవత్సరం దక్షిణామూర్తి, శివ స్తోత్రాలు, అభిషేకాలు చేయించవచ్చు. తైలాభిషేకం, నవగ్రహ ఆరాధనలు, సుందరకాండ, శ్రీ రామ అభిషేకాలు కూడా మంచి ఫలితాలనిస్తాయి.

ఆదాయము - 2; వ్యయము - 8

## మీన రాశి

రాజపూజ్యము - 1; అవమానము – 7

(పూర్వాభాద్ర 4వ పా., ఉత్తరాభాద్ర 4పా., రేవతి 4పా.లో పుట్టినవారు; జన్మ నక్షత్రం తెలియకపోతే ది, దూ, ఇం, ఝ, థా, దే, దో, చా, చి, శాం, శౌ, శో, శ్రై, శ్రృ, శి, శం, ౘై, ౘౌ అనే అక్షరాలతో మొదలయ్యే పేరు కలవారు, లేదా ఫిబ్రవరి 20 – మార్చి 20 తేదీల మధ్య జన్మించిన వారు)

ఈ రాశి వారు నెమ్మదస్తులుగా, అందరితో కలుపుగోలుగా ఉంటారు. మధ్యమమైన దేహంతో, సౌఖ్యాన్ని ఆశించేవారుగా కాక, అనుభవం కోసం వెంపర్లాడక బంధుమిత్రులతో కలిసి ఆనందించేవారుగా, అందరిని క్షమించే పెద్ద మనసుతో ఉంటారు.

ఈ రాశివారికి ఈ సంవత్సరంలో గురుడు 3ఇంట స్వర్ణమూర్తిగా ఉంటూ, మే 14, 2025 నుండి 4ఇంట రజితమూర్తియై, అక్టోబర్ 18, 2025 నుండి 5ఇంట స్వర్ణమూర్తియై, డిసెంబర్ 5, 2025 నుండి 4ఇంట తామ్రమూర్తి అవుతాడు. శని సంవత్సరమంతా రాశియందు స్వర్ణమూర్తిగా ఉంటాడు. రాహువు రాశియందు, కేతువు 7ఇంట, తామ్రమూర్తులుగా ఆరంభించి, మే 18, 2025 నుండి రాహువు 12ఇంట, కేతువు 6ఇంట స్వర్ణమూర్తులుగా ఉంటారు.

ఏలినాటి శని ప్రభావం ఉన్నప్పటికీ మిత్ర క్షేత్రం కాబట్టి కొంత ఊరట. గురుడు క్రమేపీ యోగాన్ని ఇచ్చేవాడుగా అవుతాడు. సంవత్సరాంతానికి కొంచెం స్థిమితం ఏర్పడుతుంది. శారీరక శ్రమ ఎక్కువవుతుంది. ఉద్యోగరీత్యా ఒత్తిడితో, కుటుంబానికి దూరంగా గడపవలసి రావచ్చు. ఉద్యోగంలో మార్పు ఉంటుంది. అయితే వృద్ధిదాయకమైన మార్పుకు కొంత అవకాశం. డబ్బు పెరిగినా, అంతకుమించి శ్రమ ఉండవచ్చు. ఆచారవ్యవహార నియమాలు, వ్యాయామాదులతో శారీరక మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ధ్యానం, ప్రాణాయామం వంటివి చేయడం మంచిది. అక్కర్లేని భయాలను పెంచుకోకూడదు. కొత్త విద్యలు, విజ్ఞానాన్ని నేర్చుకునే అవకాశం. అక్టోబర్, నవంబర్ మాసాలు యోగదాయకాలు కావచ్చు. శుభకార్యాలకు, మంచి పనులకు, దానధర్మాలకు ఖర్చులు పెరుగుతాయి. గృహ నిర్మాణాలకు పెట్టుబడులు పెట్టే అవకాశం. దీర్ఘకాలిక ప్రణాళికలకు మార్గాలు అన్వేషిస్తారు. దురలవాట్లకు దూరంగా ఉండాలి. శరీరాన్ని మందులకు అలవాటు చేయడం మంచిది కాదు. కేతు బలం, ఆధ్యాత్మిక శక్తితో ఆనందంగా ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంది. ధార్మిక సంస్థల ద్వారా మేలు జరగవచ్చు. శ్రమ ఉన్నప్పటికీ సౌకర్యవంతమైన జీవితం ఉంటుంది. పనితీరులో వినయంగా పనిచేస్తూ, పెద్దల మెప్పు పొందుతారు. పని ప్రారంభించేటప్పుడు బద్ధకాన్ని చేరనీయకుండా ఉంటే మరిన్ని మంచి ఫలితాలు. నీచ జన సహవాసం కాకుండా జాగ్రత్తపడాలి. తిరిగి రావాల్సిన సొమ్ము రాక, చేతికి అందక ఇబ్బంది పడతారు. అప్పు ఇచ్చేటప్పుడు ఆలోచించడం అవసరం. చేజారినవి తిరిగి రావడానికి చాలా సమయం పట్టవచ్చు. అయితే మీ మంచితనం, నిజాయితీ వెంటనే కాకపోయినా తీరిగ్గా మంచి ఫలితాలను ఇస్తాయి.

స్త్రీలకు: భక్తి పెరుగుతుంది కుటుంబ నిర్వహణ సవాలుగా మారినా ప్రయత్నించి విజయాన్ని అందుతారు. పిల్లలు స్వతంత్రులుగా, సాహసవంతులుగా మారటం ఆనందాన్ని, ఆందోళనను కలిగిస్తుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. నియమాలు పాటించి కృశించినా, మంచికే కావచ్చు.

విద్యార్థులకు: సాహస ప్రవృత్తి ఉంటుంది. పెద్దలను నిర్లక్ష్యం చేయకూడదు. స్వతంత్రత పేరిట ఎదిరించరాదు. విశ్వాసం పాలు ఎక్కువ. విద్యను నెమ్మదిగా ప్రారంభించి, చురుగ్గా ముగిస్తారు గురువుల ఆదరాభిమానాలు ఉంటాయి. మిత్రుల సహకారం ఉంటుంది ఉపయోగించుకోక నష్టపోవచ్చు కూడా.

**చైత్ర మాసం** (03-29-2025 నుండి 04-27-2025 వరకు):- నిరంతర ప్రయాణాలు, వ్యాపార లావాదేవీలు, ఉద్యోగ వ్యవహారాల్లో విజయాలు, లాభాలు. అయితే కొన్ని తగాదాలు ఏర్పడే అవకాశం ఉంది. మాట ఆచితూచి మాట్లాడాలి. ప్రయాణాల వ్యవహారాల్లో పడి ఆరోగ్యాన్ని విస్మరిస్తారు.

**వైశాఖ మాసం** (04-28-2025 నుండి 05-26-2025 వరకు):- వ్యవహారాల్లో విజయాలు ఉంటాయి. ఆర్థికంగా లాభమూ ఉంటుంది. ఆరోగ్య విషయాలలో కొన్ని సమస్యలు. బద్ధకం ఆవహిస్తుంది. తగాదాలకు దూరంగా ఉండాలి. జీర్ణపరమైన అనారోగ్యం. ఇంటిని అభివృద్ధి చేసే అవకాశం. పిల్లల పెంకితనం భరించలేనిది అవుతుంది.

**జ్యేష్ఠ మాసం** (05-27-2025 నుండి 06-25-2025 వరకు):- పనులు మెల్లగా ఆరంభించినా, అద్భుత విజయాలు నమోదు చేస్తారు. కొన్ని కష్టాలు వ్యక్తిగతంగా ఉండవచ్చు. సౌకర్యవంతమైన, సుఖమైన జీవితం ఉంటుంది. ఆదాయం పెరగవచ్చు. జీవితభాగస్వామి సహకారం బాగుంటుంది. అనవసర భయం. చేతికి అందిన ఆహారాన్ని సమయానికి తినరు.

**ఆషాడ మాసం** (06-26-2025 నుండి 07-24-2025 వరకు):- పనులు ప్రారంభించి, నెమ్మదితనంతో, వేగంగా ముగించలేక, ఇతరుల సహాయంతో గట్టెక్కిస్తారు. మాట మంచితనంతో సాధించుకొస్తారు. ఇంట్లో చికాకులు పెరుగుతాయి. మీ మాట తీరు వల్ల ఉపకారస్తులు దూరమయ్యే అవకాశం ఉంది. చివరికి అందరూ మీకోసం కష్టపడి సహకరిస్తారు.

**శ్రావణ మాసం** (07-25-2025 నుండి 08-22-2025 వరకు):- వ్యాపారంలో మంచి అభివృద్ధి. స్థిర చరాస్తులలో అభివృద్ధి. ఎదిరించిన వారు కూడా అనుకూలంగా మారడం ఆశ్చర్యం అనిపిస్తుంది. ఖర్చు పెట్టే అవకాశం ఉంది. చేతిలో డబ్బు ఉండక, సమయానికి అందక ఇంట్లో తగాదాలు ఉంటాయి. చివరకు అనుకూలత ఏర్పడి లాభాలను ఆర్జిస్తారు.

**భాద్రపద మాసం** (08-23-2025 నుండి 09-21-2025 వరకు):- లావాదేవీల్లో విజయాలు, ప్రభుత్వ వర్గాలలో అనుకూలత, వారి ద్వారా లాభాలు. ఆరోగ్యం మెరుగు పడుతుంది. పెట్టుబడుల వల్ల లాభాలు నమోదు కావచ్చు. కోపాన్ని నిగ్రహించుకోవడం అవసరం. అందరూ, ముఖ్యంగా ప్రతికూలురు అనుకూలంగా మారతారు.

**ఆశ్వయుజ మాసము** (09-22-2025 నుండి 10-21-2025 వరకు):- డబ్బు ఎంత సంపాదించినా, మంచినీళ్ళల్లా ఖర్చు అవుతూ ఉంటుంది. అధికారుల వల్ల భయం. పెట్టుబడుల్లో కొన్ని నష్టాలు, అయిన వాళ్ళతో శత్రుత్వం. శారీరక సౌకర్యాలకు అన్నీ అమర్చుకున్నా, మానసికంగా శాంతించలేరు. ఇల్లు వదిలి ఎక్కడో ఉండవలసి రావచ్చు. కనీసం కొన్ని రోజులైనా.

**కార్తీక మాసము** (10-22-2025 నుండి 11-19-2025 వరకు):- చిన్న చిన్న పొరపాట్లకు కొంతవరకు అవమానాన్ని భరించవలసి వస్తుంది. కొంత చేయని తప్పుకు మాటలను భరించవలసి వస్తుంది. చికాకులను తట్టుకోవడానికి అంటూ దురలవాట్లు నేర్చుకునే అవకాశం. వ్యాధి వల్ల పీడింపబడే అవకాశం. పిత్రార్జితం, గృహం వృద్ధి చెందుతాయి.

**మార్గశిర మాసము** (11-20-2025 నుండి 12-19-2025 వరకు):- పెద్దల నుండి దక్కిన దానినే కాక, స్వార్జితమైన భూములను, ఇళ్లను వృద్ధి చేసే ప్రయత్నం చేస్తారు. కానీ ఈ ప్రయత్నంలో ఎన్నో కష్టమష్టాలను చవి చూస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాలకు ఖర్చులు ఉంటాయి. ఆరోగ్యాన్ని బాగానే కాపాడుకుంటారు. పిల్లల అభివృద్ధి బాగానే ఉంటుంది.

**పుష్య మాసము** (12-20-2025 నుండి 01-18-2026 వరకు):- పనితీరులో మంచి అభివృద్ధి కనపరుస్తారు. అనేక పనులు ఏకకాలంలో నిర్వహించి సమర్థులుగా గుర్తింపబడతారు. మీరు చేస్తున్న ఉద్యోగం చిన్నదిగా అనిపించి నిరుత్సాహపడతారు. కానీ చేసుకుంటూ పోవడమే మంచిది. ప్రత్యర్థులు కలిగించిన నష్టం కొంత ఉండవచ్చు. పరోపకారిగా పేరు గడిస్తారు.

**మాఘ మాసము** (01-19-2026 నుండి 02-17-2026 వరకు):- మంచి లాభాలను చవి చూస్తారు. ఎప్పుడో పెట్టిన పెట్టుబడులు లాభాలతో పెరిగి, తిరిగి వస్తాయి జీవితభాగస్వామితో చక్కని అవగాహన, ఇంటా బయటా గౌరవం పెరుగుతాయి. అందరూ మీ నాయకత్వానికి సంతోషిస్తారు. మీ లాభాలకు కారణమవుతారు. స్నేహితులందరూ సహకరిస్తారు. మీరు అనుకున్నవి సాధిస్తారు.

**ఫాల్గుణ మాసం** (02-18-2026 నుండి 03-18-2026 వరకు):- గతం ఇచ్చిన ఆత్మవిశ్వాసంతో మితిమీరి ఖర్చులు చేసి, తిప్పుకోలేక తడబడతారు. ప్రమాదాలు అనివార్యమైనా కొత్తగా భూ సంపాదనకు డబ్బు వెచ్చించే అవకాశం ఉంది. విందు వినోదాలకు ఖర్చు చేసి, ఖర్చయిపోయిందని బాధపడతారు.

అదృష్ట సంఖ్య 3 — అనుకూల సంఖ్యలు 2, 5, 8. 9.

అదృష్ట వారం గురువారం — అనుకూల వారములు సోమ, బుధ, మంగళ.

ఈ సంవత్సరం ఈ రాశి వారు శనికి తైలాభిషేకం, సుదర్శన, నరసింహ హోమాలు, విష్ణు సహస్రం, గణపతికి అభిషేకాదులు చేయిస్తే మంచిది. సూర్యారాధన, ఆదిత్య హృదయం మంచి ఫలితాలను ఇస్తాయి.

# నక్షత్ర దినాధిపతులు - తారాబలము

జన్మ లేక నామనక్షత్రముల రీత్యా ప్రతిదినము వచ్చు నిత్యనక్షత్రములబట్టి ఈ దిగువ నక్షత్ర, తారాధిపతులను చూచుకొనవలెను.

## తారలకు అధిపతులు – ఫలములు

1. జన్మతార:- అధిపతి సూర్యుడు. దోష కాలం గం.2.48ని., మనస్తాపము, దేహనాశం, తిండి, నిద్ర సరిగా లేకపోవుట, వృధా వ్యయం. ఆకుకూరలు దానము చేసిన శాంతి.

2. సంపత్తార:- అధిపతి బుధుడు. దోషంలేదు. అన్ని విధముల లాభించుట, ధనాదాయము, వ్యాపార- వ్యవహార ప్రయత్నములు కలసి వచ్చుట, స్థిర, చరాస్తుల సంపాదన.

3. విపత్తార:- అధిపతి రాహువు. దోషకాలం గం.1.12ని. అకారణ కలహము, విపత్తులు, దారిద్ర్య బాధ,శారీరక సంబంధ చికాకులు. బెల్లం దానము ఇవ్వవలెను.

4. క్షేమతార:- అధిపతి గురుడు. దోషంలేదు. దైవ సంబంధ కార్యములయందు పాల్గొనుట, నూతన వ్యక్తులను కలియుట, గౌరవమర్యాదలు, ధనాదాయము కలుగును.

5. ప్రత్యక్తార:- అధిపతి కేతువు. దోషకాలం గం.3.12ని., ఇతరుల వలన మాటలు, కార్య నాశం, ఏ పనీ కలిసి రాకపోవుట, ఊహించని ఆటంకములు. ఉప్పును దానము ఇవ్వవలెను.

6. సాధనతార:- అధిపతి చంద్రుడు. దోషం లేదు. మనశ్శాంతి, గొప్పవారితో, నూతన స్త్రీలతో పరిచయం కార్యసాధన, కీర్తి, వ్యవహారంలో విజయం లభిస్తుంది.

7. నైధనతార:- అధిపతి శని. దోషకాలం గం.3.12ని. యుద్ధ భయం, ప్రమాద అవకాశం, ప్రాణభీతి,ఆయు క్షీణం. బంగారము, నువ్వులు దానం వలన శాంతి.

8. మిత్రతార:- అధిపతి శుక్రుడు. దోషం లేదు. సంగీత, సాహిత్య అభిలాష, స్త్రీ సౌఖ్యం, వాహన సౌఖ్యం, ఆభరణ ప్రాప్తి, నూతన వ్యక్తులతో పరిచయం, ధనాదాయము, శాస్త్ర సంబంధ చర్చలలో పాల్గొనుట.

9. పరమ మిత్రతార:- అధిపతి కుజుడు. దోషంలేదు. ఊహించని చికాకులు, సాహసకార్య ఆసక్తి, వైరాగ్యం.

| నిత్య నక్షత్రము ➡<br>జన్మ /నామ నక్షత్రము ⬇ | అశ్వని<br>మఖ<br>మూల | భరణి<br>పుబ్బ<br>పూ.షాఢ | కృత్తిక<br>ఉత్తర<br>ఉ.షాఢ | రోహిణి<br>హస్త<br>శ్రవణం | మృగ<br>చిత్త<br>ధనిష్ఠ | ఆరుద్ర<br>స్వాతి<br>శత. | పున.<br>విశాఖ<br>పూ.భాద్ర | పుష్యమి<br>అనూ.<br>ఉ.భాద్ర | ఆశ్రేష<br>జ్యేష్ఠ<br>రేవతి |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అశ్వని, మఖ, మూల | 1 శని | 2 గురు | 3 కుజ | 4 రవి | 5 రాహు | 6 శుక్ర | 7 బుధ | 8చంద్ర | 9 కేతు |
| భరణి, పుబ్బ, పూ.షాఢ | 9 కేతు | 1 శని | 2 గురు | 3 కుజ | 4 రవి | 5 రాహు | 6 శుక్ర | 7 బుధ | 8చంద్ర |
| కృత్తిక, ఉత్తర, ఉ.షాఢ | 8 చంద్ర | 9 కేతు | 1 శని | 2 గురు | 3 కుజ | 4 రవి | 5 రాహు | 6 శుక్ర | 7 బుధ |
| రోహిణి, హస్త, శ్రవణం | 7 బుధ | 8 చంద్ర | 9 కేతు | 1 శని | 2 గురు | 3 కుజ | 4 రవి | 5రాహు | 6 శుక్ర |
| మృగ, చిత్త, ధనిష్ఠ | 6 శుక్ర | 7 బుధ | 8చంద్ర | 9 కేతు | 1 శని | 2 గురు | 3 కుజ | 4 రవి | 5రాహు |
| ఆరుద్ర, స్వాతి, శత. | 5 రాహు | 6 శుక్ర | 7 బుధ | 8చంద్ర | 9 కేతు | 1 శని | 2 గురు | 3 కుజ | 4 రవి |
| పున, విశాఖ, పూ.భాద్ర | 4 రవి | 5 రాహు | 6 శుక్ర | 7 బుధ | 8చంద్ర | 9 కేతు | 1 శని | 2 గురు | 3 కుజ |
| పుష్యమి,అనూరాధ ఉ.భాద్ర | 3 కుజ | 4 రవి | 5 రాహు | 6 శుక్ర | 7 బుధ | 8 చంద్ర | 9 కేతు | 1 శని | 2 గురు |
| ఆశ్రేష, జ్యేష్ఠ, రేవతి | 2 గురు | 3 కుజ | 4 రవి | 5 రాహు | 6 శుక్ర | 7 బుధ | 8 చంద్ర | 9 కేతు | 1 శని |

## ప్రతిరోజు మంచి సమయాలకై గౌరీ పంచాంగము – నల్లనేరం

| సమయం | ఆది | సోమ | మంగ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|
| 1వ ముహూర్తం | ఉద్యో | అమృ | రోగం | విషం | ఉద్యో | రోగం | విషం |
| 2వ ముహూర్తం | లాభం | విషం | ఉద్యో | అమృ | విషం | జ్వరం | అమృ |
| 3వ ముహూర్తం | విషం | ఉద్యో | జ్వరం | శుభం | జ్వరం | అమృ | జ్వరం |
| 4వ ముహూర్తం | అమృ | లాభం | లాభం | ఉద్యో | లాభం | కలహం | ఉద్యో |
| 5వ ముహూర్తం | శుభం | జ్వరం | అమృ | రోగం | అమృ | లాభం | శుభం |
| 6వ ముహూర్తం | ధనం | అమృ | ఉద్యో | శుభం | విషం | శుభం | లాభం |
| 7వ ముహూర్తం | అమృ | లాభం | విషం | ధనం | కలహం | ధనం | శుభం |
| 8వ ముహూర్తం | విషం | ధనం | లాభం | అమృ | జ్వరం | అమృ | లాభం |
| 9వ ముహూర్తం | శుభం | రోగం | జ్వరం | లాభం | శుభం | అమృ | విషం |
| 10వ ముహూర్తం | అమృ | లాభం | ఉద్యో | రోగం | రోగం | జ్వరం | ఉద్యో |
| 11వ ముహూర్తం | జ్వరం | ఉద్యో | కలహం | విషం | కలహం | కలహం | శుభం |
| 12వ ముహూర్తం | రోగం | ధనం | లాభం | ఉద్యో | లాభం | లాభం | అమృ |
| 13వ ముహూర్తం | కలహం | రోగం | రోగం | శుభం | ఉద్యో | శుభం | కలహం |
| 14వ ముహూర్తం | లాభం | అమృ | లాభం | లాభం | జ్వరం | ధనం | రోగం |
| 15వ ముహూర్తం | ఉద్యో | విషం | ఉద్యో | ధనం | లాభం | అమృ | అమృ |
| 16వ ముహూర్తం | రోగం | జ్వరం | ధనం | లాభం | ఉద్యో | విషం | లాభం |

**గమనిక:- ప్రతి ముహూర్తము, ప్రతి రోజూ సూర్యోదయంతో ప్రారంభమై 90 నిమిషాల వ్యవధితో ఉంటుంది.**

## దినాధిపతులు – ఫలములు

రవి:- కార్య వికలత, అకాల భోజనం, రాజకీయ చర్చలు, శ్రమ, సాహస కార్యలాభం, ఆశాభంగం, గొప్పవారిదర్శనం అధికార ప్రాప్తి, బంధువైరం, పరిపాలనా సామర్ధ్యం.

చంద్ర:- ఆకస్మిక ఆనందము, కార్యసిద్ధి, స్త్రీ సౌఖ్యము, నూతన వస్త్రధారణ, గౌరవం, నిర్మలత్వం, మిత్ర సమాగమ సంతోషం లభిస్తుంది.

కుజ:- వృత్తి, వ్యాపారాల రీత్యా అలసట, మిత్ర-బంధు వైరములు, శారీరక చికిత్స, ధనవ్యయం, భూ, పశువృద్ధి, కఠినమనస్కత, కార్యాటంకం,వైద్యుని సందర్శించే అవకాశం.

బుధ:- శుభవార్తా శ్రవణం, యాత్రలు చేయుట, వృత్తి, ఉద్యోగ,వ్యాపారాలలో కొత్త ఆలోచనలు, శుభకార్య సిద్ధి, వేదాంత విద్యారంభంలకు శుభం, బంధుమిత్ర సందర్శనం.

గురు:- దైవపూజలు, కుటుంబసౌఖ్యం, మిత్రయోగముచే పుణ్యకార్యాచరణ, పండిత గోష్ఠి, విద్యారంభం-ఉద్యోగ లాభం, సుఖం, భోగం, గౌరవం, కార్యానుకూలత.

శుక్ర:- కుటుంబసౌఖ్యం, విలాసవస్తు దర్శనం, కొనుట, వివాహ సంబంధ చర్చలకు అనుకూలం, ఆనందం, కళా ప్రియత్వం, నూతన వస్తు, వస్త్ర, వాహనానుభవం.

శని:- మనోవేదన, పూర్వసాంగత్య వైరము, శారీరకశ్రమ, ప్రయాణములందు కార్యనాశం, కష్టనష్టములు, అంగవైకల్యం, తొందర మాటలు, దుర్వార్తాశ్రవణం, రోగం, బద్ధకం, అల్ప బుద్ధి, సేవా ప్రవృత్తి.

రాహు:- ఆరోగ్యలోపం, శత్రు వీక్షణ, ఆకస్మిక నింద, కార్య విలంబం, జంతు, విష, శస్త్ర బాధలు, దుర్వార్తా శ్రవణం, కోపం, విరక్తి, అకాల భోజనం, నిరుత్సాహం, గ్రహ జప, హోమములకు అనుకూలం.

కేతువు:- చాంచల్యం, దైవభక్తి, వృత్తి,ఉద్యోగములందు కోపం, అధికార దూషణలు, నిందారోపణ, నీలాపనిందలు, తర్కం, ఆధ్యాత్మిక చింతన, రాజభీతి.

## ప్రయాణ విషయంలో

తూర్పుకు శని, సోమవారములు, దక్షిణమునకు గురువారము, పడమరకు ఆది, శుక్రవారములు, ఉత్తరానికి బుధ, మంగళవారములు మంచివికావు.

ఆగ్నేయమునకు శని-గురువారములు, నైఋతికి సోమ-శుక్రవారములు, వాయువ్యమునకు మంగళ, ఆది వారములు, ఈశాన్యమునకు బుధవారము వారశూలలు.

మంగళవారము తూర్పుకు, శని-సోమ వారములు దక్షిణమునకు, బుధ-గురు వారములు పడమరకు, ఆది-శుక్రవారములు ఉత్తరమునకు ప్రయాణిస్తే కార్యసిద్ధి, ధనలాభం, నూతన వస్తుప్రాప్తి మొదలైన శుభములు కలుగును.

ప్రయాణవిషయంలో బయలుదేరు సమయానికే ప్రాధాన్యత. ఉషఃకాలము అనగా సూర్యోదయానికి ముందు ప్రయాణంతో సహా అన్ని పనుల ప్రారంభాలకు మంచిది.

సూర్యోదయం నుండి, గురువారం అయితే గం.8.48ని.ల తరువాత, బుధ - మంగళవారములైతే గం.4.48ని. తరువాత, ఆది - శుక్రవారములైతే 6గం. తరువాత, శని - సోమవారములైతే గం.3-12ని. తరువాత ప్రయాణం చేసిన శుభకరమే అగును.

## నిర్హ్యముంచుట

చెడు సమయాలలో తప్పనిసరిగా ప్రయాణం చేయవలసి వస్తే ప్రయాణంలో తీసుకెళ్ళవలసిన ఒక వస్తువును మంచిసమయంలో ప్రయాణమార్గంలో ఉన్న ఆత్మీయుల ఇంట ఉంచి, ప్రయాణసమయంలో ఆ వస్తువును తీసుకుని ప్రయాణాన్ని కొనసాగించాలి. దీనిని నిర్హ్యముంచుట అంటారు.

# ప్రయాణమునకు ఆనందాది యోగములు

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని | యోగం(రో) | ఫలితం |
|---|---|---|---|---|---|---|---|---|
| అశ్వని | మృగ | ఆశ్రేష | హస్త | అనూ | ఉ.షా. | శత. | ఆనంద 15 | కార్య సిద్ధి |
| భరణి | ఆరుద్ర | మఖ | చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా. | కాలదండ 27 | కార్య సిద్ధి |
| కృత్తిక | పున | పుబ్బ | స్వాతి | మూల | శ్రవణం | ఉ.భా. | ధూమ్ర 8 | ధన నష్టం |
| రోహిణి | పుష్య | ఉత్తర | విశాఖ | పూ.షా. | ధనిష్ఠ | రేవతి | ధాత్రి 4 | కార్య సిద్ధి |
| మృగ | ఆశ్రేష | హస్త | అనూ | ఉ.షా. | శత. | అశ్వని | సౌమ్య 30 | సర్వ సౌఖ్యం |
| ఆరుద్ర | మఖ | చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా. | భరణి | ధ్వాంక్ష 5 | కార్య హాని |
| పున.. | పుబ్బ | స్వాతి | మూల | శ్రవణం | ఉ.భా. | కృత్తిక | ధ్వజ 10 | కార్య సిద్ధి |
| పుష్య. | ఉత్తర | విశాఖ | పూ.షా. | ధనిష్ఠ | రేవతి | రోహిణి | శ్రీవత్స 3 | లాభం |
| ఆశ్రేష | హస్త | అనూ | ఉ.షా. | శత. | అశ్వని | మృగ | వజ్ర 2 | కార్య హాని |
| మఖ | చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా. | భరణి | ఆరుద్ర | ముద్గర 1 | కలహం |
| పుబ్బ | స్వాతి | మూల | శ్రవణం | ఉ.భా. | కృత్తిక | పున | ఛత్ర 3 | స్త్రీ లాభం |
| ఉత్తర | విశాఖ | పూ.షా. | ధనిష్ఠ | రేవతి | రోహిణి | పుష్య | మిత్ర 5 | మిత్ర లాభం |
| హస్త | అనూ | ఉ.షా. | శత. | అశ్వని | మృగ | ఆశ్రేష | మానస 2 | కార్య లాభం |
| చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా. | భరణి | ఆరుద్ర | మఖ | పద్మ 1 | ఐశ్వర్యప్రదం |
| స్వాతి | మూల | శ్రవణం | ఉ.భా. | కృత్తిక | పున | పుబ్బ | లంబ 3 | కష్టం నష్టం |
| విశాఖ | పూ.షా. | ధనిష్ఠ | రేవతి | రోహిణి | పుష్య | ఉత్తర | ఉత్పాత 4 | ద్రవ్య నాశం |
| అనూ.. | ఉ.షా. | శత. | అశ్వని | మృగ | ఆశ్రేష | హస్త | మృత్యు 10 | సర్ప దర్శనం |
| జ్యేష్ఠ | అభి | పూ.భా. | భరణి | ఆరుద్ర | మఖ | చిత్త | కాల 5 | అవమానం |
| మూల | శ్రవణం | ఉ.భా. | కృత్తిక | పున | పుబ్బ | స్వాతి | సిద్ధి 7 | కార్య సిద్ధి |
| పూ.షా. | ధనిష్ఠ | రేవతి | రోహిణి | పుష్య | ఉత్తర | విశాఖ | శుభ 6 | పనియగును |
| ఉ.షా. | శత. | అశ్వని | మృగ | ఆశ్రేష | హస్త | అనూ | అమృత 2 | కార్య సిద్ధి |
| అభి.. | పూ.భా. | భరణి | ఆరుద్ర | మఖ | చిత్త | జ్యేష్ఠ | ముసల 8 | దుఃఖం |
| శ్రవణం | ఉ.భా. | కృత్తిక | పున | పుబ్బ | స్వాతి | మూల | గదా 40 | చెరుపు |
| ధనిష్ఠ | రేవతి | రోహిణి | పుష్య | ఉత్తర | విశాఖ | పూ.షా. | మాతంగ 2 | అశ్వ లాభం |
| శత.. | అశ్వని | మృగ | ఆశ్రేష | హస్త | అనూ | ఉ.షా. | రాక్షస 9 | మిత్ర కలహం |
| పూ.భా. | భరణి | ఆరుద్ర | మఖ | చిత్త | జ్యేష్ఠ | అభి | చర 8 | దుర్వార్తలు |
| ఉ.భా. | కృత్తిక | పున | పుబ్బ | స్వాతి | మూల | శ్రవణం | సిద్ధి 3 | మిశ్రమ ఫలం |
| రేవతి | రోహిణి | పుష్య | ఉత్తర | విశాఖ | పూ.షా. | ధనిష్ఠ | వర్ధమాన 10 | శివ దర్శనం |

## ఆలయంలో ఫొటోలు / వీడియోలు నిషేధం

శక్తి, పదార్థాల సమ్మేళనం ఈ ప్రపంచం. పరమాణువు నుండి అనంత విశ్వం వరకూ వ్యాపించియున్న ప్రతిపదార్థాన్ని చైతన్యవంతం చేస్తూ ఒక శక్తి ఉంటుంది. వివిధ పదార్థాలతో ఉన్న వ్యష్టి శక్తులను సమష్టిశక్తిగా భావన చేస్తే భగవంతుడు.

**శక్తి శబ్దంతో ప్రేరితమవుతుంది.**

అనంత విశ్వవ్యాపితమై ఉన్న భగవచ్ఛక్తిని, క్రమబద్ధమైన శబ్ద సంపుటితో (మంత్రాలతో), నియమబద్ధంగా (ఆగమ శాస్త్ర ప్రకారం) సమీకరించి, ఏకత్రితం చేసి, ఒకచోట-ఒక ఆధారంతో (మూర్తి/విగ్రహం) నిలిపి ఉంచితే అది ఆలయం.

**శక్తి కాంతిరూపంలో వ్యక్తమవుతూ ఉంటుంది**

జీవించియున్న ప్రతిప్రాణికి కాంతివలయం (ఆరా) ఉంటుంది. మహా పురుషులకు, అవతారమూర్తులకు అది మరింత ఎక్కువగా ఉంటుంది. ప్రతిష్ఠిత మూర్తులకు (దేవతా విగ్రహాలకు) తప్పనిసరిగా ఉంటుంది. ఛాయ, చలన చిత్రాలతో (ఫొటో / వీడియో) ఆ కాంతి ఆకర్షింపబడి మూర్తి కళాహీనమయ్యే ప్రమాదముంది.

ఎక్కువగా కెమేరాలముందు నిలచే వ్యక్తులు వారి సహజమైన కళను కోల్పోవడం మనం గమనించవచ్చు. ఎక్కువ ఛాయా చిత్రాలను తీసికొనే వారిలో జ్ఞాపకశక్తి మందగిస్తున్నట్లు, మెదడు తన శక్తిని కోల్పోతున్నట్లు అనేక పరిశోధనలలో నిరూపితమైనది.

అనేక జప, హోమ, అర్చన, అభిషేకాదులతో, భక్తితో మూర్తి లేదా విగ్రహం యొక్క కళను ఎంత పెంపొందించినా, కొంత కళ తగ్గినా నష్టమేకదా..!? అందుకే దేవతామూర్తులను ముఖ్యంగా ప్రతిష్ఠిత విగ్రహాలను ఫొటోలు లేదా వీడియోలు తీయడం మంచిది కాదు.

**కనుక మానేద్దాం.**

## ప్రతిరోజు మంచి సమయాలకై భార్గవ పంచాంగము

| ఘడియలు | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|
| 1-31 ఘడియ | లాభం | వివాదం | ధనలాభం | దుర్వార్త | ధనలాభం | కార్యజయం | కష్టము |
| 2-32 ఘడియ | ధనలాభం | లాభం | సుఖం | మనోబాధ | కలహం | మిశ్రమలాభం | సుఖం |
| 3-33 ఘడియ | కలహం | క్షేమం | భయం | ధనలాభం | భయం | ధనలాభం | విరోధం |
| 4-34 ఘడియ | అనారోగ్యం | ధనలాభం | కష్టములు | కార్యజయం | శుభం | శుభం | ధనలాభం |
| 5-35 ఘడియ | చోరభయం | భూలాభం | జయం | భయం | కార్యసిద్ధి | విరోధం | జయం |
| 6-36 ఘడియ | శత్రువృద్ధి | ధననష్టం | సుఖం | సుఖం | కార్యజయం | జయం | కార్యజయం |
| 7-37 ఘడియ | కార్యసిద్ధి | కార్యసిద్ధి | సుఖం | సుఖం | ధనలాభం | హాని | కార్యలాభం |
| 8-38 ఘడియ | సుఖం | వస్తుప్రాప్తి | భయం | భీతి | లాభం | స్నేహం | సన్మానం |
| 9-39 ఘడియ | క్షేమం | ఇష్టసిద్ధి | విరోధం | ధనలాభం | కలహం | అశుభం | కార్యహాని |
| 10-40 ఘడియ | మిత్రవృద్ధి | సుఖం | మనోభయం | మిశ్రమఫలం | కార్యజయం | మిశ్రమఫలం | అనారోగ్యం |
| 11-41 ఘడియ | కార్యభంగం | స్త్రీలాభం | సుఖం | కార్యసిద్ధి | వృత్తిలాభం | సౌఖ్యం | సౌఖ్యం |
| 12-42 ఘడియ | సుఖం | కార్యసిద్ధి | కార్యహాని | మిశ్రమఫలం | శుభం | ధనలాభం | సంతానం |
| 13-43 ఘడియ | జయం | కార్యహాని | మిశ్రమం | శుభం | ధనలాభం | క్షేమం | భయం |
| 14-44 ఘడియ | కార్యసిద్ధి | వివాదం | భయం | లాభం | ఆరోగ్యం | కార్యసిద్ధి | మిత్రప్రాప్తి |
| 15-45 ఘడియ | కలహం | కార్యసిద్ధి | కష్టం | శుభం | నష్టం | వాహనభీతి | జయం |
| 16-46 ఘడియ | ఇష్టసిద్ధి | ఇష్టలాభం | రోగపీడ | సౌఖ్యం | కార్యనష్టం | సుఖం | ధనలాభం |
| 17-47 ఘడియ | కార్యహాని | ధనలాభం | లాభం | ఫలసిద్ధి | విరోధం | భయం | శుభం |
| 18-48 ఘడియ | జయం | కార్యజయం | కార్యసిద్ధి | క్షేమం | కార్యసిద్ధి | శుభం | మిశ్రమఫలం |
| 19-49 ఘడియ | ఇష్టసిద్ధి | శుభం | కార్యహాని | కొద్దిలాభం | బంధనం | సుఖహాని | కార్యసిద్ధి |
| 20-50 ఘడియ | సంతానం | మిశ్రమఫలం | ఉద్యోగం | వివాదం | హాని | ధనవ్యయం | కార్యజయం |
| 21-51 ఘడియ | ధనవ్యయం | సుఖం | వ్యర్థం | ఇష్టసిద్ధి | కలహం | కార్యజయం | జయం |
| 22-52 ఘడియ | విరోధం | మనస్తాపం | కార్యహాని | లాభం | జయం | సౌఖ్యం | మిశ్రమలాభం |
| 23-53 ఘడియ | ధనలాభం | కార్యసిద్ధి | అపజయం | ఉద్యోగం | కార్యభంగం | భయం | విరోధం |
| 24-54 ఘడియ | శత్రువృద్ధి | ప్రయాణం | శత్రుభయం | విజయం | అశుభం | కార్యహాని | రోగపీడ |
| 25-55 ఘడియ | కలహం | ధనలాభం | ధనవ్యయం | అభీష్టసిద్ధి | స్నేహం | నష్టం | మనస్తాపం |
| 26-56ఘడియ | రోగం | విద్యాలాభం | సుఖం | శుభం | విజయం | అపవాదులు | లాభం |
| 27-57 ఘడియ | ధనలాభం | కార్యనష్టం | కార్యలాభం | క్షేమం | కలహం | భయం | కార్యసిద్ధి |
| 28-58 ఘడియ | కార్యసిద్ధి | గౌరవం | క్షేమం | జయం | మనోభీతి | కార్యనష్టం | లాభం |
| 29-59 ఘడియ | నష్టం | శుభం | కార్యసిద్ధి | ఉద్యోగం | జయం | కార్యజయం | సుఖం |
| 30-60 ఘడియ | భూలాభం | అధికారం | సౌఖ్యం | అశుభం | కార్యసిద్ధి | ధనలాభం | జయం |

సూచన:- ప్రతిరోజూ సూర్యోదయము నుండి మరుసటి రోజు సూర్యోదయం వరకు 60 ఘడియలు. 1 ఘడియ = 24ని. 1నుండి 30 ఘడియల వరకు ఇచ్చిన ఫలితములనే 31 నుండి 60 ఘడియల వరకు కూడా చూసుకొనవలెను.

## అశ్విన్యాది నక్షత్రములకు అదృష్ట జాతి రత్నములు - ఫలితములు

| నక్షత్రములు | జాతి రత్నము | ఫలితము |
|---|---|---|
| అశ్వని, మఖ, మూల | వైఢూర్యం | ఆధ్యాత్మిక జ్ఞానం, ఉపాసనా బలవృద్ధి, మన స్థైర్యం, ప్రశాంతమైన ఏకాంతం |
| భరణి, పుబ్బ, పూ.షాఢ | వజ్రం | కుటుంబ ఆనందం, కళత్ర సౌఖ్యం, వస్తు, వాహన, అలంకార ప్రాప్తి |
| కృత్తిక, ఉత్తర, ఉ.షాఢ | కెంపు | అధికార ప్రాప్తి, ఉద్యోగంలో ప్రమోషన్, సంఘంలో గౌరవం, నాయకత్వ సిద్ధి |
| రోహిణి, హస్త, శ్రవణం | ముత్యం | వ్యాపారవృద్ధి, మనశ్శాంతి, స్నేహితుల వృద్ధి, మంచిమాట తీరు |
| మృగ, చిత్త, ధనిష్ఠ | పగడం | వ్యవహార జయం, భూ సంపాదన, ప్రత్యర్థులపై విజయం, రోగ నివారణ |
| ఆరుద్ర, స్వాతి, శత. | గోమేధికం | ఆకస్మిక ధనలాభం, దురలవాట్లనుండి దూరంగావడం, మంచి మిత్రులకై ప్రయత్నం. |
| పున, విశాఖ, పూ.భాద్ర | పుష్యరాగం | బుద్ధి కుశలత, గృహప్రాప్తి, వైదిక విజ్ఞానం, సమర్థతతో కూడిన మంత్రిత్వం |
| పుష్యమి, అనూరాధ, ఉ.భాద్ర | ఇంద్రనీలం | ఉద్యోగ ప్రాప్తి, ఆయురారోగ్య వృద్ధి, మందత్వ నివృత్తి, అధికార ప్రాపకం |
| ఆశ్రేష, జ్యేష్ఠ, రేవతి | పచ్చ | గణితం, కంప్యూటర్స్ విద్యారంభంలలో నైపుణ్యం, శరీరకాంతి, ముఖ వర్చస్సు |

గమనిక :- సూర్యునికి కెంపు, చంద్రునికి ముత్యం, కుజునికి పగడం, రాహువుకి గోమేధికం, గురునికి కనక పుష్యరాగం, శనికి నీలం, బుధునికి పచ్చ, కేతువుకి వైఢూర్యం, శుక్రునికి వజ్రం మేలు చేకూర్చేటటువంటి జాతి రత్నములు..

నవరత్నములను ధరించాలి అనుకున్నవారు, వారి జాతక చక్రమును అనుసరించి, అనుభవజ్ఞుల సలహామేరకు, జాతకుని యొక్క జన్మ లగ్నమును బట్టిగానీ, జన్మ రాశిని బట్టి గానీ, ప్రస్తుతం గోచారరీత్యా నడుస్తున్నటువంటి మహార్దశని బట్టిగానీ నిర్ణయించుకుని, తగిన సూచనలను పాటిస్తూ ధరించినచో వాటి ఫలితాలను పొందవచ్చు.

## ప్రతిరోజు మంచి సమయాలకై హెూరాచక్రము

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆది | 1 రవి<br>13గురు | 2 శుక్ర<br>14 కుజ | 3 బుధ<br>15 రవి | 4 చంద్ర<br>16 శుక్ర | 5 శని<br>17బుధ | 6 గురు<br>18చంద్ర | 7 కుజ 19 శని | 8 రవి<br>20 గురు | 9 శుక్ర<br>21 కుజ | 10 బుధ<br>22 రవి | 11 చంద్ర<br>22 శుక్ర | 12 శని<br>24 బుధ |
| సోమ | 1చంద్ర<br>13 శుక్ర | 2 శని<br>14బుధ | 3 గురు<br>15 చంద్ర | 4 కుజ<br>16 శని | 5 రవి<br>17గురు | 6 శుక్ర<br>18 కుజ | 7 బుధ<br>19 రవి | 8 చంద్ర<br>20 శుక్ర | 9 శని<br>21 బుధ | 10 గురు<br>22 చంద్ర | 11 కుజ<br>22 శని | 12 రవి<br>24 గురు |
| మంగ | 1 కుజ<br>13 శని | 2 రవి<br>14గురు | 3 శుక్ర<br>15 కుజ | 4 బుధ<br>16 రవి | 5 చంద్ర<br>17 శుక్ర | 6 శని<br>18బుధ | 7 గురు<br>19చంద్ర | 8 కుజ<br>20 శని | 9 రవి<br>21 గురు | 10 శుక్ర<br>22 కుజ | 11 బుధ<br>22 రవి | 12 చంద్ర<br>24 శుక్ర |
| బుధ | 1 బుధ<br>13 రవి | 2చంద్ర<br>14 శుక్ర | 3 శని<br>15బుధ | 4 గురు<br>16చంద్ర | 5 కుజ<br>17 శని | 6 రవి<br>18గురు | 7 శుక్ర<br>19 కుజ | 8 బుధ<br>20 రవి | 9 చంద్ర<br>21 శుక్ర | 10 శని<br>22 బుధ | 11 గురు<br>22 చంద్ర | 12 కుజ<br>24 శని |
| గురు | 1 గురు<br>13చంద్ర | 2 కుజ<br>14 శని | 3 రవి<br>15గురు | 4 శుక్ర<br>16 కుజ | 5 బుధ<br>17 రవి | 6 చంద్ర<br>18 శుక్ర | 7 శని<br>19బుధ | 8 గురు<br>20చంద్ర | 9 కుజ<br>21 శని | 10 రవి<br>22 గురు | 11 శుక్ర<br>22 కుజ | 12 బుధ<br>24 రవి |
| శుక్ర | 1 శుక్ర<br>13 కుజ | 2 బుధ<br>14 రవి | 3చంద్ర<br>15 శుక్ర | 4 శని<br>16బుధ | 5 గురు<br>17చంద్ర | 6 కుజ<br>18 శని | 7 రవి<br>19గురు | 8 శుక్ర<br>20 కుజ | 9 బుధ<br>21 రవి | 10 చంద్ర<br>22 శుక్ర | 11 శని<br>22 బుధ | 12 గురు<br>24 చంద్ర |
| శని | 1 శని<br>13బుధ | 2 గురు<br>14చద్ర | 3 కుజ<br>15 శని | 4 రవి<br>16గురు | 5 శుక్ర<br>17 కుజ | 6 బుధ<br>18 రవి | 7 చంద్ర<br>19 శుక్ర | 8 శని<br>20బుధ | 9 గురు<br>21 చంద్ర | 10 కుజ<br>22 శని | 11 రవి<br>22 గురు | 12 శుక్ర<br>24 కుజ |

సూచన:- ప్రతిరోజూ సూర్యోదయము నుండి మరుసటి రోజు సూర్యోదయము వరకు గల 24 గంటలకు ఆనాటి దినాధిపతితో హెూరా కాలము ప్రారంభమగును. అది సుమారుగా ఒక గంట కాలముండును. పై పట్టికలోని సంఖ్యలు సూర్యోదయము నుండి ప్రారంభమయ్యే మొదటి గంటను సంఖ్య '1' గా గుర్తించి అక్కడినుండి 24 గం. హెూరాధిపతులను నిర్ణయించుకొని ఫలితములు చూసుకొనగలరు.

## హెూరాధిపతుల ఫలితములు

| హెూరాధిపతులు | ఫలితములు |
|---|---|
| రవి | ఉద్యోగ ప్రయత్నములు, సాహసములు, అధికారుల సందర్శనములు, క్రయ/ విక్రయము, రాజకీయ, న్యాయ వ్యవహారములకు మంచిది. |
| శుక్ర | అన్ని శుభకార్యములకు, ప్రేమ వ్యవహారములకు, నూతన వస్త్ర, వస్తు, వాహనములకు, ప్రయాణ, ఔషధ సేవలకు, నిశ్చయతాంబూలాదులకు మంచిది. |
| బుధ | అన్ని రకముల వ్యాపార, గణిత, ప్రయాణ, శిల్ప, జ్యోతిష, విద్యా, వ్యవహారములకు మంచిది. క్రయవిక్రయాదులకు, ధన వ్యవహారములకు కూడా మంచిది. |
| చంద్ర | స్త్రీ, పురుష వ్యవహారములకు, జలసంబంధ వ్యాపార ప్రయాణములకు, గృహావసర వస్తువులు కొనుటకు, వాడుటకు, ఉద్యోగ, గృహ విషయములకు మంచిది. |
| శని | నూనె, ఇనుము, యంత్ర వ్యాపారములుకు, కొన్ని శాంతులకు మంచిది. |
| గురు | ధన, వస్తు, గృహ, వివాహ, సంతాన, పుస్తక, ఔషధ, వస్త్ర, ఆభరణ, దేవతా సంబంధ విషయాలకు మంచిది. గృహ సంబంధ వస్తు వ్యవహారములకుమంచిది. |
| కుజ | వివిధ కార్యారంభములకు, అగ్ని సంబంధ, సాహస కార్య, క్రయ విక్రయాదులకు మంచిది. జాగ్రత్త అవసరం. భూ సంపాదనకు, ఉద్యోగంలో చేరుటకు మంచిది. |

## గ్రహశాంతులు - ప్రార్థనలు

నవగ్రహ ప్రార్థన :- ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః

సూర్య (6 వేలు):- జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిం
తమోరిం సర్వ పాపఘ్నం ప్రణతోస్మి దివాకరం

చంద్ర (10 వేలు):- దధిశంఖ తుషారాభం క్షీరోదార్ణవ సంభవం
నమామి శశినం సోమం శంభోర్మకుట భూషణం

కుజ (7 వేలు):- ధరణీగర్భ సంభూతం విద్యుత్కాంతి సమప్రభం
కుమారం శక్తి హస్తం తం మంగళం ప్రణమామ్యహం

బుధ (17 వేలు):- ప్రియంగు కలికా శ్యామం రూపేణా ప్రతిమం బుధం
సౌమ్యం సత్త్వగుణోపేతం తం బుధం ప్రణమామ్యహం

గురు (16 వేలు):- దేవానాంచ ఋషీణాంచ గురుకాంచన సన్నిభం
బుద్ధిమంతం త్రిలోకేశం తం నమామి బృహస్పతిం

శుక్ర (20 వేలు):- హిమకుంద మృణాళాభం దైత్యానాం పరమం గురుం
సర్వశాస్త్ర ప్రవక్తారం భార్గవం ప్రణమామ్యహం

శని (19 వేలు):- నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజం
ఛాయామార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరం

రాహు (18 వేలు):- అర్ధకాయం మహావీరం చంద్రాదిత్య విమర్ధనం
సింహికాగర్భసంభూతం తం రాహుం ప్రణమామ్యహం

కేతు (7 వేలు):- పలాశ పుష్ప సంకాశం తారకాగ్రహ మస్తకం
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం తం కేతుం ప్రణమామ్యహం

గోచారములో (సంవత్సర/మాస ఫలములు) బలహీనముగా ఉన్న గ్రహములకు జాతక రీత్యా గానీ, దశ-అంతర్దశలలో గానీ, బలహీనముగా ఉన్న గ్రహములకు, ఆ గ్రహములకు తగిన సంఖ్యతో జపము, తగినంత హెూమము మొదలైనవి చేసినచో ఆయా గ్రహములు శాంతించి అనుకూల ఫలితములను ఇస్తాయి.

గ్రహమునకు ప్రక్కనున్న సంఖ్యలనుబట్టి అన్ని వేలు గానీ, లేదా అన్ని వందలుగానీ, కనీసం అన్ని పదులుగానీ నిర్ణయించుకుని పఠించడం మంచిది. ఆ సంఖ్య పూర్తయిన తరువాత, ఆయా గ్రహములకు తగినంత హెూమమును అనుభవజ్ఞుల సహాయంతో నిర్వహించుకోవడం మంచిది.

రాశిఫలితాల వద్ద సూచించిన ఆయా దేవీ, దేవతల ప్రార్థనలను కూడా తగినంత పఠించడం మంచిది.

## ఏల్నాటి శని ప్రభావం

గోచారరీత్యా జన్మరాశికి 12, 1 మరియు 2వ రాశులలో శని సంచరించడాన్ని ఏల్నాటి శని అంటారు. శని ఒక్కొక్కరాశిలో రెండున్నర సంవత్సరాల చొప్పున మొత్తం ఏడున్నర సంవత్సరాల కాలము దోషకాలము. జన్మరాశి నుండి పన్నెండవ రాశిలో సంచరించే సమయంలో ధనవ్యయము, దరిద్రము, ఇంటిపోరు, కష్టములు, మానహాని, వ్యవహార చిక్కులు మొదలైనవి కలుగును. జన్మరాశిలోనికి రాగానే శరీర బాధలు, బంధు అరిష్టము, కళత్రపీడ, గుర్తించలేని వ్యాధులు, మతిభ్రమణం, ముఖంలో కళాకాంతులు తగ్గడం మొదలైనవి కలిగించును. జన్మరాశినుండి రెండవరాశిలో సంచరిస్తున్న సమయంలో ఎనలేని ఆశలను కల్పించడం, నిందలు పడవలసి రావడం, నిత్య దుఃఖము మొదలైనవి కలుగును. మానసికంగా క్రుంగదీయును. జన్మరాశినుండి మూడవ రాశిలోనికి ప్రవేశించగానే సమస్త శుభములు కలుగజేయును.

జననకాలంలో శని స్వస్థాన, ఉచ్చ స్థానములందుఉన్నా, శని ఆధిపత్య నక్షత్రములందు జన్మించినా వారికి ఏల్నాటి శని సంచారమునందు ఉన్నతిని కూడా కలిగించవచ్చును.

ఈ మూడు రాశులలో (ఏడున్నర సంవత్సరములు) శని సంచారము క్రింది విధంగా ఉండును.

| సంవ. | నెలలు | రోజులు | సంచార ప్రదేశము | ఫలితములు |
|---|---|---|---|---|
| 0 | 03 | 10 | ముఖము | హాని, పీడ, వ్యయ ప్రయాణాలు |
| 1 | 01 | 00 | దక్షిణ భుజం | జయం, లాభం, కొంత శాంతి |
| 1 | 08 | 10 | పాదములు | ప్రయాణాలు, బెంగ, అశాంతి |
| 1 | 04 | 20 | హృదయం | ధనప్రాప్తి, గౌరవం, ఉన్నతి, స్థిరత్వం |
| 1 | 01 | 10 | వామభుజం | రోగం, దుఃఖం, అస్తిమితం |
| 0 | 10 | 00 | శిరస్సు | సంతోషం, లాభం |
| 0 | 06 | 20 | కన్నులు | మర్యాద, మన్నన, సంతోషం |
| 0 | 06 | 20 | పృష్ఠము | గొప్ప దుఃఖం, మానహాని |

ఏల్నాటి శని సమయంలో గురుబలం కొంత ఉపయుక్తం అవుతుంది.

ఏల్నాటి శని దోష నివారణకు శనిగ్రహ మంత్ర జప, దాన, హోమ, అభిషేక శాంతులలో అన్నీగానీ, కొన్నిగానీ, వీలైనన్ని గానీ, చేయించుకొనిన కొంత ఉపశమనం కలుగతుంది. శనైశ్చరునికి తైలాభిషేకము శ్రేయస్కరం.

అలాగే జన్మరాశికి 8వ స్థానంలో శనియున్న అష్టమ శనియని, 4వ స్థానంలో శనియున్న అర్ధాష్టమ శనియని అందురు. అది కూడా దోషయుతమే. ఆ సమయాలలో కూడా శనైశ్చరునికి తైలాభిషేకములు, హోమములు ఆచరించిన ఉపశమనం కలుగును. వీటితో పాటుగా ఈ క్రింది శ్లోకములు స్వయంగా చదువుకోవడం వ్లల కూడా ఉపశమనం లభిస్తుంది.

| | |
|---|---|
| 1. కోణస్థ: పింగళో బభ్రు: కృష్ణో రౌద్రోంతకో యమ: శౌరి: శనైశ్చరో మంద: పిప్పలాదేన సంస్తుత: | 2. ఏతాని దశనామాని ప్రాతరుత్థాయ య: పఠేత్ శనైశ్చర కృతా పీడా న కదాచిత్ భవిష్యతి |

## కుజదోషము – వివరణ

వధూవరుల జాతకములయందు కుజుడు లగ్నాదిగా 2,4,7,8,12 స్థానములలో ఉన్నచో కుజదోషం అంటారు. ఈ దోషం వరుని జాతకంలో ఉంటే భార్యా వియోగం, వధువు జాతకంలో ఉంటే భర్తృ వియోగం, ఇద్దరి జాతకాలలో ఉంటే పూర్తి శుభప్రదం కలుగజేస్తుంది.

అయితే చాలా రకాలుగా జాతకాలను పరిశీలించిన తర్వాతనే కుజదోషాన్ని పరిగణనలోకి తీసికొనవలెను.

ఆశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఆశ్రేష, ఉత్తర, స్వాతి, అనూరాధ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములలో జన్మించిన వారికి కుజదోషము వర్తించదు. గురునితో లేదా చంద్రునితో కుజుడు కలిసియున్న కుజదోషము వర్తించదు.

మిథున, కన్యాలగ్న జాతకులకు కుజుడు రెండవ స్థానంలో ఉన్నా దోషము లేదు. వృషభ, తులాలగ్న జాతకులకు 12వ స్థానంలో కుజుడున్న దోషం లేదు. మేష, వృశ్చిక లగ్న జాతకులకు నాల్గవస్థానంలో కుజుడున్న దోషం లేదు. మకర, కర్కాటక లగ్నజాతకులకు సప్తమ కుజ దోషము లేదు. ధనుర్మీన లగ్న జాతకులకు అష్టమ కుజ దోషము లేదు. కుంభ, సింహలగ్న జాతకులకు ఏ స్థానంలో కుజుడున్నా దోషములేదు.

కన్య, మిథున, తుల, వృషభ లగ్న జాతకులకు కుజదోషమున్న పరిపూర్ణముగా బాధించును. మకర, కుంభలగ్న జాతకులకు ముప్పాతిక(75%) పాళ్ళు, ధనుర్మీన లగ్న జాతకులకు అర్ధభాగము(50%), మేష, వృశ్చిక లగ్న జాతకులకు పావువంతు(25%) బాధ కలిగించును.

కుజదోషము ఉన్నవారు కుజగ్రహ హోమం, అర్చన, సుబ్రహ్మణ్య అభిషేక అర్చనాదులు చేయించుకొన్న ఆ దోషము తొలుగుతుంది. కుజదోషము అమితంగా ఉన్నవారు అనుభవజ్ఞుల సలహాతో కదళీ, కుంభవివాహాది సూచనలను కూడా పాటించవచ్చు. వీటితోపాటుగా స్వయంగా ఈ క్రింది స్తోత్రాన్ని చదువుకోవడం చాలా శ్రేయస్కరం.

| | |
|---|---|
| 1. రక్తమాల్యాంబరధరో శూలశక్తి గదాధర: చతుర్భుజో మేషగతో వరదస్స్యాత్ ధరాసుత: | 3. లోహితో లోహితాక్షశ్చ సామగానాం కృపాకర: ధరాత్మజ: కుజోభౌమో భూమిజో భూమినందన: |
| 2. మంగళో భూమిపుత్రశ్చ ఋణహర్తా ధనప్రద: స్థిరాసనో మహాకాయ: సర్వకర్మావరోధక: | 4. అంగారకో యమశ్చైవ సర్వరోగాపహారక: వృష్టికర్తా వృష్టిహర్తా సర్వకామఫలప్రద: |

### కాలసర్పయోగం

జన్మ కుండలిలో రాహుకేతువుల మధ్య మిగిలిన అన్ని గ్రహాలు ఉన్నచో దానిని కాలసర్పయోగం అంటారు. నిజానికి ఈ యోగం దేశారిష్టయోగం అయినప్పటికీ ఈ మధ్య కాలంలో వివాహాలు ఆలస్యమవటానికి, సంతానప్రాప్తి ఆలస్యము కావటానికి, ఇతర గర్భదోషాలకు మరియు ఆర్థిక ఇబ్బందులకు ఈ యోగమే కారణమని గుర్తిస్తున్నారు.

నిజానికి ఈ యోగం వ్యక్తిగత జీవితంపై ప్రభావం చూపినా, చూపకపోయినా పరిహార ప్రక్రియలతో పుణ్యమే తప్ప పాపం రాదు కనుక రాహు-కేతువులను అర్చన, అభిషేక, హోమ, దాన, జపాదులతో సంతోషింప చేసి వారి అనుగ్రహంతో సత్ఫలితాలను సాధించడం ప్రశంశనీయ పరిణామం

## గురుగ్రహ సంచారం ప్రకారం పుష్కరములు ఏర్పడు నదులు

| మేషము | వృషభము | మిథునము | కర్కాటకము | సింహము | కన్య | తుల | వృశ్చికము | ధనుస్సు | మకరము | కుంభము | మీనము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| గంగ | నర్మద | సరస్వతి | యమున | గోదావరి | కృష్ణ | కావేరి | భీమ | బ్రహ్మపుత్ర | తుంగభద్ర | సింధు | ప్రణీత |

# అమెరికాలో వాస్తుని నిర్ణయించుకోవటం ఎలా....!

నివాసయోగ్యమైన స్థలము లేదా ఇల్లు మొదలైనవాటి గురించి వివరించేది వాస్తుశాస్త్రం. వాస్తు ప్రకారం ఇల్లు కట్టుకొంటే కలిసొస్తుందని, వాస్తుప్రకారం లేకపోతే ఆర్థికంగా మరియు ఆరోగ్యపరంగా కొంత నష్టం కలుగుతుందని మన నమ్మకం. పిల్లలు, ఉద్యోగవ్యాపారాలు వృద్ధిలోకి రావాలంటే ఇల్లు వాస్తుప్రకారం ఉండి తీరాలని మన విశ్వాసం. మరి అమెరికా దేశ పరిస్థితులకు "వాస్తు" సాధ్యమా...! ఇక్కడ ఇళ్ళని వాస్తు ప్రకారం నిర్మించుకోవాలంటే ఎలా?

నిజానికి వాస్తు శాస్త్ర సూత్రాలన్నీ మన శారీరక, మానసిక బలాలను పెంపొందించే ఆరోగ్య సూత్రాలకు అనుగుణంగా ఏర్పడినవే. ఉదాహరణకి కిటికీకి ఎదురుగా కిటికీ, గుమ్మానికి ఎదురుగా గుమ్మము లేదా కిటికీలని, ఏర్పరచుకోవటం, గృహానికి గర్భస్థానము చక్కటి వైశాల్యము కలిగి ఉండటం, ఎత్తైన గోడలు ఇలాంటివన్నీ అలానే ఏర్పరచబడ్డాయి. తగినంత గాలి, వెలుతురు ప్రసరించే ఇంట్లో అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటారు. జీవన రంగంలో విజయాలు సాధిస్తారు. ఇంట్లో ఏ ఒక్కరికో ఆరోగ్యరీత్యా సమస్యలొస్తే అది వారి వ్యక్తిగత జాతక ప్రభావం కావచ్చు కానీ ఇంటిలోని వారందరికీ సమస్యలొస్తూంటే అది ఇంటి వాస్తులోపమేమోయని ఆలోచించవచ్చు.

భారతదేశం అమెరికా కంటే భూమధ్యరేఖకు దగ్గరగా ఉండడం వల్ల, రాత్రి-పగలు సుమారుగా సమంగా ఉంటూ అన్ని కాలాలలో గాలి, వెలుతురు ఇంట్లోకి సమంగా ప్రసరించే అవకాశం ఉండడంవల్ల సరియైన దిక్కులలో ఇళ్ళ నిర్మాణం సాధ్యం. కానీ ఇక్కడ అమెరికా దేశంలో పగలు, రాత్రి సమయాలలో తేడాలుండడం అలాగే కొన్ని రోజులు తూర్పునుండి ఎక్కువ గాలి-వెలుతురులు, మరికొన్నిరోజులు పడమటినుండి ఎక్కువ గాలి-వెలుతురులు రావడం చూస్తున్నాం. ఎందువల్లనంటే ఈ దేశం భూమధ్యరేఖకు దూరంగా ఉండడంవల్ల, భూమి అక్షం కొంచెం వంగి ఉండటంవల్ల మూలల నుండి వెలుతురు ప్రసారం ఎక్కువగా ఉండటం సహజం. అందువల్ల ఇక్కడి ఇళ్ళు కొంచెం మూలకు తిరిగి ఉండడం మనం గమనించవచ్చు. మరి ఇలా విదిక్కులుగా కాక, సమదిక్కులలో ఇళ్ళనిర్మాణం జరుపుకొనే అలవాటున్న భారతీయుల యొక్క ఇళ్ళనిర్మాణం సంతృప్తిగా సాగేదెలా...!? ఇటీవల నిర్మించుకొంటున్న కొందరు తమ ఇళ్ళను సమదిక్కులలో నిర్మించుకోవటం గమనిస్తున్నాం, కానీ ఆయా టౌన్ షిప్ (Township) నిబంధనలకు, ప్రమాణాలకు అనుగుణంగా మాత్రమే నిర్మించుకోవలసిరావడంతో కొన్ని వాస్తుశాస్త్ర సవరణలను కూడా పరిగణనలోకి తీసికొని నిర్మించుకోవడం జరుగుతోంది.

నిజానికి ఈ సవరణలు, పరిసరాలను బట్టి భారతదేశంలో కూడా ఆచరించడం ఈ మధ్యకాలంలో ఎక్కువగా జరుగుతోంది. ఉదాహరణకి ఆగ్నేయంలో వంటగది ఉండాలి, కానీ నైఋతి, వాయవ్యం కూడా పనికొస్తాయిలాంటి సవరణలను వీధికి అనుగుణంగా చేసుకోవలసినవి అన్నమాట. ప్రమాణ కొలతలు సాధ్యం కానప్పుడు పరిస్థితులను, పరిసరాలను దృష్టిలో ఉంచుకుని దానికి అనుగుణంగా నిర్మించుకోవచ్చును.

